

ఆంధ్ర సచిత్ర వార పత్రిక



40 పైసలు + 8-11-68


ఉత్తేజమైన ప్రింటెడ్ పాప్లినులలో చాల తేలిక. మీవంటి ఉల్లాసమైన రంగులు. అందరిని అసూయపడవే నమూనాలు. ఆకర్షకమైన యీ కమీజు ధరించితే ప్రియోక్తులకు ఆదగనక్కర్లేదు. మన్ననలు మీమీద కురుస్తాయి.
మఫత్‌లాల్ గ్రూప్
ప్రింటెడ్ పాప్లిన్‌లు
టెబిలైజ్డ్,
మాఫినైజ్డ్,
ఇంకా 'టెరీన్'/
కాటన్ రకాలు
MAFATLAL GROUP
మనసొప్పు
మన్ననలను
అందుకోవడమెలా
న్యూ షోరాక్ (షోరాక్), అహమ్మదాబాద్ . న్యూ షోరాక్, నడియాద్ . స్టాండర్డ్, బొంబాయి . స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి . స్టాండర్డ్, దేవాస్ . సాసూన్, బొంబాయి . సాసూన్ (న్యూ యూనియన్), బొంబాయి
సూరత్ కాటన్, సూరత్ . మఫత్‌లాల్ ఫైన్, నవసారి . మిహిర్ టెక్స్‌టైల్స్, అహమ్మదాబాద్


తప్పక చూడండి!
జయశ్రీ లక్ష్మీ పిక్చర్స్
చెల్లెలికోసం
నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - డూండీ
దర్శకత్వం యమ్ మల్లికార్జునరావు
MOULIS
రాజశ్రీ రిలీజ్

ఉత్తరాలు

వనితాలోకం

శ్రీమతి కె. రామలక్ష్మిగారు వ్రాసిన 'మహమ్మదీయులలో బహుభార్యత్వం' వ్యాసం చాలా బాగుంది. సబబుగాకూడా ఉంది. మన ప్రభుత్వం [illegible] చట్టాన్ని అన్ని మతస్థుల వారికి వర్తించినట్లు చేసి ఉన్నట్లయితే, ఇప్పుడు కనీసం ప్రభుత్వ యాజమాన్యం క్రింద పనిచేయు ముస్లిమ్స్‌పైనైన బహుభార్యత్వం అరికట్టి ఉండవచ్చును. ప్రభుత్వములో పని చేయనివారికి, అటు మహమ్మదీయులలోను, ఇటు ఇతర మతస్థులలోను బహుభార్యత్వం ఉన్నది. తమమత మాత్రములకు ప్రాధాన్యత ఇవ్వలేదని, మహమ్మదీయులు, తమ పార్టీ నుండి వేరవుదురు. అని ప్రభుత్వ భయం. ఈ పార్టీ స్వార్థాల వల్లనే ఇలాంటి అనేక చట్టాలు అమలై మన ప్రభుత్వపు పిరికితనాన్ని సూచిస్తోంది.

శ్రీ కృష్ణుడికి 16వేల మంది భార్యలని మహమ్మదు నలుగురికి పర్మిషన్ ఇచ్చాడని, అది మనం పాటించాలని అన్నవారు మరి శ్రీ కృష్ణుడు చేసిన మంచిపనులు, మహమ్మదు చేసిన మంచి సూక్తులు అనుసరించరేం? సుఖంగా ఉండేవి అనుసరిస్తారు. కష్టంగా ఉండేవాటిని వదిలివేస్తారు.

ఆ కాలం ప్రకారం శ్రీకృష్ణుడు 16వేల మందిని పెళ్లిచేసుకొని, మహమ్మదు నలుగురికి పర్మిషన్ ఇచ్చి ఉండవచ్చుకానీ, ప్రస్తుతం దేశ క్షేమందృష్ట్యా స్త్రీయొక్క స్వాతంత్ర్యం పెరిగిన దృష్ట్యా [illegible] చట్టం అన్ని మతస్థులకు వర్తించాలి.

ఇంత చక్కని వ్యాసం వ్రాసిన రామలక్ష్మి గారికి ధన్యవాదాలు.

షేక్ అహమ్మద్ బాషా (కాళహస్తి).

* * *

ఆంధ్రపత్రిక వారపత్రిక దసరా సంచికలో శ్రీమతి రామలక్ష్మిగారి "మహమ్మదీయులలో బహుభార్యత్వము", అన్న వ్యాసానికి క్లుప్తంగా "బహుభార్యత్వము"అని అంటే సరిపోయేది. నిజానికి దీనిలో ముస్లిమ్ మతస్థుల్లో బహుభార్యాత్వాన్ని గురించి చర్చించినది తక్కువ. మనది "సెక్యులర్" రాజ్యం. అన్ని మతాల వారి ఆచారాలను, అలవాట్లను మన చట్టం గౌరవిస్తుంది. అలాంటప్పుడు "చేస్తే మతాల ప్రసక్తి లేకుండా అందరికీ వర్తించే ఒకటే చట్టం ప్రతిపాదించి ఉండాలి. లేదా సాంఘిక వ్యవస్థలో తల దూర్చకుండా నైనా ఉండాలి. మన ప్రభుత్వం ఎప్పుడూ అంతమంచి పనులు చేయదు" అని అనడం ఏం బాగుంది? "మహమ్మదు ప్రవక్త నలుగురికి పర్మిషన్ యిచ్చాడు"—అని వ్యంగ్యంగా వ్రాయడం ఏమంత సమంజసం? అలాకాకుండా కుటుంబనియంత్రణ విషయంలో అన్ని మతాల, వర్గాలవారి సహకారం వాంఛనీయమనడం సబబు. ఏది ఏమైనా బహుభార్యాత్వంలో గల కష్టనష్టాలను విశదీకరించడానికి రచయిత్రి చేసిన ప్రయత్నం అభినందనీయం.

వి. యస్. ప్రభుదాస్ (మద్నూర్).

* * *

కె. రామలక్ష్మిగారు 11—10—68 వారపత్రికలో వ్రాసిన "మహమ్మదీయులలో బహుభార్యత్వము" అన్న శీర్షిక ఎంతో ఆసక్తితో చదివాను. గాని వ్యాసంలో శీర్షికకు సంబంధించిన విషయమును గూర్చి చర్చించలేదు. అసలు ముస్లిములలో బహు భార్యత్వము ఎలా, ఎప్పుడు ఎందుకు వచ్చింది? అనేవి వారు చర్చించి యుండవలసినది.


మహమ్మదీయ మతము తొలిరోజుల్లో అనేక యిబ్బందులకు లోనయింది. ఇటు క్రైస్తవుల ప్రాబల్యం అటు యూదుల అఘాయిత్యమునకు గురి అయింది. మహమ్మదీయ మతావలంబులు ఎన్నో యుద్ధాలు చేయవలసివచ్చింది. అందులో కర్బెల్లా వద్ద (మొహర్రం పండుగ) జరిగిన యుద్ధములో మహమ్మదీయులు ఘోరపరాజయము పొందిరి. అందులో పురుషులు ఒక్కరు మినహా అందరూ గతించిరి. అనుతము పేరిట మిగిలియున్న ఆఒక్క పురుషుడే మిగిలినస్త్రీలకు రక్షకుడు అయినాడు. ఆసమయంలోనే ముస్లింలలో బహు భార్యత్వము అమలులోకి వచ్చిందని ముస్లింగ్రంథాలు చెప్తున్నాయి. అదీగాక మతము త్వరిత గతిని వ్యాప్తి చెందుటకు వారి వారిసంతానాభివృద్ధికై ఒకరికన్న ఎక్కువ మందిని వివాహము చేసికొనుట సంభవించినది. ఇది సుమారు 12 లేక 13 శతాబ్దముల క్రిందటిమాట.

కాని నేటి మహమ్మదీయులు ముఖ్యంగాభారత దేశంలో ఏకొలదిమందో తప్ప మిగిలినవారు ఏకపత్నీ వ్రతులే. యిది ఎవరూ కాదనలేరు.

యిక రెండవమాట. బహుభార్యత్వమువల్ల సంతానాభివృద్ధి జరుగుతుంది అన్నారు. ఇదికాస్త విచిత్రంగానేయుంది. ఏమంటారా నల్గురుస్త్రీలను ఒక్కపురుషుడు వివాహమాడితే పన్నెండుమంది సంతానం కలుగుతారు. రామలక్ష్మిగారు ముఖ్యంగా మర్చిపోయినది ఏమంటే ఆనల్గురు కన్యలకు నల్గురు భర్తలు కావాలిగదా. ఆనల్గురు భార్యాభర్తలు మాత్రము పన్నెండుమందిసంతానం కనరా? వాడుద్దేశ్యం ఎలా ఉన్నప్పటికీ ఆలోచించి చూస్తే ఒకేపురుషుడు నలుగురుస్త్రీలతో పన్నెండుమందిని కనలేడు. కాని నలుగురు పురుషులు నల్గురు స్త్రీలతోమాత్రంతప్పకుండా పన్నెండు మంది కన్నా ఎక్కువసంతానాన్ని కంటారు. అలాగని నన్ను బహుభార్యాలోలుడని, అవిధానాన్ని సమర్థిస్తున్నానని మాత్రం అనుకోవద్దని మనవి. కాని బహుభార్యాత్వం వలన విపరీత సంతానయాతి బాధమాత్రం ఉండదు.

బహుభార్యాత్వం చట్ట విరుద్ధం కావలసినదే. మన ప్రభుత్వము నిష్పాక్షికంగా వ్యవహరించాలని కూడ కోరుచున్నాను.

—మహమ్మద్ అజీజుద్దీన్ (సామర్లకోట.)


పద్మగారి పిక్చర్స్
బాగ్దాద్ గజదొంగ
తప్పక చూడండి!
దర్శకత్వం... యోగానంద్
డిస్ట్రిబ్యూటర్స్.-ఆంధ్ర:-రాయల, నైజాం-దివ్యదత్త,
సీడెడ్-జయలక్ష్మి, చిత్తూరు-కృష్ణవేణి పిక్చర్స్,
మైసూర్: వీనస్ మూవీస్, బెంగుళూరు

వ్యాసాలు

ఈ వారం (18.10.68) మీరు ప్రచురించిన "శ్రీశైలం ప్రాజక్టు" వ్యాసం ఎంతో ఆకర్షణీయంగావుంది. అందులోని శ్రీశైలక్షేత్ర చరిత్ర, ఆ ప్రాజక్టు వివరాలు (ఫోటోలతో సహా) ఎంతో ఉపయోగకరంగా వున్నవి. ఇలాంటి వ్యాసాలు ప్రతి వారం ఒక్కొక్కటిగ ప్రచురించగలరని ఆశిస్తా.

ఈ వారపు "సుగత", శ్రీ బాబు నరహరిరావు గారు రచించిన కథ హృదయాన్ని ఆకట్టుకునేలా వుంది. శ్రీహరి పాత్ర ఉదాత్తంగా వుంది. రచయిత గారికి నా ధన్యవాదాలు.

వాసాపురం లక్ష్మీ నరసయ్య, (సికింద్రాబాదు)

ఒకవారం విపరీతం

11—10—68 పత్రికలోని ఒకవారం విపరీతం చదివాను. "కని విని ఎరుగని ఘోరఘాతుకం" నిజంగా చాలా ఘోరంగా వున్నది. అసలు ఆ ఆఫీసర్లకు మరణశిక్ష నిజమైన శిక్ష. వారికీ తల్లి, తండ్రి, బిడ్డలు వున్నారు గదా! ఆ మాత్రం జ్ఞానం లేకపోయింది కాబోలు. భారతదేశ చరిత్రలోనే ఇది మాయని మచ్చ. అట్టి ఈ సంఘటన తలుచుకొంటేనే ఒళ్ళు జలదరిస్తున్నది. ఇంతకంటే ఘోరం ఏం కావాలి. ఈ ప్రభుత్వం ఏం చర్య తీసుకొంటున్నదో మరి.

పి. జ్యోతి, (వణుకూరు)

* * *

ఉత్తరాలు

ఒక వారము విపరీతం శీర్షిక మొదలయిన దగ్గర నుండి ఇప్పటివరకు "ఆంధ్రప్రదేశ్"లో జరిగిన విపరీతముల గురించి వ్రాసినవి వ్రేళ్ళ మీదుగా లెక్క పెట్టవచ్చును. ఎక్కువగా మద్రాసు ఉత్తర భారత్ విశేషములలో జరిగిన విపరీతముల గురించి ఎక్కువగా వ్రాయుచున్నారు. అంటే మన "ఆంధ్రప్రదేశ్"లో ఏవిధా విపరీతములు జరుగుట లేదని సంపాదకుల అభిప్రాయము లాగున్నది. ఇకమీదటనైనా మన ఆంధ్రలో జరిగిన విపరీతముల గురించి వ్రాసెదరని తలచుచున్నాను.

యస్. రాంబాబు, (బంగముండ (ఒరిస్సా)).

కథలు

18.10.68 తేది ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైన కథలలో 'సుగత' కథానిక అత్యుత్తమంగా ఉన్నది. ఇంత చక్కటి కథ ఈ మధ్య ఎక్కడా చదవలేదు. కథ చదివిన తరువాత ఒక మంచి కథ చదివామన్న తృప్తి మాలో మిగిలింది. ఇంత చక్కటి కథను రచించిన శ్రీ బాబు నరహరిరావు గారికి హృదయపూర్వకాభివందనములు.

మేకా రామచంద్రరావు, బి. బాబురావు, (సికింద్రాబాదు)

* * *

ఈ వారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక (18.10.68) సంచిక బాగుంది. బాబు నరహరిరావుగారి "సుగత" రమణిగారి "ఇలా జరుగుతుందనుకోలేదు", కె. వాణిగారి మనసులో మనసు అన్న కథలు మాకు నచ్చాయి. రచయితలకు మా అభివందనములు పత్రిక ద్వారా అందచేస్తున్నాము. సీరియల్ సంగతి వేరే చెప్పనక్కర లేదనుకుంటాము.

పి. బి. ప్రసాద్, (మహబూబ్‌నగర్)

ముఖచిత్రం

ముఖచిత్రాలు మీరు ఎప్పుడూ పత్రిక వెలువడిన సందర్భాన్ని పురస్కరించుకొని వేస్తున్నారు. ఇది చాల సంతోషకరమైన విషయం. అదే విధంగా 4—10—68 పత్రిక ముఖచిత్రం దసరా సందర్భంగా, మహిషాసురమర్దని చిత్రం వేశారు. బావుంది. ఎట్టి చిత్రకారునికైనా అప్పుడప్పుడ చిన్న చిన్న పొరబాట్లు వస్తూ ఉండడం సహజం. అదేవిధంగా ఆ చిత్రంలోని కాలిమువ్వ, కుడివి ఎడమ కాలుకి, ఎడమవి కుడికాలుకి పొరబాటుగా వేసినట్లు కనబడుతోంది. నాకు చిత్రలేఖనంలో ఏవిధమైన ప్రావీణ్యత లేనప్పటికీ ముఖచిత్రం ఏదో సామాన్యమైనది కాక కళాపూరితమైనది గనుక ఈ విషయం సహృదయంలో వ్రాస్తున్నాను.

హేమప్రభ (హైదరాబాద్)

* ముఖచిత్రంలో పొరపాటును గమనించి నా దృష్టికి తెచ్చినందుకు పాఠకురాలికి కృతజ్ఞతలు.

—చిత్రకారుడు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 8—11—'68

కీలకనామ సం|| కార్తీకమాసం బహుళ తదియ

సంపుటము : 61 సంచిక : 11

స్థాపితము.
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1


విషయానుక్రమణిక

ముఖచిత్రం
'హాస్టేల్'లో కొత్తసినిమా

కథలు :

సీరియల్ నవలలు:

శీర్షికలు, వ్యాసాలు, సినిమా:


మళ్లీ పోవద్దు
కేరళలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు
మార్క్సిస్టులు
తాటి మీద నడిచే వానికి
కాని కాలం
చెక్ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి
రష్యా అధినాయక వర్గం
చెక్ ప్రజలు
చెక్ ప్రజాస్వామ్యం
50వ వార్షికోత్సవం జరుపుకుంటోంది
జయప్రకాష్ నారాయణ
భారత దేశం

సమస్యల్ని పరిష్కరించేవి నినాదాలా?

నినాదాలవల్ల పనులు జరిగేట్టయితే భారతదేశానికి సమస్యలే వుండవు.

'ఆహారోత్పత్తి పెంచండి' 'వనమహోత్సవం' 'సాంఘిక సంక్షేమం' లాంటి నినాదాలు ఇదివరకు విన్నాం. ఇప్పుడు 'కుటుంబ నియంత్రణ' ఉద్యమం మీద ముమ్మరంగా నినాదాలు లేస్తున్నాయి.

నెహ్రూగారి మంచితనం నీడలో చోటు సంపాదించు కుందామని చాలమంది—గ్రామాల్లో పాఠశాలలు కట్టించి చేస్తూ వుండే వారు ఒకప్పుడు. ఇప్పటి మన నినాదాల్ని వింటున్నప్పుడు ఒక చారిత్రాత్మకమైన సంఘటన జ్ఞాపకం వస్తున్నది :

స్వాతంత్ర్యం రాకముందు 'దాతియా' ఒక చిన్న 'రాజ్యం'! దివాన్ అజీజుద్దీన్ దాని పాలకుడు. ఆయన బ్రిటిషువారిని బాగా ఆకర్షించారు. అందుకు కారణం లేకపోలేదు. ఏదన్నా ఒక పాఠశాలకి గాని ఒక హాస్పిటలుకుగాని శంకుస్థాపన జరగాలంటే దానికి వైస్రాయ్‌గార్ని ఆహ్వానిస్తూ వుండేవాడు. అంతటితో వూరుకోకుండా ఆ హాస్పిటలుకు, లేక పాఠశాలకి ఆ వైస్రాయ్‌గారి సతీమణి పేరుపెట్టి పెద్ద ఎత్తున ఆవిష్కరిస్తూ వుండేవాడు. ఒకసారి లార్డ్ హార్డింజ్ న్యూఢిల్లీ వచ్చి దివాన్‌గారికి కబురంపారు. తమ భార్య పేరుతో వెలసిన హాస్పిటల్ ఎలా పని చేస్తుందో తెలుసుకోదలచామని ఆయన కబురు. దివాన్‌గారికి ముచ్చెమటలు పోశాయి. లేడీ హార్డింజ్ పేరుతో ప్రతిష్ఠించింది పాఠశాలా? లేక హాస్పిటలా? అని ఆయన ఆలోచనలో పడ్డారు. పెద్ద రిసెర్చిచేసిన తర్వాత లేడీ లిన్‌లిత్‌గో పేరుతో ఒక హాస్పిటల్ పనిచేస్తున్నట్టు తెలుసుకొన్నారు. దివాన్‌గారి బుద్ధికుశలత వర్ణనాతీతం. ఆ రాత్రికి రాత్రి హాస్పిటలు పేరు మారిపోయింది. స్టేషనరీ, రిజిష్టర్లు ఒకటేమిటి దానికి సంబంధించిన రికార్డులన్నీ మారిపోయాయి! తన భార్యపేరున వున్న హాస్పిటలు అభివృద్ధిని చూసి లార్డ్ హార్డింజ్ దొరగారు ఉప్పొంగిపోయారు!

వనమహోత్సవాలు

'వనమహోత్సవం' విధానంలోకూడా ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలో చేసే వనమహోత్సవాల విషయంలో ఇది మూడుపాళ్ల నిజం! ఒక సంవత్సరం తవ్విన గోతుల్లోనే మరు సంవత్సరం మొక్కల్ని నాటడం ఇక్కడ పరిపాటి. అందుకు ప్రత్యేకమైన 'షామియానా'లు ఏర్పాటు చేస్తారు. మంత్రిశేఖరులు ప్రజల మధ్యనుంచి దర్జాగా నడిచి బల్లెక్కుతారు. అనది కాని ఉపన్యాసాన్ని బల్లగుద్ది అప్పజెప్తారు. ప్రజలు తమ ఉపన్యాసానికి 'డంగై'పోయారని భ్రమతో ముసి ముసి నవ్వులు నవ్వుతూ గాంభీర్యాన్ని ప్రదర్శిస్తారు. ఆ పోజు ప్రతి పేపర్లోనూ పడేలా వుంటుంది! తర్వాత ఒక మొక్కని నాటుతారు. కొద్దిగా అల్పాహారవిందు, అభినందనలతో అంతా పూర్తవుతుంది. ఆ మొక్క అస్వాభావికమైన చావు చస్తుందా మర్నాడే. ఆ గొయ్యి మరో సంవత్సరానికి పనికివచ్చేట్టు అనవాలుగా భద్రపరుస్తారు కార్యకర్తలు. తర్వాతి సంవత్సరం గొయ్యి తవ్వడానికి ఎక్కువఖర్చు అవదు గనక — పన్ను కడుతున్న ప్రజలసొమ్మును తాము దుబారా చేయడం లేదని చెప్పుకోవచ్చును గాని — ఇదెంత దారుణమైన పొదుపు!

అజీజుద్దీన్ అడుగుజాడల్లో...

మార్షల్ డే ఆధ్వర్యంలో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ గొప్ప 'సాంఘిక సంక్షేమ కార్యకర్త'గా పేర్కొనబడ్డారు. ఆరంభంలో మార్షల్‌డే గారు నెహ్రూగారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలకి పాఠశాలలే విరాళాలుగా ఇస్తుండేవారు. ఇది దాతియా దివాను గారి విరాళాల్లాంటి విరాళాలేనేమో తెలియదు! ఈ తెలియక పోవడానికి కారణం విరాళాలిచ్చిన పాఠశాలల అభివృద్ధి సంగతి ఎవరికీ తెలియకపోవడమే!

1961 లో చైనా దండెత్తి వచ్చినప్పుడు భారతదేశానికి సేవ చేయడానికి మార్షల్‌డేగారికి మరో అవకాశం వచ్చింది. ఆయన 'గ్రామ రక్షకదళం' పేరుతో సేనల్ని తయారుచేశారు. ఈ సేనలు చైనావారిని ఎంతగా భయపెట్టినవీ అంటే — వారు ఆ రాత్రికిరాత్రి గుడారాలు లేపుకు పోయారు! కొన్ని వందలకోట్ల రూపాయలు దీనికై వెచ్చించారు. ఇదే శ్రద్ధ వ్యవసాయిక విషయాల్లో చూపిస్తే దేశం ఈ నాడు ఇలా వుండివుండేదికాదు. ఇలాంటిదే 'కుటుంబ నియంత్రణ ఉద్యమం' కూడా. ఈ ఉద్యమం ఒకలోతు తెలియని సముద్రంలాంటిది. అందుకు ఎంత వెచ్చించినా ఇంకా లోటే!

కుటుంబనియంత్రణ పథకం

నేటి భారతదేశపు జనాభా సుమారుగా యాభయి రెండున్నర కోట్లు. ఒక సంవత్సరంలో ఒకటిన్నరకోటి పెరిగింది. 2.5 శాతం చొప్పున ప్రతి సంవత్సరమూ పెరుగుతున్నది.

కుటుంబ నియంత్రణ పథకానికి బోల్డన్ని అవరోధాలున్నాయి. అన్ని నాగరిక దేశాల్లోలాగా మనదేశంలో జనసంఖ్య తగ్గడంలేదు! ఇతరదేశాల్లో అయితే అయిశ్వర్యవంతుల్లోను, బాగా చదువుకున్న వాళ్లల్లోను కుటుంబాలు పరిమితంగా వుంటున్నాయి. మనదేశంలో అలా కాదు. మన మార్వాడీల్లో అపరిమిత ధనంతోపాటు కుటుంబమూ అపరిమితంగానే వుంటున్నది. ఇక ముసల్మానులకి కుటుంబనియంత్రణ అంటే అసలుగిట్టదు. పోప్‌గారు రోమన్ కాథలిక్కులకి ధర్మసందేశం ఇవ్వనే ఇచ్చారు. హిందువులంతా గొర్రెల మందలని చాలమంది నమ్మకం. ఆ నమ్మకాన్ని పాపం హిందువులు నిలబెడుతున్నారు కూడా!

బ్రాహ్మణశాస్త్రప్రకారం కొడుకు మోక్షానికి 'పాస్‌పోర్టు' లాంటివాడు. చాలవరకు, వరసగా ఆడపిల్లల తర్వాత కొడుకు పుట్టడం కద్దు. అందరికీ రెండో కొడుకుకూడా వుండాలనే వాంఛ. అవతే

సమయాల్లో ఈ కొడుకు రక్షిస్తాడని!

ఒక విషయం ఆలోచిద్దాం. మన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకిప్పుడున్న వయస్సు ఎంతోలేదు. ఈ వయస్సుకంటే ముందే 'కుటుంబ నియంత్రణ' కార్యక్రమం వుండేది అంటే మన మంత్రిత్వశాఖ ఆశ్చర్యపడుతుంది. ఈ కుటుంబ నియంత్రణ ముఖ్యంగా అవసరమైనవారు పాకీవాళ్ళు, పనివాళ్ళులాంటి షెడ్యూల్డు జాతులు. ఉన్నవాళ్ళు ఎలానూ కన్నవాళ్ళని పోషించు కుంటారు. ఈ లేనివాళ్ళ సంగతి మన అధికారులు పట్టించుకోవాలి. ఇప్పుడున్న అసమగ్ర పథకం చాలదు. బుద్ధి కుశలత వున్నవారు వేయవలసిన పథకాలివి. అప్పుడే ఈ ఉద్యమం సఫలీకృతమవుతుంది.

నిద్రపోతున్న ఆరోగ్యశాఖ

న్యూయార్క్‌లోని 'మెడికల్ వరల్డ్ న్యూస్' కొత్తరకం 'ఫ్లూ' జబ్బు ఒకటి ఆశియాలో ప్రవేశిస్తుంది అని ఆగస్టు 30వ తేదీన ప్రకటించింది. ఈ జబ్బుకు అమెరికాలోని అనేకమంది రోగగ్రస్తులయ్యారు. వ్యాపారసంస్థలు, పారిశ్రామిక సంస్థలు ఎంతో నష్టపోయాయి. ఒక పదిరోజుల తర్వాత 'న్యూయార్క్ టయిమ్స్' జబ్బుకు సంబంధించిన పూర్తి పేజీకథని ప్రచురించింది. జబ్బు ఎలా వస్తుంది? దాన్నుంచి కాపాడుకోవడం ఎలా? ఏం మందులు వాడాలి?—తెలియపర్చింది. ఇలా వుండగానే న్యూఢిల్లీకి జలుబుచేసింది. మన ఆరోగ్యశాఖ కుటుంబ నియంత్రణోద్యమంలో మునిగి జనాన్ని, రోగాన్ని లక్ష్యపెట్టడం మానేసింది. ఈ కొత్త జబ్బుగురించి ఎవరెంతగా ఘోషపెట్టినా—ఇది వారి చెవిన పడలేదు. అధికారులు వినసంత మాత్రాన జబ్బు వూరుకుంటుందా? విశృంఖలంగా వ్యాపించింది. మద్రాసులో ఏడిపించింది, మళ్ళీ తిరగబెట్టవచ్చుకూడా. ప్రస్తుతం బొంబాయిలో పీడిస్తున్నది.

మాజీ ఆరోగ్య శాఖామంత్రిణి సుశీలానయ్యార్ ఒకసారి అమెరికా పత్రికలతో ముచ్చటించారు. 'భారతదేశం విపరీత జనసంఖ్యవల్ల బాధపడడం లేదు, విపరీతమైన మరణసంఖ్య లేకపోవడంవల్ల మహా ఇబ్బంది పడిపోతూవుంది' అన్నదామె. ఇది అమెరికా పత్రికలవారికి నిజమైనముచ్చట! ఆమె వడిగితే, జనాభా పెరుగుదల నిరోధానికి ఇలాంటి జబ్బులు అవసరమే అంటూ రామె!

మానవహక్కుల పోరాటం

మానవహక్కుల్ని గురించిన పోరాటం ఇప్పుడు న్యూఢిల్లీలో ఎక్కువగా కనబడుతున్నది. వంశ వంశోద్ధారకులయిన మంత్రివర్యులు లోకరు మానవ హక్కుల్ని గురించి మాట్లాడ్డానికి భారతదేశం తరఫున ప్రపంచ మహాసభలో పాల్గొన్నారు. బాలీరావ్ భగత్‌గారు తమ ఉపన్యాసంలో గొప్ప గొప్ప విషయాల్ని బహిర్గతం చేశారు. అందులో 'చెకొస్లొవేకియా మానవుల హక్కులను రష్యా మానవులు వధించుట' మాత్రం లేదు. మన ప్రధాన మంత్రిగారు ఈ మధ్య ప్రపంచయాత్ర చేశారు. అప్పుడు ఆమె తన అభిప్రాయాల్ని అందరికీ చాటి చెప్పి వచ్చారు. ఆమెగారు వియత్నాం విషయాన్ని చర్చించారే గాని పొరపాటునకూడా చెకొస్లొవేకియా ప్రసక్తి తేలేదు. మన మంత్రులంతా ఆమె అనుచరులేకదా! ఆ మాత్రం స్వామిభక్తి వున్నందుకు మెచ్చుకోవలసిందే. బానిసత్వం మాటేమిటి? సవుదీ అరేబియాలో బానిసవ్యాపారం మన బాలీరాంగారికి తెలియదా? తెలిసేవుంటుంది. కాని రాయబారుల్ని కూర్చుకొనే విందుల్లో మానవ హక్కులు గురించి మరచిపోయి వుంటారు.

బానిస వ్యాపారం

సవుదీ అరేబియాలో బానిస వ్యాపారం విస్తారం. మెక్కా యాత్రికు లందరికీ ఆఫ్రికానుంచి బానిసలు సరఫరా. అయిరోపానుంచికూడా అరేబియాకి బానిసలు సరఫరా చేయబడుతున్నారు. ప్రతి సంవత్సరం ఫ్రాన్సునుండి 15,000 మంది స్త్రీలు మాయమై పోతూవుంటారు. పోలీసులకి కొంతైనా జాడకూడా తెలియదు. విమానంనుంచి ఒక అమ్మాయి మాయమవడం మీ విలేఖరి ఎరుగును. ఆమె ఒక ప్రయాణీకురాలు. మిడిల్ ఈస్టు విమానాశ్రయంలో ఆమె దిగవలసిఉంది. కాని, దిగలేదు. ఏమయిందో ఎవరికీ తెలియదు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు.

1956లో జెనీవాలో ఒక సభ జరిగింది. యాభైదేశాల ప్రతినిధులు హాజరయిన ఆ సభలో బానిస వ్యాపారాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఎర్ర సముద్రం మీదుగా బానిసల వ్యాపారం సాగుతున్నదని ఫ్రాన్సు, బ్రిటన్ సూచించాయి. ఆ ప్రాంతంలో ప్రయాణించే ఓడల మీద ఒకకన్నువేసి వుంచాలని తీర్మానించుకున్నారుకూడా.

భారతదేశం — జాతి వివక్షతగురించి, బానిసత్వంగురించి పోరాడిన దేశం. ఆదేశం నుంచి ప్రతినిధులయివుండి కూడా సవుదీ అరేబియాలో బానిస వ్యాపారం గురించి ఒక్క ముక్కన్నా చెప్పలేకపోవడం దారుణం. అమెరికావారు ఆ వూసు ఎత్తలేదూ అంటే కారణా లున్నాయి. వారు మౌనె వర్తకం లాభదాయకమైందని పసిగట్టారు. రష్యాకి అధికారం గురించిన రాజకీయాలు వుండనే వున్నాయి. మరి భారతదేశం? కాశ్మీరు విషయమై వుంటుందా? లేకపోతే బానిసవ్యాపారంలో తప్పులేదనా?



మొట్టమొదటిసారిగా అంతరిక్షయానంచేసి సురక్షితంగా భూమికిదిగిన ముగ్గురు వ్యోమగాములు, అపోలో—7లో ప్రయాణంచేసిన డాన్ ఎఫ్ ఐసిలీ, వాల్టర్ షిర్రా, వాల్టర్ కన్నింగ్‌హామ్.

అరవై రెండేళ్ల వ్యక్తితో జాకీ కెన్నడీ ప్రణయం



జాకీ ఒనాసిస్‌ల వివాహం

దగ్గరదగ్గరగా ఎనిమిదేళ్ల వరకు ఆమె ముకుటంలేని మహారాణిగా అమెరికా గౌరవ ప్రతిష్ఠల్లో తులతూగింది. 'వైట్ హౌస్'లో వుంటూ అమెరికా ప్రజల సంస్కృతికి జీవగర్రలా కీర్తిని నెరపుతోంది. డల్లాస్‌లో ఘోరం జరిగినప్పుడు ఆమె పూర్తి ప్రపంచాన్నంతా విషాద సముద్రంలో ముంచివేసింది. భర్తృహీన అయినతర్వాత ఆమె జీవితం ఆదర్శ యుతమైనదనుకున్నారు అందరూ. ఆమె అడుగుజాడల్ని అనుసరించిన అమెరికనులు ఎంతోమందున్నారు. జాక్వెలిన్‌కి అలాంటి వ్యక్తిత్వమూ ప్రత్యేకత వున్నాయి.

ఆమె అభిమానులకి కొన్నిరోజుల క్రితం ఒక షాక్ తగిలింది. రాణిగా వూహించుకున్నవారి మనస్సుల్లోనుంచి ఆపదం తొలగిపోయింది. ఆమె అందరిలాంటి సాధారణ వ్యక్తిగా మారిపోయింది! ఒక 'ఛోటారాజా'లాంటి కోట్లకు పడగలెత్తిన గ్రీకువాడిని ఎన్నుకున్నది. అరిస్టాటిల్ సోక్రటీస్ ఒనాసిస్ (అరి) ఆమె కన్నా ఇరవైమూడేళ్ల పెద్ద!

జాకీ స్నేహితు లొకరు 'ఇది నమ్మశక్యంకాదు' అన్నారు. 'అతనేం బాగుండడు, అసహ్యంగా వుంటాడు—ఆమె ఒక మంచి 'పెద్దమనిషి'ని ఎన్నుకో వలసింది' అని చాలమంది అనుకున్నారు. దానికికారణం అరిస్టాటిల్ సోక్రటీస్ ఒనాసిస్ చరిత్ర అంత గొప్పది కాకపోవడమే. డబ్బుతప్పితే అతని దగ్గర సుగుణం మరోటి కనిపించదని తెలుసున్న వారందరూ అనుకుంటూ వుంటారు. 'ఆమెకి ఎలాంటి గౌరవం వుండేది? ఎలా దిగజారిపోయింది?' అని ఆమె సన్నిహితులంతా ఎంతో బాధపడి పోతున్నారు. 'జాకీ పెళ్లిచేసుకో బోతున్నదంటేను — అందులోను 'అరి'ని పెళ్లి చేసుకో బోతున్న దంటేనూ—ఎవరో వట్టి జోక్ వేస్తున్నారని అనుకున్నాను' అన్నది ఒకామె. 'కెన్నడీ కుటుంబంలో సరికొత్త దుఃఖవార్త' అని పేపరు కుర్రాడొకడు అరిచాడు. 'జాకీ ఇది నువ్వెలా చెయ్యగలిగావు?' అన్నదే అందరి ప్రశ్న.

రోమన్ కాథలిక్కు చర్చి ఎంతో విచారం ప్రకటించింది. 'ఆమె పెళ్లి చేసుకోవడం అందరికీ ఇష్టమే. కాని, అంతటిదారుణమైన మనిషిని ఎన్నుకోవలసింది కాదు' అన్నారు చర్చివారు. 'అరి' ఇదివరలో పెళ్లికాని వాడేమీకాదు. ఒకటి రెండు

పెళ్ళిళ్ళు అధికార పూర్వకంగా జరిగినవి ఉన్నాయి. ఆ పెళ్ళిళ్ళగురించి, విడాకుల గురించి తెలిసినవారు జాకీ విషయంలో చాలా విచారం ప్రకటించారు. 'కేథలిక్కు ధర్మశాస్త్రం' ఈ పెళ్ళిమీద కొన్ని ఆక్షేపణలుకూడా చేసింది.

పెళ్ళికూడా ఆమెకి జరగవలసిన తీరులో జరగలేదు. అరిస్టాటిల్ ఒనాసిస్ సొంత జెట్ లోనే ఆమె 'స్కార్పియో' ద్వీపం చేరింది. కూడా ఇద్దరుపిల్లలూ, ఆమె తల్లి, సవతి తండ్రి, కెన్నడీ చెల్లెళ్ళిద్దరూ, మరొకామె, సీక్రెట్ సర్వీస్ ఏజెంటొకరు, ఇద్దరు సేవకురాళ్ళూ ఆ పెద్ద జెట్‌నుంచి దిగారు

ఒనాసిస్ జాకీకంటె ఒక అంగుళం కురచ. అతనిముఖంలో కండరాలన్నీ సంతోషాన్ని ప్రకటిస్తుండగా పెళ్ళివారికి ఎదురెళ్ళాడు. గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు. తర్వాత పెళ్ళిజనం స్కార్పియో ద్వీపంలో కాలుపెట్టారు. ఈ ద్వీపం మొత్తం 500 ఎకరాలు. చెట్లూ, చేమలూ, రాళ్ళూ రప్పలూ, జంతువులూ ఒకటేమిటి అన్నీ అక్కడే వుంటాయి, నీళ్ళతప్ప. నీళ్ళు మాత్రం ప్రతిరోజూ 500 టన్నులు ఎగువ నుంచి తెప్పించుకుంటూ వుంటారు.

వాళ్ళు అలా దిగీ దిగగానే రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు ప్రపంచం నలుమూలలనుంచీ వచ్చారు. వచ్చినవాళ్ళంతా వచ్చినట్టేవుండి పోయారు. కారణం, ఆ ద్వీపంలో వాళ్ళకి కాలుపెట్టే అర్హత లేకపోవడమే. 'అరి' గట్టిగా శాసించాడు. కట్టుదిట్టమైన కాపలా ఏర్పాటుచేశాడు. గస్తీదళాన్ని హెచ్చరించాడు.

ఒక ప్రెస్ హెలికాప్టర్ హద్దుల్ని అతిక్రమించడానికి ప్రయత్నించింది. ఒనాసిస్ ఆజ్ఞమీద ఆ పైలట్‌ని హెచ్చరించడం జరిగింది. నౌకమీద వచ్చిన విలేఖరుల్ని అడ్డపెట్టడం జరిగింది. 'క్రిస్టినా'లోకి వారిని అనుమతించ వివ్వమని జాకీ అరిని కోరింది. 'క్రిస్టినా' అతని పెద్దభవనంలాంటి నౌక పేరు. విలేఖరులున్న నౌకని అదిలించడానికి రెండువందలమంది సెక్యూరిటీ గార్డులు పరుగెత్తారు. ఒక పత్రిక ఫోటోగ్రాఫర్ పారాచూట్‌లోంచి దిగడంటే ఆశ్చర్యకరమైన విషయంకాదూ?

ఒక గ్రీకు మతగురువు వారి వివాహాన్ని జరిపించాడు. ఇరుతెగలా ఇద్దరు పెద్దలున్నారు. తక్కిన బంధు సం వంభైకి మించదు. 39 ఏళ్ళ జాక్వెలిన్ కెన్నడీ 62 ఏళ్ళ అరిస్టాటిల్ ఒనాసిస్‌ల వివాహం జరిగిపోయింది. (అరిస్టాటిల్ పాస్‌పోర్టులో అతని వయస్సు 69 అని వుంది. అతను ఏడేళ్ళు అబద్ధమాడిన 16వ ఏట అర్జంటీనాలో పని కుదుర్చుకున్నట్టు తెలుస్తోంది)

చర్చిబయట వున్నవారితో 'నా జీవితంలో ఇవి సంతోషకరమైన క్షణాలు' అన్నది జాకీ. జాకీ పిల్లలు మాత్రం మన్‌హాట్టన్ ప్రయివేట్ స్కూల్లోనే వుంటుంటారు.

జాకీ మొదట్నుంచీ గొప్ప వ్యక్తిగానే పరిగణింపబడుతూ వున్నది. కెన్నడీని పెళ్ళిచేసుకుని ప్రపంచంలో గొప్ప పేరును తెచ్చుకున్నది. ఇప్పుడు ప్రపంచంలో కంతటికి అయిశ్వర్యవంతుడయిన అరిని పెళ్ళిచేసుకుని మహారాణిగా మారిపోయింది. అరి ఆస్తి 500 మిలియన్ల డాలర్లనుంచి ఒక బిలియనువరకు వుంటుందని అంచనా. ఒకప్పుడు ఆమె 'వయిట్‌హవుస్'కి మాత్రమే రాణి. ఇప్పుడు స్కార్పియో ద్వీపానికేకాదు, ఏథెన్స్, పారిస్, మాంటెలిడా, మాంటెకార్లో, న్యూయార్క్ వంటి మహానగరాల్లో వున్న గొప్ప గొప్ప భవనాలకి అధికారిణి.

మొదట్లో అరిస్టాటిల్ ఒనాసిస్ చాలా పేదవాడనే చెప్పాలి. అతను అదృష్టం కలిసివచ్చి పెద్దవాడైన మనిషి. డబ్బుతో వచ్చిన పెద్దతనం తప్పితే అతని జీవితంలో చెప్పుకోతగ్గ విషయాలేవీ కనిపించవు. అతను తండ్రిత్రోవనే అనుసరించి అర్జంటైనాకి పారిపోయి వచ్చాడు. అప్పటికి అతని జేబులో కేవలం 60 డాలర్లు మాత్రం వున్నాయి. అతనికి మొదట్లో టెలిఫోన్ ఆపరేటరుగా పని దొరికింది. అదీ రాత్రిళ్ళు. పగలు పొగాకు వ్యాపారంలో బ్రోకరుగా పనిచేసే వాడు. ఎలావచ్చిందో మరి, ఒక్కసారిగా ఆరు కెనడియన్ నౌకల్ని కొనేశాడు. ఇప్పుడు 100 పెద్ద నౌకల అధిపతి. 25 తో అతను పెద్ద కోటీశ్వరుడై పోయాడు.

అతనికి ఎప్పుడూ పెద్దవాడి కావాలనే అపేక్షమాత్రం వుండేది. పట్టుదల పని చేసింది. అనుకున్నది సాధించాడు. ఇంకా పెద్దవాడిని కావాలనే అతనికోరిక. అందుకే పెద్దవాళ్ళతో స్నేహం చేస్తూవుంటాడు. పెద్దవాళ్ళతోనే సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకుంటూ వుంటాడు.


ఒకసారి కెన్నడీ సతీసమేతంగా అతని ఆతిథ్యం స్వీకరించాడు. కెన్నడీ చనిపోయినప్పుడు జాకీని పరామర్శించిన పైవాళ్ళలో ప్రథముడు ఒనాసిస్. అతను ఈ మధ్య జాకీతో ఎక్కువ చనువుగా వుండడం ప్రారంభించాడు. కారొలిన్‌తోకూడా ఎక్కువ స్నేహం ఏర్పరచుకున్నాడు. జాకీ, ఒనాసిస్ విషయం బాబీతో చెప్పినట్టు కూడా తెలుస్తోంది. అతను తనను ఎక్కువ ఆకర్షిస్తున్నట్టు చెప్పినట్టుకూడా తెలుస్తున్నది. బాబీ మొదట్లో ఆశ్చర్యపోయి, తర్వాత్తర్వాత విముఖత్వం చూపించలేదనే జాకీ సన్నిహితులంటున్నారు.

వారాలకి తరబడి ఒనాసిస్ జాకీతో గడిపేవాడు. జాకీని ఒప్పించాలని అతని తపన. జాకీ ఎట్టకేలకు 'సరే' అనక తప్పలేదు.

'జాకీకి వున్న అయిశ్వర్యం చాలడం లేదు. ఆమె విలాసాలకి ఇప్పుడున్న దాన్ని చూస్తే చాలా పేదదే అని చెప్పాలి.' అన్నారొకామె. అందుకే ఒనాసిస్‌ని పెళ్ళిచేసుకున్నదా? అనే సంశయంకూడా ప్రజల్లో వున్నది.

'ఒనాసిస్ వయస్సెంత వున్నా అతను యాభైవాళ్ళవాడుగానే కనిపిస్తాడు. నలభయ్యేళ్ళవాడిలా పనిచేస్తాడు [illegible] జాకీకి కావలసిందేమిటి?' అన్నాడు ఒనాసిస్ సన్నిహితుడు.

'జాకీకి వయస్సు మళ్ళిన వాళ్ళపై ప్రేమ ఎక్కువ అవడానికి బోల్డన్ని ఉదాహరణలున్నాయి' అని ఆమె సన్నిహితులు అంటున్నారు! ●



రెడ్ ట్రయాంగిల్

కొడవంటి కాశీపతిరావు
వి. వి. సూర్యనారాయణ

"అబ్బ... డాక్టర్..... ఈ బాధ.... ఈబాధ భరించలేను.... డాక్టర్..... ఆ.... భరించలేను..... అమ్మా......"

లేబర్ రూంలోంచి నాలుగోసారి పురిటికొచ్చిన మాధవి కేకలు వినిపిస్తున్నాయ్.

"ఛ... ఉత్తి మూర్ఖోడివి! కొడుకు కోసమని ఎంత [illegible] చేయుతున్నావు మధుని! ఎంత నరకయాతన పడుతోందో లోపల....." లేబర్ రూం బయట ఆ కేకలు వింటూ హృదయం పిండుకుంటున్నాడు శేషు బాధగా.

"డాక్టర్....."

"వ్వా... వెధవని.... లేకపోతే ఏమిటిది?"

"అబ్బా......"

'బాస్టర్డ్ ని.... కాకపోతే మధూనింత కష్ట పెట్టా ఎప్పుడైనా......"

"చచ్చిపోతున్నాను..... డాక్టర్....."

"మధూ..." అంటూ పిచ్చిగా గడ్డం పీక్కుంటూ కేకేసాడు శేషు.

ఏమయ్యిందేమయ్యిందంటూ పరుగెత్తుకొచ్చారు సిస్టర్స్.

"ఏంలేదు.... ఏంలేదు.... ఆమెకెలా ఉందో అని....." కంగారుగా వారివైపు చూసాడు శేషు.

ఒకరి వెనకాల ఒకరు నవ్వుకున్నారు.... "అంత కంగారైతే ఎలాగండీ? ఇది మామూలేగా!....." అంటూ వెళ్ళిపోయారు.

ప్చ్..... వీళ్ళకేం తెలుసు? ఆ పచ్చని ముఖం ఎంత కందిపోతోందో! ఆనాడు ముగ్గురు పిల్లలు చాలన్నది తనే. ఆ విషయమే మధూ పదేపదే చెప్పి రిస్తే ఎందుకు విన్లేదు తను? తన వివేకం ఏమయ్యింది? ఛో మగ పురుగుకోసం... ఛీ... ఏం మనిషిని నేను..... లోలోన తిట్టుకుంటూ బెంచికి చేరబడ్డాడు శేషు.

నొప్పులు కొంచెం తగ్గినట్టున్నాయ్. మాధవి కేకలు వినిపించలేదు. వాతావరణం నిశ్శబ్దమైంది. శేషు కాస్త కుదుట బడ్డాడు..... రెండు రోజులనుండీ నిద్ర లేమికి కళ్ళు మూతలు పడుతున్నాయ్.

అరమూతలు పడుతూన్న కళ్ళకు గతం లీలగా కన్పిస్తోంది.......

* * *

"మనకు ముగ్గురు పిల్లలకన్నా ఎక్కువవద్దు" మల్లెపూల తోరణాల మధ్య మెత్తగా గుండెలమీద తలపెట్టుకుని తన గుండె చెప్తున్న వూసులు మౌనంగా వింటున్న భార్యతో అన్నాడు శేషు.

అగరొత్తులవాసన, అరముగ్గిన ఆపిల్స్ వాసన కలగాపులగమై గుప్పుగుప్పుమని కొడుతూంటే అర మోడ్చు కళ్ళతో ప్రియుని చేరువలో ఉన్న మాధవికి మాటలెలా వినిపిస్తాయ్?

"నోయ్.... వింటున్నావా?" అంటూ కదిపాడు శేషు.

"వూ" మత్తుగా మూల్గింది మాధవి.

"ఏవిటి?"

"ఇదే... మధూ... మధూ... అంటూ మెత్తగా పిలుస్తున్న మీ గుండె....."

"అనారింగినట్టుంది...నే చెప్పింది విన్లేదూ?"

"ఏం చెప్పారూ?" భర్త గొంతులో విసుగు ధ్వనిస్తే మత్తు విదుల్చుకొంది మాధవి.

"జాగ్రత్తగా బుద్ధిగా విను. మన భవిష్యత్ సంసారానికి ప్లాన్. మనకు ముగ్గురు పిల్లలకన్నా ఎక్కువవద్దు. అందులో రెండు వస్సులా, ముద్దుకో మైనస్నూను. నంబర్ వన్ పిల్లాడయితే ఫస్ట్

కొట్టినట్టే! ఏం అంటావా, రిటైరయ్యేవరకి చేతి కందొస్తాడు కదా....."

"ఛీ..... ఇప్పుడీ కబుర్లేవిటి? శుభమా అంటూ మొదలైన తొలిరాత్రి బాబాయిది. ఫామిలీప్లానింగ్ కబుర్లిప్పుడొద్దు బాబూ. ఇంతమంచి సమయంలో రిటైరయ్యేవరకూ ఎలా ఆలోచించ గలుగుతున్నారో" చిన్నగా నవ్వుతూ అంది మాధవి.

"ఏడిసావ్ లేవోయ్..... మొదటిరాత్రేవిటి... పుస్తె కడుతున్నప్పుడైనా పెళ్ళి కూతురి చెవిలోవూది హెచ్చరించటంలో తప్పులేదు. ఈ రాత్రి మధుర మైనదీ, మరపురానిదీను.... అవునా? అంచే తనే ఈనాటి వూసులు, బాసలు జీవితాంతం గుర్తుంచ కోవచ్చును. గుర్తుంటాయ్ కూడా.... వింట న్నావా?"

"ఊఁ..."

"అదీకాక..... ఇటిదేశానికి అత్యవసరమైనది... మనలాగే అందరూ ఇప్పుడెందుకీ కబుర్లు అంటూ వాయిదా వేసుకుంటూవస్తే..... మరికేవుంది.... అమాంతం గంపెడు సంతానం..... దేశానికి పోషించ లేని జనాభా..... ఆహారసమస్యా.... సివిల్‌వారూను. అంచేత భార్యాభర్తలిద్దరూ ఈ విషయంలో క్లియర్‌గా ఉండాలి. అందుకే చెప్తున్నాను.....".

"వూ."

"ఇక తమరి అభిప్రాయం సెలవివ్వాలి."

"దేనిమీద?"

"అదే రెడ్ ట్రయాంగిల్....."

"ఆ విషయంలో రెండు అభిప్రాయాలకు తావే లేదు కానీ..... దయచేసి ఆటాపిక్ డ్రాప్ చెయ్యమని నా కోరిక....."

"మరి అందం?"

"వూహూ"

"ప్చ్....."

* * *

మొదటి కాన్పుకే కొడుకు కాకుండా ఆడ పుట్టినందు కాస్తే బాధపడలేదు శేషు.

"చూసారా పాపాయెంత బావుందో!" అంటూ మాధవి గర్వంగా నవ్వింది. బోధపడినట్టు పాప కూడా నవ్వింది.

రెండునవ్వులూ ఒక్కటే.

ఒక్క నవ్వుకే తను అసీమ బడలిక, కష్టం అన్నీ మర్చిపోతుండేవాడు. ఇప్పుడాక్షణాల్ కొడుకు పుట్టలేదన్న బాధ రెండునవ్వుల్లో మర్చిపోలేడూ?

మరో ఏడాదిన్నరకు రమ పుట్టింది. రమ పుట్టినప్పుడు ఉత్సాహం కొంచెం మందగించినా శేషుబాధపడ్లేదు. అయితే బాధపడనీకుండా ఉండ నివ్వలేదు లోకం.

తల్లి దండ్రి వచ్చినపుడు, "ఏమిటో! వంశో ద్ధారకుడు నాపేరుతో పుడితే కళ్ళారాచూద్దామని అనుకున్నానా.....ప్చ్!" అంటూ నాన్నగారు అమ్మతో నిరాశగా అన్నప్పుడూ..........

బొలమంది ఫ్రెండ్స్ కూడా, "అవునట్రా రెండోది మైనస్సే! కట్నాలిచ్చుకోవటానికి డబ్బే మైనా వెనకేస్తున్నావాలేదా?" అని సానుభూతి వ్యక్తం చేసినపుడూ.......

శేషు బాధ పడక తప్పలేదు.

మావగారూ, అత్తగారూ చూట్టానికివచ్చి వనిలోపని.....అడుగుల్లోనే వాళ్ల రెండో అమ్మాయికి పెళ్ళిసంబంధం కుదుర్చు కోవటానికి వచ్చామని చెప్పినపుడు" "అయితే అయితే తొందరలో వప్పన్నం పెడతారన్నమాట." అని సరదాగ అన్నాడుశేషు.

"తప్పుతుందటా ఏం.. ఆడపిల్లన్న తర్వాత తండ్రికి గుండెల మీద కుంపటే కదానాయనా.." అన్నారాయన వేదాంతిలా. మాధవి ముఖంకేసిజాలిగా చూస్తే నవ్వు కుంటూ అటు తిరిగిపోయింది.

మావగారున్నంతసేపు గుండె కుంపటిలా భారంగా తోచింది.

ఆయన వెళ్ళగానే మాధవి పకపకానవ్వింది.

"ఎందుకలా నవ్వుతావ్?" అంటూ ఆశ్చర్యంగా చూసేడు శేషు.

"మిమ్మల్ని, మీ మనస్తత్వాల్ని చూసి" అంది ఇంకా నవ్వుతూనే.

"ఏం?"

"కాకపోతే ఏమిటండీ? ఇంత చదువుకున్న మీరు కూడా ఆడపిల్లపుడితే ఏదో కొంప మునిగినట్టు బాధపడుతున్నారు. ఆడపిల్లయితేనేం చూడండి...ముత్యాల్లా ఎలా ఉన్నారో! చూడండి మీకూతుళ్ల వైపు....." ఆవేశంతో ఉమని ముందుకు తోసి, రమని ఒళ్లో ఉంచుతూ శేషుని కుదిపింది మాధవి.

ఆశ్చర్యంగా అలానే ఉండిపోయాడుశేషు.

"చూసారా? వీళ్ళముఖాలకేసి? ఈఆణి ముత్యాలకన్నా కట్నమే ఎక్కువనుకునే తలమాసిన వాళ్లెవరైనా ఉంటారా? ఈముత్యాలు మనకే అలంకారం కాదా? ఆడపిల్లలయితేమాత్రం చదువుకోలేరా? సంస్కారం అలవరచుకోలేరా? ఉద్యోగాలు చెయ్యలేరా? ఉద్ధరించలేరా?.... ఏమండీ, ఏం చెయ్యలేరు?" ఆవేశంతో ఊగి పోయింది. మాధవి.

"నిజమే" అంటూ నిర్జీవంగా సమాధాన మిచ్చేడు శేషు.

"ఏమండీ... ఇంకా అలానే ఉన్నారు.. గాలి పోయిన బెలూన్‌లా". అంతలోనే పకపకనవ్వేసింది మాధవి......" "ఏమిటి చెప్పానో విన్నారా? ఆడ పిల్లలు ఉద్యోగాలు చెయ్యలేరా? ఉద్ధరించలేరా? దేశాలే ఏలుతుంటే......"

"ఏలకేం? మనదేశం చూడు ఎంటబావుందో" నవ్వుతూ అన్నాడు శేషు.

"మీరలా అంటే......"

"ఉరుకోవు. నాకు తెలుసు. నాఉద్దేశ్యం అది కాదు మధూ ..అపుత్రస్య గతిర్నాస్తి అని పెద్ద

No. 41: 18 CLUES

1. In every great work of art values and beliefs fall to pieces and a new **Appreciation / Conception** of life has its beginning.
2. Fear is the main source of superstition, and one of the main sources of **Credulity / Cruelty**.
3. Whatever be the virtues of wars which poets and militarists have commended, it is certain that they give rise to manifold **Cultural / Social** problems.
4. In a world of imperfect men and imperfect nations, individuals and nations must be prepared to **Defend / Deny** themselves.
5. The **Economist / Scientist** basically is a pragmatist.
6. **Right living** is the aim of **Education / Religion**, not intellectual knowledge.
7. The guiding forces in human life are the forces of instincts, belief, **Emulation / Imagination** and sympathy.
8. In the relationships involved in human affairs, independence, **Agony** and **Fraternity / Integrity** are permanent passwords.
9. **Honesty / Humility** is the first step in overcoming worry and fear.
10. Man can believe the impossible but man can never believe the **Immediate / Improbable**.
11. Extremes of wealth and poverty subtly emphasise to the individual in both cases the futility and insignificance of his **Labour / Life** and his isolation from the community.
12. More than half the **Misery / Muddle** in the world springs from stupidly placed values.
13. You surely do not deduce a man's **Personality / Rationality** from the nature of his dreams.
14. No country is so **Poor / Primitive** that it cannot be of some help to others; and this is certainly true of India.
15. Our task is to seek to be faithful to the **Position / Vocation** which God has given to us.
16. A man's **Religion / Reputation** can be judged best not by what he says, but by what he does.
17. Man **is a child of God**, made in **His image** and therefore must be **Respected / Revealed** as such.
18. **Art is too Spacious / Spontaneous, too inevitable** a product of **the mind to** be narrowed down **for ever** to any set of **drastic principles** enunciated **in a single decade**.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి గ్రహింపబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు విచిత్ర వీక్లీలో ప్రచురింపబడును.

రెడ్ ట్రయాంగిల్

అన్నట్టుగా కొడుకు లేకపోతే గతిలేదని కాదు నేనసేది. అంత మూర్ఖంగా అనుకూడా. కానీ చూడ కూతుళ్ళ ముద్దేకాదు, కొడుకుల ముచ్చట కూడా తీర్చుకోవాలనివుంటుంది కదా...అందుకే ఒకపిల్లా డుంటే.........."

"బావుంటుంది నిజమే! లేకపోతే ఏం చేస్తాం చెప్పండి?" శేషుమనసు లోని బాధ నర్థంచేసు కుని అనునయంగా అంది మాధవి.

"చూద్దాం.మరో ఛాన్సు ఉందికదా మన ఫామిలీ ప్లానింగ్ ప్రకారం ......"

"వద్దులెండి...ఈ ఇద్దరు చాలు. మీరిక సరి పెట్టండి.."

"ఎక్కడికి?"

"రెడ్ ట్రయాంగిల్ మరచి పోయారా?"

"భలేదానివే..ముచ్చటగా ముగ్గురుండాలి... ట్రయాంగిల్ అంటే మూడు కోణాలు..అయినా మన ప్రభుత్వం ముగ్గురి దాకా సెంక్షన్‌చేస్తోంటే"

"నేను చెయ్యను. అయినా ఎందుకండీ పెద్దది మీ చేతిలోనూ, చిన్నది నాచేతిలోనూ ఇం చక్కా వుంటారు. ఇక మూడోది పుడితే......"

"అమంగళం అప్రతిహతమగుగాక! మూడో 'ది'కాదు. మూడో సంతానం పిల్లాడు."

"ఏమిటో గ్యారంటీ? నామాటవినండి...."

"ప్లీజ్ మధూ! ఆమాట అనొద్దు. మొదటి నుండీ నువ్వు మనసులో పిల్లాడు పిల్లాడు అను కుంటూవుంటే పిల్లాడే పుడ్తాడు. ఇప్పటినుండీ రెడ్‌ట్రయాంగిల్ జోలికి పోవద్దు. ప్లీజ్.."గడ్డం పుచ్చుకు బతిమాలేడు శేషు.

"సరే చూద్దాం....."

* * *

మరో ఏడాదిన్నరకు మూడో ఆతిథ్యం ఫలం పుట్టింది.

ఈసారి మరీ డీలా అయిపోయేడు శేషు. కొడుకు కావాలని ఎంతో ముచ్చటపడుతూంటే దేవుడెందుకిలా పరీక్షిస్తున్నాడు తనను? తనెప్పుడూ ఎవరికీ అపకారం చెయ్యలేదే! కనీసం 'హు' ఆడ పిల్లలు పుడుతున్నారోయ్' అన్నైనా ఎవరినీ గేలి చెయ్యలేదే! పైగా దేశంకోసం, దేశం చెప్పి నట్టుగా ఫామిలీ ప్లానింగ్ అమలు పరచ డానికే నిశ్చయించుకున్నాడే! ఎందుకిలా పరీ క్షిస్తున్నాడు దేవుడు?

మాధవి మంచం ప్రక్కనే కూర్చుని పిచ్చిపిచ్చిగా చూస్తున్న శేషు ఉన్నట్టుండి అన్నాడు.... "మళ్ళీ ఆడపిల్లనే కన్నావూ?" అని. అందులో జాలి వుంది. బాధ వుంది. ఎంతో బరువు బాధ్యతలు మిళితమై ఉన్నాయి!

మాధవి నవ్వుతూ అంది.... "నేనేం చెయ్యను. నా చేతుల్లో ఏవుంది?"

"నువ్వే చెయ్యాల్సింది. నీ చేతుల్లోనే ఉంది. కొడుకునిస్తే నో నూరు కొబ్బరికాయలు కొడతా నని, విలువు ఏడుకొండలవాడికి మొక్కు లేక పోయావా?"

పెట్టుకుంటావనే ఆ ఏడుకొండలవాడికి మొక్కు లేక పోయావా?"

"అలాగాదు గాని, ఏదో మొక్కుకున్నాను."

కొంటెగా చూస్తూ అంది మాధవి.

"ఏమని?"

"హో అలిమేలు మంగమ్మా! ఈసారి కూడా కూతురే పుడితే నీ పేరే పెడతానూ... అని" కిలకిల నవ్వుతో పొర్లిపోయింది మాధవి. అంతలోనే భర్త ముఖం చూసి నవ్వు ఆపేసింది. "ఏమండీ. ఎందుకింకా బాధ పడుతూ కూర్చోవడం? వెళ్ళండి. వెళ్ళి ఆపరేషన్ చేయించుకోండి. మన ఎస్టిమేషన్ రీచ్ అయిపోయాంగా.." అంది సాహసయుంగా.

"మధూ! నాకు కొడుకు కావాలి. నా కెందుకో గాని మనకో సుపుత్రుడు పుడతాడనే నమ్మకం వుంది. ఈ మధ్య కొడుకు నెత్తుకున్నట్టు కల కూడా వచ్చింది." అన్నాడు మెల్లగా. అనుకున్నది వ్యతిరేకంగా జరుగుతున్నకొద్దీ దాని మీద మరింత పట్టుదలా, కోరికా పెరుగుతాయేమో!

"ఏమండీ, మీకు గుర్తుందా? మధురమైన తొలిరాత్రి ప్రమాణాలు, బాసలు జీవితాంతం గుర్తుం టా యన్నారు. గుర్తుంచుకోవాలన్నారు. ముగ్గురి కన్నా ఎక్కువ కూడదన్నారు. దేశమన్నారు... సివిక్ సెన్సన్నారు...... ఇదన్నారు..... అదన్నారు అవన్నీ మర్చి పోయారా? మరీ ఇంతగా మాటలకీ, చేతలకీ సంబంధం లేకపోతే ఎలాగండీ?" ఎలాగైనా భర్తను ఒప్పించాలన్న అభిప్రాయం ఉంది మాధవికి.

శేషుకి మాత్రం లేదా! ఈ ఆదర్శాలన్నీ అతనివే కదా...... అంతర్యం ఎదిరిస్తోందిగానీ! అతనెంత మందికి ఫామిలీ ప్లానింగ్‌వల్ల లాభాలు చెప్పలేదూ?

కానీ..... కానీ...... కొడుకు? కొడుకువద్దే నిటే?

అందుకే మాధవి ఎప్పుడూ పైన గడ్డం పుచ్చుకుని బతిమాలేడు శేషూ, "మధూ! నా బుజ్జివి కదూ. ఈ ఒక్కసారికి నే నడ్డు చెప్పను....."

మాధవి వోడిపోక తప్పలేదు.....

ఆడది కాబట్టి!

* * *

"డాక్టర్...... నేను బ్రతకలేను..... చచ్చి పోతాను. ఇంత నిన్న పిచ్చేయుండి....... డాక్టర్...... ఇంతబాధ...... ఇంతబాధ..... ఎప్పుడూలేదు..... అమ్మా....."

తృళ్ళిపడ్డాడు శేషు.


"నువ్వు లేకుండా నేనూ బ్రతకలేను మధూ!.... భగవాన్! మగపిల్లాడూ వద్దు...ఏమీ వద్దు. నా మధూని మాత్రం నా కివ్వు" బేలగా మారి పోయిన శేషు మనసు ఏడుకొండలవాడిని స్మరిం చింది.

ప్రతిక్షణం నిశ్శబ్దంగా లేబర్ రూంలోంచి బయటకు పోతోంది. నిశ్శబ్దం నిశ్శబ్దంగా లోనికి ప్రవేశిస్తోంది.

శేషుకి కంగారెక్కువయ్యింది కేకలు విన్పి పోవటంతో..... "సిస్టర్! ఏమయ్యింది?" అంటూ దగ్గర్లో వున్న సిస్టర్ని అడగబోతే మాట్లాడ కుండా లోనికి పోయింది.

ఆమె లోనికి వెళ్ళిందో లేదో 'అమ్మా' అన్న పెద్దకేక..... వెంటనే 'కేర్' మన్న చిన్న ఏడుపు జోడించి కూర్చోబోతూంటే సిస్టర్ పరిగెత్తి కొచ్చింది.

"సార్... మీకు ఆడపిల్ల!" అంటూనే లోపలికి



మొదటి బహుమతి
రు. 21.000
మినిక్విజ్
చేతిగడియారం

లిట్ క్విజ్ నెం. 41 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేదీ 13-11-68 బుధవారం

ADDRESS: LITQUIZ No. 41, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక : (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టి వేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 41, బొంబాయి-7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1	Re 7		2	Re. 7		3	Re. 7		4	Re. 7	
1	APPRECIATION	CONCEPTION	1	APPRECIATION	CONCEPTION	1	APPRECIATION	CONCEPTION	1	APPRECIATION	CONCEPTION
2	CREDULITY	CRUELTY	2	CREDULITY	CRUELTY	2	CREDULITY	CRUELTY	2	CREDULITY	CRUELTY
3	CULTURAL	SOCIAL	3	CULTURAL	SOCIAL	3	CULTURAL	SOCIAL	3	CULTURAL	SOCIAL
4	DEFEND	DENY	4	DEFEND	DENY	4	DEFEND	DENY	4	DEFEND	DENY
5	ECONOMIST	SCIENTIST	5	ECONOMIST	SCIENTIST	5	ECONOMIST	SCIENTIST	5	ECONOMIST	SCIENTIST
6	EDUCATION	RELIGION	6	EDUCATION	RELIGION	6	EDUCATION	RELIGION	6	EDUCATION	RELIGION
7	EMULATION	IMAGINATION	7	EMULATION	IMAGINATION	7	EMULATION	IMAGINATION	7	EMULATION	IMAGINATION
8	FRATERNITY	INTEGRITY	8	FRATERNITY	INTEGRITY	8	FRATERNITY	INTEGRITY	8	FRATERNITY	INTEGRITY
9	HONESTY	HUMILITY	9	HONESTY	HUMILITY	9	HONESTY	HUMILITY	9	HONESTY	HUMILITY
10	IMMEDIATE	IMPROBABLE	10	IMMEDIATE	IMPROBABLE	10	IMMEDIATE	IMPROBABLE	10	IMMEDIATE	IMPROBABLE
11	LABOUR	LIFE	11	LABOUR	LIFE	11	LABOUR	LIFE	11	LABOUR	LIFE
12	MISERY	MUDDLE	12	MISERY	MUDDLE	12	MISERY	MUDDLE	12	MISERY	MUDDLE
13	PERSONALITY	RATIONALITY	13	PERSONALITY	RATIONALITY	13	PERSONALITY	RATIONALITY	13	PERSONALITY	RATIONALITY
14	POOR	PRIMITIVE	14	POOR	PRIMITIVE	14	POOR	PRIMITIVE	14	POOR	PRIMITIVE
15	POSITION	VOCATION	15	POSITION	VOCATION	15	POSITION	VOCATION	15	POSITION	VOCATION
16	RELIGION	REPUTATION	16	RELIGION	REPUTATION	16	RELIGION	REPUTATION	16	RELIGION	REPUTATION
17	RESPECTED	REVEALED	17	RESPECTED	REVEALED	17	RESPECTED	REVEALED	17	RESPECTED	REVEALED
18	SPACIOUS	SPONTANEOUS	18	SPACIOUS	SPONTANEOUS	18	SPACIOUS	SPONTANEOUS	18	SPACIOUS	SPONTANEOUS

SEND FIRST TWO COUPONS & ENTER MINIQUIZ (A) FREE — No. 41 — SEND FOUR COUPONS & ENTER BOTH MINIQUIZ (A & B) FREE

MiniQuiz (a) — 6 CLUES FREE COUPON

APPRECIATION	CONCEPTION
CREDULITY	CRUELTY
CULTURAL	SOCIAL
DEFEND	DENY
ECONOMIST	SCIENTIST
EDUCATION	RELIGION

MiniQuiz (b) — 12 CLUES FREE COUPON

EMULATION	IMAGINATION	PERSONALITY	RATIONALITY
FRATERNITY	INTEGRITY	POOR	PRIMITIVE
HONESTY	HUMILITY	POSITION	VOCATION
IMMEDIATE	IMPROBABLE	RELIGION	REPUTATION
LABOUR	LIFE	RESPECTED	REVEALED
MISERY	MUDDLE	SPACIOUS	SPONTANEOUS

41 (ASV)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/-. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/-. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

* సొల్యూషన్ పొందగోరు వారు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసు గల కార్డును వెంటనే పంపవలెను.
* లిట్ క్విజ్ వీక్లీ 8 సంచికలకు రు. 2/- పంపవలెను.

ఆఖరు ముగింపు తేదీ: 13—11—68.
సొల్యూషన్ ఆంధ్రప్రభ: 17-11-68

వెళ్ళిపోయింది.

"ఆ!" అంటూ దబ్బున బెంచీ మీద పడిపోయాడు శేషు.

కాస్సేపట్లో మళ్ళా వచ్చి "సార్ సార్... మీకు మరో ఆడపిల్ల..." అంది సిస్టర్.

"ఆ! ఆ!" అంటూ వో. పలించేసేడు శేషు.

మరో పది నిమిషాల్లో మరింత ఉత్సాహంతో వస్తూనే సార్సార్.... మీకు యింకో ఆడపిల్ల!" అంది.

"ఆ ఆ ఒ!" నమ్మలేక పోయాడు శేషు. పిచ్చిగా అరిచేడు.... "సిస్టర్.... నిజమేనా! నిజం కాదని చెప్పండి సిస్టర్....వేళాకోళంగా అన్నారు కదూ!"

"వేళాకోళ మేమిటండీ? నిజంగానే! మీకు ట్రిప్లెట్స్ పుట్టారు. ముగ్గురూ మూడు మంచి ముత్యాలే అనుకోండి.... భలేగా ఉన్నారు. నే నింత వరకూ యింత చక్కని ఓడ్లల్ని చూళ్ళేదు....' అంటూ లోపలికి హడావుడిగా వెళ్ళిపోయింది సిస్టర్.

* * *

గైనిక్ స్పెషల్ లోనికి వెళ్తూనే మాధవి మంచం ప్రక్కనే వున్న కుర్చీమీద కూర్చుండి

రెడ్ ట్రయాంగిల్

పోయాడు శేషు. మెల్లగా మంచం మీదికి దృష్టి పోనిచ్చాడు.

మాధవి నిండుకుండలా వుంది. ప్రక్కనే ముగ్గురు పిల్లలూ మూడు చందమామల్లా ఉన్నారు. మంచం ప్రక్కనే చిట్టి చెల్లాయిల్ని చూస్తూ ఉమ, రమ, హేమ నిల్చుని ఉన్నారు. వాళ్ళందర్నీ చూడగానే...."అమ్మో.... ఆరుగు రాడపిల్లలే!" అనుకున్నాడు. మాట్లాడలేక ఆరుగురివంకా మార్చి మార్చి చూస్తున్నాడు శేషు.

"ఏమండీ!" మృదువుగా పిల్చింది మాధవి" నా మీద కోపమా?"

"ఛ.... నీ మీ దెందుకూ కోపం?"

"మరి మాట్లాడరేం? వీళ్ళ మీదా కోపం?"

మౌనంగా పెద్ద వాళ్ళ ముగ్గుర్నీ దగ్గరికి తీసుకున్నాడు శేషు.

"పిచ్చి! ఎందుకు బాధపడతారు? ఆరుగురైతే మాత్రం..... మన పిల్లల్లే మనకు భారమా? అల్లుళ్లే రాకపోతారా ఏమిటి?"

అల్లుళ్ళనగానే శేషుకి నవ్వొచ్చింది.

"అలా నవ్వాలి హాయిగా. మరి బాధ పడొద్దు" అని చటుక్కున.... "పోని.... మరో చాన్సు చూద్దామా.... కొడుకు కోసం?" అంది కొంటెగా.

"ఆ హోయ్! బలే బుద్ధొచ్చింది. ఇప్పుడే పరిగెడతాను." అంటూ ఠక్కున లేవబోయాడు శేషు. అతని చెయ్యి పట్టుకుని ఆపింది మాధవి. "మీరు కాదు..... నేనే చేయించుకుంటాను." అంది మెల్లగా కళ్ళు దించుకుని.

"మధగా! ఇంతవరకూ పడ్డ కష్టం చాలకనా యింకా....." అన్నాడు శేషు ఆప్యాయంగా మాధవి తల నిమురుతూ.

"అదేం కష్టం కాదుట... చిన్న ఆపరేషన్ అని చెప్పింది డాక్టర్.... అదిగో ఆ కేస్ షీట్ క్రిందనే కన్సెంట్ ఫారం ఉంది. దాని మీద మీరు సంతకం చేస్తే చాలుట..... రేపే చేసేస్తారుట."

శేషుకి మాధవి దేవతామూర్తిలా కన్పిస్తోంది. ఆరాధనాపూర్వకంగా ఆమె పెద్ద కళ్ళల్లోనికి చూస్తూ ఉండిపోయాడు.

"ఏం.....అందంగా ఉన్నా?"

మాధవి పెదాలు దోరగా అందంగా కదిలేయి.



అక్టోబర్ 21 వ తేదీన అజాద్ హింద్ ప్రభుత్వం 25 వ వార్షికోత్సవం న్యూఢిల్లీలోని లాల్ ఖిల్లాలో జరిగింది. ఆ సందర్భంగా విడుదలచేసిన ప్రత్యేకతపాలాబిళ్లను పట్టుకొని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ సుభాస్ చంద్ర బోస్‌కి జోహారులు అర్పిస్తున్న దృశ్యం.

రాణిని నిరాకరించిన గుణశర్మ కథ



క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు
అనువాదం. తిరుమల రామచంద్ర

గుణశర్మ నిరాకరించి వెళ్ళిపోగానే, రాజమహిషి అశోకవతి విరహంతో వేగి పోయింది.

కొంతకాలం గడిచింది. మహాసేనామాత్యుడు గుణశర్మ ఒకమారు మహాసేన మహారాజు ఆహారమండపానికి (వంటసాలకు) రావడం తటస్థించింది. వంటవాడు ఎవరూ చూడడంలేదు కదా అని మహారాజు ఆహారంలో విషం కలుపుతున్నాడు. ఆ దుష్కృత్యం గుణశర్మకంట బడింది. గుణశర్మ వాడిని గద్దించి అడిగాడు "ఏమిటది?" అని.

మహామాత్యుని ప్రశ్నకు వంటవాడు వణికి పోయాడు. ముఖం తెల్లబడింది: నోటమాట రాలేదు. గొంతు గద్గదమయింది. గుణశర్మ ఊరికే ఉండలేక పోయాడు. వాడినికొట్టి, అడిగాడు, "రాజుకు ద్రోహం తలపెట్టావే, కారణం ఏమిటి?" అని.

ఆబోనకాడు దెబ్బలకు తాళలేక "దేవరా, నేను మాళవరాజయిన విక్రమశక్తి మనిషిని. అతడు ఈ మహాసేన మహారాజుకు శత్రువు. ఇతనిని విషం పెట్టి చంపవలసిందని మాళవరాజా నన్ను నియమించాడు" అన్నాడు.

గుణశర్మ ఆమాటలకు కోపోగ్రుడయ్యాడు. ఆకోపంలో అతనికి ఏమి చేస్తున్నదీ తెలియక ఆద్రోహి అయిన వంటవాడిని అక్కడే చంపివేశాడు.

వంటవానిని చంపి వేసిన సంగతి మాళవరాజుకు తెలిసింది. మహాసేనునిపై దండెత్తివచ్చాడు. అతనిది పెద్ద సేన., అతడు మహా వీరుడు. అలాటి వాడిని జయించడం కష్టమని గుణశర్మ గ్రహించాడు. సకల విద్యలూ తెలిసినవాడు కాబట్టి తిరస్కరిణీ మంత్ర బలంతో ఎవరికీ కనిపించకుండా అతని వద్దకు వెళ్ళాడు. కపట సిద్ధుని వేషంతో ఆకాశంనుంచే, "మహారాజా, మహాసేనునితో యుద్ధం చేయవద్దు. అతనికి నమస్కారం చేయి. నీకు శ్రేయస్సహితమైన సిరి లభిస్తుంది." అని హితవు చెప్పి, మళ్ళీ ఎవరికీ కనబడకుండా వెళ్ళి పోయాడు.

మాళవేశ్వరుడు కపట సిద్ధుని మాటనమ్మాడు. మహాసేనునితో స్నేహం చేసుకొని, అతనికి నమస్కరించి సంతోష పెట్టాడు. తర్వాత స్వదేశానికి తిరిగి వెళ్ళి పోయాడు. అతడు వెళ్ళిపోయి ముట్టడి భయం తొలగి పోయిన తర్వాత మహాసేనుడు అతని సామంతులు గుణశర్మ చేసిన మాయను ప్రశంసించారు.

ఒకమారు మహాసేనుడు జలక్రీడలకోసం రాణివాసంతోపాటు గంగా నదికి వెళ్ళాడు. గంగలో జలక్రీడ లాడుతుండగా ఏనుగువంటి ఒక పెద్ద మొసలి అతనిని పట్టుకుంది. గుణశర్మ అతనిని నీడవలె కాపాడుతున్నట్టివాడుగనుక, వెంటనే వచ్చి శస్త్రంతో ఆమొసలిని ముక్కలు ముక్కలు చేసి మహాసేనుణ్ణి కాపాడాడు.

మరొక మారు మహాసేనుణ్ణి పాము కాటు వేసింది. విషాపనోదన మంత్రాలు తెలిసినవాడు గనుక, గుణశర్మ, రాజును మంత్రించి బ్రతికించాడు. ఇలా ఎన్నో ఉపకారాలు చేయడంవల్ల మహాసేన మహారాజు హృదయం అతని విషయంలో స్నేహంతో ఆర్ద్రమై పోయింది.

గుణశర్మ ఒకమారు అత్యవసరమైన రాజ కార్యం కోసం రాజాంతఃపురానికి నిశ్శంకగా వచ్చాడు. అప్పుడు రాణి అశోకవతి అదను చూచి, తనను అనుభవించమని అతనిని మరొక మారు బ్రతిమాలింది. అతడు ఆమెమాటలు లక్ష్య పెట్టక వెళ్ళిపోయాడు. రాజమహిషి సిగ్గు, కోపం, కామావేశం ముప్పిరి గొనగా ఒక్క నిట్టూర్పు విడిచింది. దానితో అతనిపై కసి తీర్చుకుందామనే నిశ్చయం ఆమెకు ఏర్పడింది.

రాజు ఏకాంతంగా ఉన్న సమయంలో అతని వద్దకు వచ్చింది అశోకవతి. కన్నులనుంచి నీరు ధారలు కడుతుండగా రాజుకు ఇలా విన్నవించింది:

"దేవా, గుణశర్మ మీకు చాలా ఇష్టుడు. ఏమని చెప్పను? కొంతకాలం క్రితం ఈ గుణశర్మ వంటల వాణ్ణి చంపిన సంగతి మీకు తెలుసుకదా! అతనిని గుణశర్మ ప్రయత్న పూర్వకంగానే చంపాడు. ఎందుకంటారేమో! ఇద్దరు ఉద్దేశించిందీ ఒకే పని. అంటే మిమ్మల్ని చంపడం. వారిలో వారికి కలతలు ఏర్పడ్డాయి. తనగుట్టు బయట పడుతుందేమో అని గుణశర్మ వంటవానిని చంపి వేశాడు. మీ అనుగ్రహం వల్ల అతన్ని లక్ష్మి స్థిరంగా వరించింది. దానితో మదమెక్కి త్రుళ్ళి పడుతున్నాడు. కామమోహం కనులు కప్పింది. నేను ఒంటరిగా ఉండగా నాదగ్గరకు వచ్చి, తనను సంతోష పెట్టమని ప్రార్థించాడు. నేను పతివ్రతను గదా! అంగీకరించేదాన్నా? అతడు బలవంతంగా నన్ను దిసమొలచేసి నేను అరుస్తున్నా లెక్కచేయక తన చేతుల్తో నాపాలిండ్లను, జఘనాన్నీ తాకాడు."

మహాసేనుడు రాణి మాటలు విన్నాడు. అతనిదేహం, మనస్సు ఈర్ష్యతో, పగతో నిండాయి. వాటిని భరించ లేక మూర్ఛ పోయాడు. అశోకవతి అతనికి శైత్యోపచారం చేసింది. దానితో అతనికి తెలివి వచ్చింది. అతనిదేహం కోపంతో వణికి పోయింది. వెంటనే కొలువు తీర్చాడు. జనంతో కొలువుకూటం నిండి పోయింది. ఆజన సందోహంలో కోపాకులుడైన అతడు సిగ్గులేక గుణశర్మకు అశోకవతి చెప్పిన మాటలు విని పించాడు.

గుణశర్మ పరిశుద్ధ హృదయుడు. అతనిమాటలను క్రోధాంధుడైన రాజు వినిపించుకోలేదు. అతనిని చంపడానికి ప్రయత్నించాడు. అతనివెంట భటులు నిలబడ్డారు. గుణశర్మ ఎన్నో విద్యలలో పరిశ్రమించిన వాడు. రాజును, భటులను మోసగించి, వారికంట బడకుండా తప్పించుకొనిపారి పోయాడు.

గుణశర్మ ఉజ్జయిని నుంచి దక్షిణాపథం చేరాడు. తన దుర్విధికి చాల దుఃఖం కలిగింది. అక్కడ ఒక బ్రాహ్మణుని ఇంట్లో ప్రవేశించాడు. ఆ బ్రాహ్మణుని పేరు అగ్నిదత్తుడు. అతడు వేదవేదాంగ పారజ్ఞుడు. అతనికి గుణశర్మపై స్నేహం కలిగింది. గుణశర్మను కుల గోత్రాలు అడిగాడు.

గుణశర్మ యిలా చెప్పాడు:—మిత్రుడా, సులోచన అనే బ్రాహ్మణకులం వుంది. దానిలో ఎన్నో యాగాలు చేసిన బ్రాహ్మణుడు ఆదిత్య శర్మ అనే అతని పుత్రుణ్ణి నేను. నాపేరు గుణశర్మ.

"నాతండ్రి ఒకసారి కుబేరుని భవనంలో గుహ్యకవనితల విలాస వినోదాలలో మునిగివున్నాడు. అప్పుడు ఇంద్రుడు అక్కడికి ఎందుకో వచ్చాడు. అప్పుడు యక్షులందరూ అతనికి నమస్కరించారు. నాతండ్రి ఊరికే వున్నాడు. ఇంద్రుడు ఆగ్రహించాడు. 'బాపడా, ఈ యక్షులందరూ నాకు ఎంతో ఆదరంతో నమస్కారాలు చేస్తుండగా, నీవు లక్ష్యం లేక నమస్కారం చేయలేదు. నన్ను బహుధా అవమాన పరచ దలచావు. ఈలోక పాల పట్టణం నుంచి వెంటనేభూమి మీద పడు" అని శపించాడు.

"అప్పుడు నాతండ్రి ఇంద్రుణ్ణి పొగడి, అతనిని సుముఖుణ్ణి చేసుకొన్నాడు. అప్పుడు ఇంద్రుడు ప్రసన్నుడై 'సరే నీకుమారుడు భూలోకానికి వెళ్ళనీ. ఎందుకంటే ఆత్మా వై పుత్ర నామాసి అంటారు కదా! (తండ్రే కుమారుడుగా పుడతాడని అంటారుకదా!) అన్నాడు.

"ఇంద్రుని శాపంవల్ల నేను భూమికి వచ్చాను. విద్యలు ఏవీ మరువలేదు. మహాసేనుడనే రాజుకు మంత్రి అయ్యాను. ఆరాజు మనస్సును అతని భార్య అశోకవతి పాడుచేసింది. దానితో అతడు నన్ను కొలువునుంచి వెళ్ళగొట్టాడు. నేను ఏపాపము ఎరుగని వాణ్ణి."

అగ్నిదత్తుడు గుణశర్మ వృత్తాంతం విన్నాడు. అతడు గుణవంతుడనే నమ్మకం కలిగింది. తన కుమార్తెను అతనికిచ్చి వివాహం చేయదలచుకున్నాడు. అతనితో ఇలా అన్నాడు: 'శ్రీమంతుడు, తారకాసుర సంహర్త, జయశీలుడుఅయిన కార్తికేయుని మంత్రం నానుంచి ఉపదేశంపొందు. ఆభూపాలాధముణ్ణి హతమార్చు. పూర్వం ఒకప్పుడు పార్వతీ పరమేశ్వరులు ఏకాంతంలో వున్నారు. దేవతల ఆజ్ఞతో అగ్ని వారి ఏకాంత వాసానికి విఘ్నం కలిగించాడు. అప్పుడు మహేశ్వరుడు తన వీర్యాన్ని అగ్నిముఖంలో వదిలాడు. అతడు దానిని వెయ్యి సంవత్సరాలు ధరించాడు. ఇక భరించ లేక దానిని అగ్ని గంగానదిలో వదిలి పెట్టాడు. గంగానది జలాలలో అదిసంవత్సరం పాటు మండుతూ ఉండింది. గంగ ఆ దుస్సహమైన తేజస్సును తీరంలోని శరవణంలో వదలిపెట్టింది. దానిని కృత్తికలు పోషించాయి. ఆరుతలలతో శిశువు పుట్టాడు. షడాననుడు పెద్దవాడయ్యాడు. అతని పరాక్రమానికి భయపడ్డాడు ఇంద్రుడు. సేనాపతి పదవి ఇచ్చాడు. షడాననుడు దేవసేనా పతి అయి తారకాసురుణ్ణి సంహరించాడు. ఇది అతని శ్రేష్ఠమయిన మంత్రం. దీనిని జయలక్ష్మి సిద్ధికోసం స్వీకరించు."

అగ్నిదత్తుడు గుణశర్మకు విధిపూర్వకంగా కార్తికేయ మంత్రం ఉపదేశించాడు. దానితో పాటు తనకుమార్తె సుందరిని అతనికిచ్చి పెండ్లి చేశాడు. సౌందర్య చంద్రుని వెన్నెలలాగ ఉన్న ఆపెద్ద కన్నుల సుందరితో గుణశర్మ సర్వసుఖాలూ అనుభవించాడు. తర్వాత, మహాసేనుని రాజ్యంపై దండెత్తి వెళ్ళి, అతనిని జయించి అతని రాజ్యాన్ని ఆక్రమించుకొన్నాడు.

నెచ్చెలి అయిన వీతభయుడు చెప్పిన కథను విన్నాడు సూర్య ప్రభుడు. సంతుష్టి చెందాడు. హాయిగా నిద్ర పట్టింది.

తెల్లవారింది. సూర్యప్రభుడు కాల్యకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి, విజయసిద్ధికి చేయదగిన పూజా పురస్కారాలు, తక్కిన సైన్య ఆలోచనలు ముగించి రణరంగానికి వెళ్ళాడు. అక్కడ ఒక దివ్యమైన వ్యూహం పన్నాడు.

యుద్ధం ఘోరంగా ప్రారంభమయింది. ఇంద్రుడు మొదలయిన దేవతలు దైత్య దానవులతో తలపడ్డారు. శ్రుత శర్మ విజయం కోసం మహాసంరంభంతో పోరాడారు.

యుద్ధంలో సూర్య ప్రభుని సైనికుల ధాటికి విద్యాధరులు ఆగలేక పోయారు. వారి శస్త్రాస్త్రాలకు పుణ్యం క్షీణించిన తర్వాత దివినుంచి భువికి కూలిపోయే గ్రహాలలాగ కూలి పోయారు. సూర్యప్రభుడు శస్త్రాస్త్రాలు తెలిసిన వారిలో అగ్రగణ్యుడు. పినాక పాణిని ధ్యానించి భయంకరమైన పాశుపతాస్త్రాన్ని ప్రయోగించాడు. అది శ్రుతిశర్మను అమాత్యులతో సహా యుద్ధరంగంలో ఓడించింది. పాశుపతాస్త్ర ప్రభావంతో హరుడు హుంకరించినట్లయింది. ఆహుంకారానికి శ్రుతి శర్మ సైనికులు, దేవతలు అంతా దిక్కుకొకరుగా పరుగెత్తారు.

అంతలో శివుడు ప్రత్యక్షమయ్యాడు. శ్రుతి శర్మతో నెయ్యం చేసుకోమని సూర్య ప్రభునికి ఆనతిచ్చాడు. సూర్యప్రభుడు ఆ ఆజ్ఞమేరకు శ్రుతి శర్మతో సఖ్యం చేసుకొన్నాడు. సూర్యప్రభునికి విజయం చేకూరింది. అతడు, దానవులు ఆనందించారు. ఆశుభ సమయంలో ప్రహ్లాదుడు తన కుమార్తె కామచూడామణి అనే సుందరిని సూర్య ప్రభునికిచ్చి వివాహం చేశాడు.

వివాహం తర్వాత సూర్యప్రభుడు అభిషేకం కోసం ఋష్యభాచలానికి సపరివారంగా బయలు దేరాడు. అక్కడ విఘ్ననాయకుడైన లంబోదరుణ్ణి గౌరీపతిని సాక్షాత్తుగా దర్శించుకొని మహోత్సాహ సంతోషం పొందాడు.

సూర్య ప్రభుని పట్టాభిషేకానికి ఏర్పాట్లయాయి. సుమేరువు మొదలయిన విద్యాధర రాజులు, ఇంద్రుడు మొదలయిన సురవరులు, మయుడు మొదలయిన అసురులు, కశ్యపుడు మొదలైన మునిశ్రేష్ఠులు విధి పూర్వకంగా అతనికి పట్టాభిషేకం చేశారు. దానితో అతడు మిత్రులు బంధువులు, వెంటనుండగా విద్యాధర చక్రవర్తి సిరిని పొందాడు. తన ప్రియ కాంతలతో విహారోత్సవాలలో మన్మథుడు రతిని పొందినట్లుగా రతిని (ఆనందాన్ని) పొందుతూ కృత కృత్యుడయ్యాడు.

విద్యాధర శ్రేష్ఠుడు ఈకథను వత్సరాజుకు వినిపించి, "దేవ, సూర్య ప్రభుడు ఈవిధంగా విద్యాధర చక్రవర్తి అయ్యాడు. నీ కుమారుడైన నరవాహన దత్తుడు కూడా త్వరలో సకల విద్యలూ సంపాదించి, శత్రుమండలాన్ని జయించి అతని కన్నా గొప్పగా విద్యాధర చక్రవర్తి అవుతాడు. మళ్లీ నేను వచ్చి చూస్తాను" అని వెళ్ళి పోయాడు.

వత్సరాజు విద్యాధర శ్రేష్ఠుడు చెప్పిన సూర్య ప్రభుని కథ విన్నాడు. హర్షసుధతో అభిషేకం చేసినట్లయింది. తన దేవేరిముఖకమలం మీదే దృష్టిని సారిస్తూ, తన కుమారుని చేతిని తనచేతితో నిమిరాడు.

(ఇంకా ఉంది)



7 రోజులలోనే సీత తన చర్మమును స్వచ్ఛంగా, మనోహరంగా చేసుకొన్న కథ!

7-రోజుల పాండ్స్ సౌందర్య చర్య యొక్క చమత్కారము



కాలేజి సోషల్‌కి ఇంక 7 రోజులే వున్నాయి! కాని, ఎండి వాడి పోయిన చర్మముతో పార్టీకి ఎల్లాగ వెళ్ళగలుగుతాను. అని చింత కలిగింది. అదృష్టవశాత్తు 7 రోజుల పాండ్స్ సౌందర్య చర్యను గురించి విన్నాను.



ఒక వారం రోజుల పాటు, రాత్రి పడుక్కునే ముందు పాండ్స్ కోల్డ్ క్రీమును రెండు పార్లు నా ముఖానికి రాసుకు న్నాను. మొదటి సారి రాయ డంతో పైమురికి, మేక్-అప్ తొలగిపోతాయి.



తరువాత మెత్తటి టిస్యూ పేప ర్‌తో గాని, గుడ్డతో గాని క్రీమును తుడిచి వేశాను.



రెండవసారి నా ముఖానికి యింకా క్రీమ రాసుకొన్నాను. నిజానికి యిదే సౌందర్య రహ స్యము. ఎందుకంటే, ఈ సారి క్రీమ్ చర్మములోకి పోయి మరుగు పడివున్న మురికిని తొలగించును.



7 రోజుల తరువాత, పార్టీలో నా చర్మము అత్యద్భుతంగా, స్వచ్ఛంగా మెరిసిపోయింది! ఇప్పుడు ప్రతి రోజూ పాండ్స్ కోల్డ్ క్రీముతో చర్మాన్ని శుభ్రపరుస్తున్నాను. అందు వలననే, నా ముఖ వర్చస్సు ఎల్లప్పుడు స్వచ్ఛంగా, మనోహరంగా కనబడుతుంది.

పాండ్స్ కోల్డ్ క్రీమ్

ఇది ప్రపంచములో అత్యధికంగా అమ్ముడయ్యే చర్మమును శుభ్రపరచే క్రీమ్

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

(పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

జీవితంలో ఒక రాత్రి

కృష్ణ



ఆఫీసునుంచి కొంచెం ఆలస్యంగా వచ్చిన సీత సరాసరి డాబామీదికి వెళ్ళింది. చీర మార్చుకోలేదు. ముఖమైనా కడుక్కోలేదు.

కట్టలుతెగిన ప్రవాహంలా పొంగి పొరలి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. చీర కొంగుతో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

సీత రావడం, ఏకాయెకి డాబామీదికి వెళ్ళడం చూచింది, మొక్కలకు నీళ్ళు పోస్తున్న తల్లి. ఎందుకో అనుకొని, యేమీ మాట్లాడలేదు. అన్ని మొక్కలకు నీళ్ళు పోసి, స్నానంచేసి, వంటింట్లోకి వెడుతూ

'పెద్దమ్మాయ్' అని పిలిచింది. జవాబు రాలేదు.

'పెద్దమ్మాయ్.'

ఈసారి పిలుపులో అసహనం తొంగి చూచింది.

చిన్నమ్మాయి విమల బదులు చెప్పింది. 'ఇవాళెందుకో అక్కయ్య యింకా రాలేదమ్మా.'

'రాక పోవడమేమిటే, డాబా మీద వుంటేను.'

పైకి వెళ్ళిన విమల రెండు నిమిషాలయినా కిందికి రాలేదు.

'నువ్వూ అక్కడే కూలబడ్డావుటే.' పైకి గంభీరంగా అంది కాని, ఆమెకెందుకో సందేహం కలిగింది. పైకి వెళ్ళి స్వయంగా కారణం తెలుసుకుందామని, మూడుమెట్లు ఎక్కింది. విమల ఎదురుగా వస్తోంది. 'అక్కయ్య ఎందుకో యేడుస్తోంది.' అని చెప్పింది, కళ్ళనీళ్ళు గుక్కుకుంటూ.

జరగకూడని దేదో జరిగి వుంటుంది. అందుకే ఏడుస్తోంది—అనుకుంది తల్లి-ఎలాగో మనస్సుని చిక్కబట్టుకుని, గబగబా మెట్లెక్కింది.

పెద్దమ్మాయిని చూచీ చూడడంతోనే ఆమె ఉలిక్కిపడింది.

శోకదేవతలా ఉంది సీత. తల్లి దగ్గరికి రావడంతో, దుఃఖం మరీ ఎక్కువయింది.

'ఏం జరిగిందే తల్లీ? వచ్చినప్పట్నుంచి యిలా యేడుస్తూ కూచున్నావుటే ...' ఏదో తెలియని భయంతో ఆమె గుండె కొట్టుకుంది. మళ్ళీ అడిగింది. 'ఏం జరిగిందో చెప్పవే?'

సీత మెల్లగా తల పైకెత్తింది. కళ్ళు

జ్యోతుల్లా ఉన్నాయి. ముఖం ఉబ్బరించి వుంది.

'పొయ్యిమీద అన్నంవడేసి వచ్చాగాని, వెళ్ళిచూడు. అయినా నీకిక్కడేం పనే' అంటూ అక్కడినుంచి చిన్నమ్మాయిని పంపించివేసింది తల్లి.

ఆమెకు ఆదుర్దా ఎక్కువయింది. నోరు వశించింది. కుండ బద్దలుకొట్టినట్టుగా అడిగింది. 'చెప్పవే అమ్మా, ఏం జరగ లేదు గదా ?'

ఈ ప్రశ్న కటువుగా వినిపించింది సీతకు. కన్న కూతుర్ని తల్లి అడగవలసిన ప్రశ్న కాదనుకుంది. 'నామీద నీకు సందేహమా అమ్మా?' ఉడగలేక అడిగింది యీ మాట.

తొలగి పోయింది. మనస్సు కుదుటబడింది. మళ్ళీ మామూలు తల్లి అయింది.

'అయితే ఎందుకే యిలా యేడుస్తున్నావ్?'

'ఆయన కనిపించారమ్మా...'

'ఎప్పుడు?' ఆదుర్దాగా అడిగింది.

'ఆఫీసు నుంచి వస్తుంటే దార్లో...'

'అబ్బా...నన్ను చంపకు. అడిగిందానికి అవును, కాదు అని చెప్పరాదూ ?'

'అలాంటిదేం జరగలేదమ్మా.'

పోయిన ప్రాణం వచ్చినట్లనిపించింది తల్లికి. గూడు కట్టుకున్న సందేహం కాస్త...

'కొంపదీసి, మళ్ళీ రమ్మన్లేదుగదా... ఏం ఏహం పెట్టుకుని వచ్చాడట యీ వూరికి.' అని ఆరంభించి 'యింతకూ నీ రాత యిలా వుంది. లేకపోతే దొరక్క దొరక్క మనకి ముష్టి సంబంధమే దొరకాలి.' అని ముగించింది.

సీత రోజూ వినే మాటలే యివి. అయితే పట్టించుకునేది కాదు. కాని యివాళెందుకో తల్లిని ఒక సంగతి అడగాలనుకుంది. ధైర్యం చేసింది.

'అమ్మా, ఒకటడుగుతాను. కోప్పడవు గదా!'

'పిచ్చి తల్లీ! నీకర్మ యిలా కాలిందే అని యెంతగా కుమిలిపోతున్నానో నీకేం తెలుసు. నిన్ను చూసి యేడవనా? లేకపోతే నీనాన్న మొండితనం చూసి యేడవనా? ఈ యింట్లో నామాట వినేదెవరమ్మా...'

తల్లి కళ్ళల్లో నీళ్ళు తిరగడం చూచి సీత బాధపడింది. ఆమె విసుక్కునేటప్పుడూ, పని తొందరలో కేకలువేసేటప్పుడూ సీత అనుకునేది.

'అమ్మకు ఓర్పు తక్కువ. మహాతొందర మనిషి' కాని తల్లిని పరీక్షగా చూచేకొద్దీ తన అభిప్రాయాన్ని మార్చుకోవాలనిపించింది సీతకు.

'అమ్మా, యేడవకు.'

'ఏడవక యింకచేసేదేముంది. ఆరోజు నెత్తీ నోరూ బాదుకున్నా, యీ ముష్టి సంబంధంవద్దండీ అని. ఆయన నామాట వింటేనా? ఆడవాళ్ళెప్పుడూ అపశకునాలే పలుకుతారంటూ నామీద విరుచుకు పడ్డారు, నలుగుర్లోను...'

'ఇప్పుడదంతా యెందుకులే అమ్మా'

జీవితంలో ఒక రాత్రి

'అంత తేలిగ్గా యెలా మరిచిపోను... ఇంకా యిరవైయేళ్ళన్నా నిండలేదు నీకు ...ఎలా గడుస్తుందే నీ జీవితం...'

సీత తల వంచుకుంది.

'నే నున్నంతకాలం నీకు లోటు రాదనుకో. ఆతర్వాత...తర్వాత...'

తల్లి సీతను కౌగిలించుకుని యేడ్చింది. అవును. అమ్మ అన్నట్టు తన జీవితం ఎలా గడుస్తుంది? తనది ఒంటరిబత్తుకయి పోయింది. ఏమీ తోచలేదు. సీతకు తల్లి మాటల్ని మననం చేసుకోసాగింది.

'చూడమ్మా. నువ్వేమీ ఆ దిగులు పెట్టుకోకు. నే నున్నానుగా.' అంతదుఃఖాన్ని ఎలాగో దిగమింగి ధైర్యం చెప్పింది తల్లి. ఒక్కక్షణం ఆగి 'అది సరే, యిందాకట్నుంచీ నువ్వు ఎందుకేడుస్తున్నట్టు?' అని అడిగింది.

'రామాలయం దగ్గర ఆయన కనిపించారు...'

'నడిబజార్లో నోటికొచ్చినట్టు యేమన్నా మాట్లాడాడా యేమిటి?'

'నన్ను చూసికూడా చూడనట్టు నటించారు.'

'అందుకే నువ్వు యింత యిదయిపోయి యేడుస్తున్నావ్?'

'అందుక్కాదమ్మా...ఆయన వెనకాల యెవరో ఒక అమ్మాయివుంది. ఇద్దరూ గుళ్లోకి వెళ్ళారు.'

'ఆఁ' అంటూ కుప్పలా కూలిపోయింది, అంతవరకూ గంభీరంగా వున్న తల్లి.

ఈ విషయం అమ్మకు ఎందుకుచెప్పానా అని బాధపడింది సీత.

'అంతపని చేశాట్రా అప్రాచ్యుడు... అంతా కలిసి నీ గొంతు కోశామమ్మా.'

'ఏమిటమ్మా, నువ్వంటున్నది?'

'మొన్న వెంకాయమ్మగారు సందేహంగా చెబితే, ఏమో అనుకున్నా ... నిజమే నన్నమాట...'

'ఏమిటమ్మా అది?'

'నా నోటితో ఎలా చెప్పను? ... వాడు ... రెండో పెళ్ళి...' అంటూ ఆమె లేచింది. ఆమెకు ఒళ్లంతా తేళ్ళు జెర్రులూ పాకినట్లనిపించింది. ముళ్ల మీద మంచున్నట్టు తోచింది. కాళ్లకింద నేల కదులుతున్నట్టు కనిపించింది. మెట్లు దిగి, గేటు దాటి, వక్కవీధిలోకి దారి తీసింది.

'అమ్మా, అమ్మా' అంటూ కేకలు వేస్తూ సీత కిందికివచ్చింది.

దిక్కుమొహం వేసుకుని కూర్చున్నవిమల ఆ మాం తం లేచి, అక్కయ్యదగ్గరికి వెళ్లింది యేడుస్తూ. ఆ యేడుపులో జాలీ, బాధా క్షీరోదకాలవలె, వడుగు సెకలవలె కలిసిపోయినాయి.

సీతకూ దుఃఖం వచ్చింది, చెల్లెల్ని చూడగానే, కాని నిగ్రహించుకుంది. చెల్లెల్ని ఓదార్చింది. ఆమె తలను నిమురుతూ, గులాబిమొక్కల వైపు చూడ సాగింది. రెండు మొక్కలవి. చిన్నమొక్క బాగా పూస్తుంది. అదంటే అమ్మకు చాలా యిష్టం. దానికి బోలెడు నీళ్ళు పోస్తుంది. పెద్దమొక్క ఎందుకో పూయదు. కనుక అదంటే చిన్నచూపు.

ఆ మొక్కల్ని చూస్తున్నంత సేపూ సీత అనుకుంది. 'నా చెల్లెలి జీవితం ఆ చిన్న గులాబిమొక్కలా అందంగా వుండాలి; కల కల లాడుతూ వుండాలి.'

'అక్కయ్యా, ఎందుకే యేడుస్తున్నావ్ నువ్వు?' విమల అడిగింది, జాలిగా చూస్తూ.

అతి కష్టంమీద చిరునవ్వు నవ్వి 'ఇందాక నువ్వెందుకు యేడ్చావు, చెప్పు' అంది సీత.

'నిన్ను చూసేసరికి ఎందుకో యేడుపొచ్చింది.'

సీత మౌనం వహించింది.

గేటు చప్పుడయింది. అదుర్దాగా గేటు వైపు చూసింది సీత,

రిక్షాదిగి నాన్న లోపలికి వస్తున్నాడు. ఆయన వెనకాల ఎవరో ఒకాయన ఉన్నారు.

'దయచేయండి కుటుంబయ్యగారు.'

నాన్నమాట చాలా నీరసంగా ఉంది. ఉత్సాహంలేదు.

అంతా అయోమయంగా కనిపించింది సీతకు ఏదో విపరీతమైనభయం ఆమెని ఆవహించింది. గుండె దడదడ కొట్టుకోవడం మొదలుపెట్టింది. ఇక అక్కడ వుండలేక గదిలోకి వెళ్లిపోయింది.

ఉన్నట్టుండి అక్కయ్యా అమ్మా నాన్నా విచారంగా కనిపించడం చూసి

విమల భయపడింది. 'ఈ యింటికేదో శని చుట్టుకుంది.' అని అమ్మ అప్పుడప్పుడు అనేమాటలు గుర్తుకి వచ్చాయి, నిజంగానే శని చుట్టుకుంది కాబోలు—అనుకుంది. అంతకు తప్ప ఆమెకు అసలుసంగతి అంతు పట్టలేదు,

హాల్లో అడుగు పెడుతూనే నాన్న 'విమలా, అమ్మను పిలు.' అన్నాడు.

'ఎక్కడికో వెళ్ళింది నాన్నా.'

'ఎందుకు ?'

'ఏమో.'

ఇంతలో కుటుంబయ్యగారు తల ఆడిస్తూ.

'ఏమిటోనండి, కలికాలం' అన్నాడు.

'ఏం ద్రోహంచేశాను చెప్పండి వాళ్ళకు? అడిగినంతకట్నం యిచ్చా. అనుకున్న ప్రకారం వాళ్ళ అచ్చటా ముచ్చటా అన్నీ తీర్చాను. ఇదంతా నా పోతకు మించిందే అనుకోండి...'

'మీరు చెప్పాలిటండీ, నాకు తెలీదు.'

'ఒకసారి పండక్కని అల్లుడొస్తే, ఎక్కడ లోపం జరుగుతుందో అని రెండు వందల రూపాయలుపెట్టి మాటుకుట్టించా. వెళ్ళేటప్పుడు ఫస్టుక్లాసు టికెట్టు కొని యిచ్చా. ఇదంతా నాదగ్గర డబ్బుండే చేశానుటండీ...ఏదో తమ లాంటివాళ్ళు, అప్పుగానే అనుకోండి; సమయానికి ఆదుకునే వాళ్ళు. అమ్మాయి సుఖ పడుతుందిగదా, సంతోషిస్తుందిగదా అని యివన్నీ చేశానుగానండి, యిలా గొంతు కోస్తారనీ, అన్యాయం చేస్తారనీ కల్లో కూడా అనుకోలేదు...' అన్నాడు నాన్న.

విమల గదిలోకి వెళ్ళింది.

మంచంమీద పడుకుని ఏడుస్తున్న అక్కయ్యని చూచి జావురుమంది.

'అక్కయ్యా, ఏం జరిగిందో చెప్పవూ?' చెప్పమని శతవిధాల బతిమాలింది.

చెల్లెలి బుగ్గలమీద చారికలు కట్టిన కన్నీటిని చీరకొంగులో తుడుస్తూ 'మీ బావ రెండో పెళ్ళి చేసుకున్నారుట' అంది.

వెంటనే అడిగింది విమల. 'అయితే నువ్వు?'


'నేను మనింట్లోనే వుంటానమ్మా'

'బావ దగ్గరికి ఎప్పుడూ వెళ్ళవా యింక?'

'లేదు.' అంటూ గోడకు తగిలించిన తన పెళ్ళినాటి ఫోటోవంక చూపు నిలి పింది సీత.

పిచ్చి పిల్లమాదిరి అక్కయ్యవిమాస్తూ అక్కడే కూర్చుంది విమల.

పెళ్ళినాడు తాను పొందిన ఆనందం కంటె, తండ్రిపడ్డ యమయాతన రంపపు కోత పెట్టింది సీత మనస్సుని. కట్నం తాలూకు ఏడువేలకు నాలుగువేలే చేతిలో వున్నాయి. తెల్లవారితే పెళ్ళి. వచ్చిన చుట్టపక్కాలతో ఇల్లు సందడిగా వుంది. పెళ్ళిపనులు చురుగ్గా సాగిపోతున్నాయి. పెండ్లివందిరి చూడముచ్చట గొలుపు





తోంది. ఒకవైపు పిండివంటల సువాసనలు మరోవైపు బంధువుల సరస సల్లాపాలు. కాని నాన్న ... నాన్నముఖంలో సంతోషం లేదు. ఏదో తప్పుచేసినవాడిలా కనిపించాడు ఎవరైనా వచ్చి పలకరిస్తే, తెచ్చిపెట్టుకున్న సంతోషంతో ఆఁ, ఊఁ అనేవాడు. అంతే. డబ్బుకోసం తండ్రి పడుతున్న యాతన చూచి జాలిపడింది సీత. బాధపడింది సీత. అంతకంటె తాను ఏం చేస్తుందని?

అతర్వాత, పెళ్ళికి వచ్చిన బంధువులతో ఒకరితో నాన్న అన్నమాటలు గుర్తుకి వచ్చాయి. 'మీ అమ్మాయే అనుకోండి. మీ ఉపకారం నే నెన్నటికీ మరిచిపోను. వేల తక్కువుంటే. ఎలాగైనా సరే, మీ మూడు నెలలో మీకు వడ్డీతోసహా యిచ్చేస్తాను. కట్నం పూర్తిగా యివ్వకపోతే, పెళ్ళి పందిట్లోనే వాళ్ళు యాగీ చేస్తారు. వాళ్ళటువంటి మనుషులు ... అమ్మాయి కంట తడిపెట్టుకుంటుంది. దానికి మహా అభిమానం...'

నాన్న యింత మొరపెట్టుకున్నా, ఆ బంధువుయేమీ మాట్లాడలేదు అప్పుడు నాన్న ఆయనకాళ్ళు పుచ్చుకుని మళ్ళీ మొర పెట్టుకున్నాడు. పెళ్ళినాడు భోజనాల ముందర, ఏదో ఒకవంక చెప్పి, మగ పెళ్ళివారు ఎంత గొడవచేశారని...తిన్నంత పారేశారు — కూరలు, అప్పళ్ళు, అన్నం... బడివంతులుగా జీవితం సాగిస్తూ, చీమలా కూడబెట్టుకున్న డబ్బు ఆవిధంగా మట్టిపాలు కావడం చూచి నాన్నమనస్సు ఎంత క్షోభ పడిందని...పాపం...

జీవితంలో ఒక రాత్రి

'అమ్మాయి గొంతు కోశానే' అంటూ నాన్న యేడవడం వినిపించింది, యింతలో.

సీత, విమల హాల్లోకి వచ్చారు.

అమ్మ అప్పుడే వచ్చినట్టుంది. ఆమె ముఖంలో నెత్తుటిచుక్క లేదు.

నాన్న యేడుపు చూడలేక పోయింది సీత. దగ్గరికివెళ్ళి 'ఊరుకోనాన్నా' అంది.

'మొదటినుంచీ యీ సంబంధం వద్దని మీ అమ్మ మొత్తుకుంటూనే వుంది. నేనే మాట వినకుండా, నీకు అన్యాయం చేశానమ్మా...కాని యింత అఘాయిత్యం చేస్తారని నే ననుకోలేదు...'

తల వంచుకుని అమ్మ లోలోపల కుమిలి పోతోంది.

సీతవైపే చూస్తున్న కుటుంబయ్య గారు 'బంగారంలాంటి పిల్ల. పాడుబుద్ధి కాకపోతే ...' అన్నాడు, కళ్ళు తుడుచుకుంటూ.

'మా నాన్నగారు క్షయతో పోయారట. అప్పుడు నేను రెండేళ్ళ పిల్లవాణ్ణి ... అందుకని నా పిల్లను విడిచిపెట్టాలిటండీ ...యిది సబబేనా?' అన్నాడు నాన్న ఆవేశంతో.

'అదే పాడుబుద్ధంటేను. ఏదో ఒకవంక చెప్పాలిగదండీ మరి.'

'నాకు క్షయలేదు. నా భార్యకు లేదు మా అమ్మాయిలకు లేదు.'

'పోనీ, చదువుకున్నాడుగదా, మీ అల్లుడి గారికైనా బుద్ధి వుండద్దుటండీ.' అన్నాడు కుటుంబయ్య.

'అల్లుడు ... ఏం చదువుకుంటే యేం లాభం? తండ్రియెంత చెబితే అంత. ఆయనా! తలలు మార్చేరకం. ఇవాళ మా స్కూలుకివచ్చి నాతో అంటాడుగదండీ — అబ్బాయికి మీ అమ్మాయి నచ్చలేదు! కనక మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. మీ అమ్మాయి విషయమంటారా! అది మీ యిష్టం — ఇదేనా అరవైయేళ్ళ పెద్దమనిషి చెప్పవలసిన మాటలు...'

'అమ్మాయి నచ్చలేదా ?' అంది అంత వరకూ మౌనంగావున్న తల్లి, ముక్కుమీద వేలువేసుకుని.

'నచ్చలేదుట, ఆ నాలిముచ్చుకి.'

రెండు నిమిషాలు ఎవ్వరూ మాట్లాడ లేదు.

గోడమీది గడియారం తొమ్మిది కొట్టింది.

'ఊఁ' అని నిట్టూర్పు విడిచి కుటుంబయ్య లేచాడు.

'అమ్మాయిని చూశాయగా' అంటూ నాన్నకూడా లేచాడు.

'విక్షేపంలాంటి పిల్ల.' అన్నాడు కుటుంబయ్య.

'వాళ్ళతో చెప్పిచూడండి. ఎన్నటికీ మీ మేలు మరిచిపోను.'

'నాచేతనైనంత చెప్పిచూస్తాను. తర్వాత దైవసంకల్పం.'

కుటుంబయ్యగారిని పంపించి నాన్న లోపలికి వచ్చాడు.

'ఏమిటండీ మళ్ళీను' అమ్మ అడిగింది.

'ఇది ఆఖరి ప్రయత్నం.'

'అమ్మాయినికూడా ఏలుకోమనా?'

'అవును.'


'ఇంత రాద్ధాంతం జరిగిన తర్వాత మళ్ళీ అమ్మాయిని వాళ్ళయింటికి పంపిస్తామంటారా?'

'లేక చేసేదేముంది? దాని జీవితం ఎలా గడుస్తుంది? ఎవరు దానికి తోడూ నీడా?'

'అందుకని నచ్చలేదనీ, టి. బి. అనీ వంకపెట్టిన ఆ నాలిముచ్చుల యింటికే నా అమ్మాయిని పంపించనా ? నాకన్నా పిచ్చుండద్దూ?'

'ఏం చేస్తాం చెప్పు! ఆడపిల్ల నిచ్చుకున్నవాళ్ళం; మనమైనా సర్దుకోలేకపోతే యెలా?'

'అలా అనుకుని అనుకునే, చివరికిలా



అయింది. మీ మెత్తదనం యింతదూరం తెచ్చింది. లేకపోతే వాళ్ళా కారుకూతలు కూస్తారా? మీరెలా వింటూ కూచున్నారండీ?'

ఆయన యేమీ మాట్లాడలేదు.

ఏదో గుర్తుకి వచ్చినదానిలా, మళ్ళీ ఆమె ప్రారంభించింది.

'ఒకవేళ వాళ్ళు యేలుకుంటామన్నాసరే, అమ్మాయినిమాత్రం ఆ కొంపకు పంపించడం జరగదు. బంగారంలాంటి పిల్లకు వంకలు పెడతారా? ఆడపిల్ల నిచ్చుకున్న వాళ్ళమయితేమాత్రం, చీము నెత్తుర్లు మనకూ లేవూ?'

'సరే, యిప్పుడేమంటావు నువ్వు?'

'మా మేనత్తకూతురు మళ్ళీ పెళ్ళి చేసుకుంది. ఆ సుబ్బమ్మగారి మూడో అమ్మాయి మళ్ళీ పెళ్ళి చేసుకుని, యిద్దరు పిల్లల తల్లయింది. అలాగే...'

'ఏమిటలాగే...' అన్నాడు కళ్ళెఱ్ఱజేస్తూ.

అమ్మ యేమీ జంకలేదు. 'మన అమ్మాయిక్కూడా పెళ్ళి చేద్దాం. అది యే పాపమూ యెరగదు.' అంది.

ఎన్నడూ తనమాట కెదురు చెప్పని భార్య యిలా అనడంతో ఆయన నిర్ఘాంతపోయాడు; హతాశుడయ్యాడు.

'అమ్మా, నీకేమన్నా మతిపోయిందా?' అడిగింది సీత.

'అవును. నలుగురితోపాటు మనమూను. వాళ్ళ కెవ్వరికీ లేని తప్పు మనకుమాత్రం వచ్చిందాయేమిటి ?'

'వాళ్ళు మళ్ళీపెళ్ళా — జరిగింది చాలదూ ?'

'ఏ పాపమూ యెరగని నువ్వు బతికి వున్నాళ్ళూ ఉసూరుమంటూ కూచుంటే, చూస్తూ వూరుకోమంటావుటే నన్ను ?'

ముందు వెనకలు చూడకుండా భార్య తెగించి మాట్లాడుతున్నందుకు, ఆయన లోలోపల విసుక్కున్నాడు. కాని పైకి యేమీ మాట్లాడలేదు.

సీత ఖచ్చితంగా చెప్పింది. 'నువ్వేమన్నా సరే; నేను మాత్రం చేసుకోను.'

అమ్మ యేదో చెప్పబోయింది.

'నేనేం ఆటవస్తువుని కాను, మీరు చెప్పిందానికల్లా ఆడడానికి. పైగా సంఘాన్నెదిరించే ధైర్యం నాకులేదు. మంచో చెడో అయిపోయింది. అంతా నా ఖర్మ...' అంటూ సీత గదిలోకి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి ఎవ్వరూ అన్నం తినలేదు. తినాలనీ అనిపించలేదు.

నిద్రపోవాలని ప్రయత్నించింది సీత. కాని కునుకు పడితే ఒట్టు!

టైము రెండయింది. గులాబి మొక్కల దగ్గరికి వచ్చింది, ఏమీతోచని సీత. అప్రయత్నంగా ఆమె చూపు పెద్ద మొక్క మీదపడింది. వెర్రిగా చూస్తూ కూర్చుంది. ఇంతలో అడుగుల సవ్వడి వినిపించింది. వెనక్కి తిరిగి చూసింది...నాన్న...

'ఏం నాన్నా!' అంది సీత.

'నువు చెప్పినట్లు సంఘాన్నెదిరించే ధైర్యం నాకూ లేదు...కాని...ఎలా గడుస్తుంది నీ జీవితం? అమ్మధోరణి చూస్తే అలా వుంది...' ●



ప్రపంచ జంతు ప్రదర్శనశాలలో ప్రప్రథమంగా గోరిల్లా కవలలు జన్మించిన ఖ్యాతి ఇటీవల ఫ్రాంక్‌ఫర్ట్ జంతుప్రదర్శన శాలకు దక్కింది. ఈ విశేషాన్ని పురస్కరించుకొని గోరిల్లా కవలలకు నామకరణోత్సవం చేయటానికి పారిస్ లిడోకు చెందిన ప్రసిద్ధ జర్మన్ కవలలు ఆలైస్, ఎలెన్ కెజ్లర్‌లు ఆహ్వానించబడారు. ఇంతకూ గోరిల్లా కవలలపేర్లు జర్మన్ సంగీత సోదరీమణుల పేర్లే. 'ఎలైన్' 'అలైన్'.
[యు. పి. యస్ — డాన్.]



జ రి గి న క థ

సావిత్రమ్మ ఒక మధ్యతరగతి ఇల్లాలు. ఆమె భర్త రామనరసయ్య. పెద్దకొడుకు గోపీ వారాలు చేసుకుని పైపూళ్ళో 'డామెస్టిక్' చదువుకుంటూ వుంటాడు. వీధిలేక చిన్నవాడు మురళిని వరసి హానికి పంపకం ఇస్తుంది. గోపీ తెలివి తేటల్ని గ్రహించి అతనికి తన ఇంటిలోనే వసతి ఏర్పాటు చేస్తాడు ప్రొఫెసరు. అతని కుమార్తె అనిత. అనిత ప్రవర్తన గోపీకి నచ్చదు. అనిత గోపీల సంబంధం గురించి ఆకాశరామన్న ఉత్తరం ప్రొఫెసరు పేరున వస్తుంది. ఫలితంగా గోపీ ఆచోటు విడిచి వెళ్తాడు. శ్రేయోభిలాషులు అతన్ని పై చదువుకోసం విదేశాలకి పంపాలను కున్నారు. గోపీ విదేశాలకి వెళ్తాడు. అతనిమీద పడిన నింద నిజంకాదని చెప్తూ అనిత రాసిన ఉత్తరం గోపీకి మనశ్శాంతి ఇస్తుంది.

6

సావిత్రమ్మ లేచేసరికి పాచిపనులు — వాకిలి దొడ్డి ఊడ్చి నీళ్ళు చల్లటం, ముగ్గువెయ్యటం, నీళ్ళు కాగపెట్టటం, కూరలు తరగటం, కాఫీలు చెయ్యటం— ఈ పనులన్నీ సాధారణంగా విమలే చేస్తుంది. రోజూ సావిత్రమ్మ 'నేనెంత కలుగురాలివే నీచేత ఇంతపని చేయిస్తున్నాను' అని నొచ్చుకుంటుంది. మరుక్షణంలోనే 'పని నేర్చుకుంటే అత్తవారింటికి వెళ్ళగానే ఇల్లు దిద్దుకోవచ్చు. పని వచ్చి ఉంటే ఎంత నయం ఇల్లాలికి?' అని సమర్థించు కుంటుంది.

ఎప్పుడయినా బద్ధకించి ఆలస్యంగా నిద్రలేచిన నాడు అలవాటు ప్రకారం ఈ పనులన్నీ విమల చేసి ఉంచుతుందన్న ధైర్యంతో వంట యింట్లోకి అడుగు పెడుతుంది. ఆమె విమలను పని విష యంలో పొగుడుతూ ఉత్సాహ పరుస్తూ ఉంటుంది. విమల ద్విగుణీకృతమైన ఉత్సాహముతో పనులు చకచక చేస్తూ ఉంటుంది.

ఆ క్రిందటి రోజు సావిత్రమ్మ పెరట్లో నుంచి కట్టెపేళ్ళు వంట యింట్లోకి తీసుకు వస్తుంటే లావుపాటి కట్టె ఒకటి చేతిలోనుంచి జారి కాలి మీద పడ్డది. తెల్లవార్లూ కాలు పోటు పెట్టింది. తెల తెలవారుతుండగా కన్ను మలిగింది.

'ఏదీ కాఫీ?' అంటూ రామనరసయ్య లోపలికి వచ్చాడు.

శేషగిరీ మురళీ స్నానాలకు తొందర పడుతున్నారు.

కమలకు ఏ పని ఎప్పుడు చెయ్యాలో అర్థం కాక వంట యింట్లో నుంచి చూస్తోంది.

ఉలిక్కిపడి లేచింది సావిత్రమ్మ కాలు సవరించుకుంటూ. పాదమంతా పొంగింది. కుంటుతూ ముఖం కడుక్కుని వచ్చి వంటింట్లో కూర్చుంది. అప్పటికే విమలా విమలా అంటూ అందరూ కేకలు వేస్తున్నారు.

'విమల ఏదీ? ఇంతవరకూ కాఫీ అయినా కలిపి ఎవరికీ ఇవ్వలేదు' సావిత్రమ్మ పొయ్యి వెలిగించింది.

'నేను చూడలేదమ్మా పొద్దుటి నుంచి. ఇంకా దొడ్లో నీళ్ళకింద నిప్పు వేస్తుం దనుకుంటున్నా, చూస్తే లేదు' ఆయాస పడుతూ చెప్పింది కమల.

'ఏమయింది విమల? ఎక్కడికి వెళ్ళింది?' అందరి నోటి నుంచీ ఇదే మాట. ఆశ్చర్యంతో అంతా ఒకరి నొకరు ప్రశ్నించు కున్నారు.

కొంతసేపటికి తెప్పరిల్లుకుని 'ముందు కాఫీ తాగండి' కాఫీ గ్లాసులు చేతికిచ్చింది సావిత్రమ్మ.

రామనరసయ్య మధ్య హాల్లో బల్లమీద కూర్చున్నాడు. శేషగిరి కమల మురళి మధ్య మధ్య విమలను గురించి ఆలోచిస్తూ స్నానాలు చేసి భోజనాలు చేశారు.

'ఒరే. నా సెలవు దరఖాస్తు తీసుకు వెళ్ళి ఆఫీసులో ఇవ్వు' అన్నాడు రామ నరసయ్య.

సావిత్రమ్మ పని చేసుకుంటూ ఆలో చిస్తున్నది. విమల అవ్యక్తురాలు కాదు. వేళకాని వేళల్లో ఇరుగుపొరుగు ఇళ్ళకు వెళ్ళి కాలక్షేపము చెయ్యటానికి. కాని ఏమయింది? ఈ ప్రశ్నకు సమాధానము దొరకటం లేదు.

'పన్నెండు గంటలయింది. స్నానం చేసి భోజనానికి లేవరూ ?'

శేషగిరి ఆ చుట్టుపక్కల బావులూ చెరువులూ చూసి వచ్చాడు. ముఖం వేలాడ వేసుకుని తండ్రి కెదురుగా నిలబడ్డాడు.

ఉదయము కాఫీ తాగి బల్ల ఎక్కిన రామనరసయ్య పన్నెండు గంటలయినా అలాగే కూర్చున్నాడు. చూపు నిశ్చలంగా ఉంది. పలకరించినా పలకలేని స్థితిలో అయోమయంగా ఉన్నాడు.

తన బాధంతా అణచుకుంటూ 'లేచి స్నానంచేసి రెండు మెతుకులు తిని పడు కోండి. వేసవి వస్తోంది. నాలుక ఎండి పోతుంది. లేవండి' బలవంతంగా లేవదీసి ఆయనను స్నానానికి పంపింది సావిత్రమ్మ.

భోజనంచేస్తూ మధ్య మధ్య 'అయితే

విమల ఏమయిందంటావు?' సమాధానంలేని ప్రశ్న వేసుకుంటూ రామనరసయ్య లేచి మళ్ళీ ఆ బల్లమీద అలాగే కూర్చున్నాడు.

సావిత్రమ్మ కమల భోజనాలు అయిన వనిపించుకుని హాలులోకి వచ్చారు రామనరసయ్యను చూస్తూ.

అందరి మనసుల్లో ప్రశ్న పరంపర తాండవిస్తోంది. విమల ఏమయింది? ఎక్కడికి వెళ్ళింది? అల్లరి చిల్లరగా తిరిగే పిల్లకాదు—మరొకటి మరొకటి అనుకోవటానికి. స్నేహితురాళ్ళ యిళ్ళకయినా ఎక్కువగా వెళ్ళదు.

అందరి మనసుల్లో ఏదో సందేహం తారట్లాడుతున్నది. కాని ఒక్కరూ పైకి చెప్పలేకుండా ఉన్నారు. ఈ సంగతి ఆనోట ఆనోట పడి వికృతరూపం దాలుస్తుందేమోనన్న భయంతో సావిత్రమ్మ పైకి గంభీరించినా కుమిలి పోతున్నది.

రామనరసయ్య లంఘణాలు చేసిన మనిషిలా తయారయ్యాడు నాలుగు రోజుల్లో. అతడికి కంటిమీద కునుకు లేదు.

సావిత్రమ్మ విమలను గురించి నోరు తెరవటానికి వీలు లేకుండా అయింది. ఆమె బాధంతా రామనరసయ్యను గురించే. అతడికి ఉపచారంచేస్తూ మనసులో కుళ్ళి పోతున్నది విమలను గురించి అంతా గంభీరించి ఊరుకున్నారు.

రాత్రి పదిగంటలవేళ శేషగిరి మెల్లగా పక్కమీదినుంచి లేచి తల్లి దగ్గరికి వచ్చాడు.

'ఏం నాయనా లేచావు ?'

'అమ్మా! విమలను గురించి నాకు ఒక అనుమానం వచ్చింది. రమాకాంతరావు ఆ సంబంధాలు తీసుకు వచ్చినప్పటినుండీ విమల అదో మాదిరిగా అయిపోయింది. పరధ్యానంగా ఉంటూ వచ్చింది నీవు కనిపెట్టావా ?' అన్నాడు ఆమె ప్రక్కన కూర్చుంటూ.

'నేనూ కనిపెడుతునే ఉన్నా. ఆ రాత్రి నేనూ మీ నాన్న హనుమాయమ్మగారి సంబంధాన్ని నిశ్చయించాలనుకున్నాము. ఆ మాటలు విన్నదేమోనన్న అనుమానం పీడిస్తోంది.' బాధపడుతూ బయటపెట్టింది సావిత్రమ్మ.

అయితే విమల ఇంట్లోంచి పారిపోయిందా? తన కిష్టంలేని సంబంధం చేసి బరువు దింపుకుంటారని భయపడ్డదా? ఎక్కడికి వెళ్ళింది? విమల భయాన్ని ఎవరు పోగొట్టి ఇంటికి తీసుకువస్తారు? ఆడపిల్ల—అందులోనూ వయసులో ఉన్న చక్కని పిల్ల—గల్లుదాటి వీధిన పడ్డ దంటే రక్షణ ఎక్కడ ఉన్నది ? తిండెక్కడ ? తిరమెక్కడ? ఆశ్రయ మెక్కడ ?

శేషగిరి సావిత్రమ్మా మధనపడుతూ గుస గుసలాడుకుంటున్నారు. రామనరసయ్య ఎవరినీ ప్రశ్నించటమూ లేదు—సమాధానము



ఇవ్వటమూ లేదు.

వారం తిరిగేసరికి రామనరసయ్య మరీ క్షీణించిపోయ్యాడు. ఆ తెల్లవారుజామున మంచినీళ్ళు తాగాలని లేచినవాడు నిలబడ్డ మనిషి నిలబడినట్టే విరుచుకుపడిపోయాడు. కళ్ళు మూతలుపడ్డాయి. నోట్లోనుంచి నురుగు.

శేషగిరి డాక్టర్ని తీసుకువచ్చాడు. ఆయన చూస్తూనే పెదవి విరిచాడు.

నిర్జీవంగా పడి ఉన్న రామనరసయ్య దేహంలోనుంచి హంస లేవటానికి నాలుగు రోజులు పట్టింది.

సావిత్రమ్మ పరిస్థితి రెండు వైపులా నిప్పంటుకున్న కట్టెపుల్లలా ఉన్నది. దేనికని ఏడవటం? ఒకటి లోపల—ఒకటి బైట - ఆమెను కాల్చివేస్తున్నాయి.

చలన రహితంగా పడి ఉన్న రామనరసయ్య మృతకళేబరాన్ని చూసి గుండెలవిసిపోయేటట్లు ఏడ్చింది సావిత్రమ్మ. ఆమె ఏడుపులో 'పిల్లలమూ నన్నూ ఏం చేసి పోతున్నారో' నన్న దుఃఖ పలుకులు. బతికినన్నాళ్ళూ ఆయన ఈ సంసారానికోసం ఎన్నిబాధలు పడ్డాడో— ఎంతకష్ట మనుభవించాడో ఆ వివరాలు ఉన్నాయి. తల్లిదండ్రులను ఎరుగని రామనరసయ్య ప్రేమ అంటే ఏమిటో సావిత్రమ్మ దగ్గర అనుభవించాడు. మాతృ ప్రేమ ఎట్లా ఉంటుందో ఆమెవంట చవిచూశాడు. ఆమె ఆయనను ప్రేమించింది. ఆరాధించింది. లాలించింది. జోకొట్టింది. రామనరసయ్య మృతితో ఆమె హృదయ

జీవితవలయాలు

మందిరం శూన్యమయిపోయిందా అనిపించింది. నిజానికి ఆ హృదయంలో భర్తృపీఠంమాత్రమే, ఖాళీ అయింది కాని మాతృవాత్సల్యముతో పొంగులు వారే కోశము అతి విశాలమయి పుష్పక విమానంలా ఎంతమందినయినా స్వీకరించే శక్తి కలది. ఏమూల ఎవరు అమ్మా అని పిలిచినా ఆమె మాతృహృదయం ఓయని వూరుపలుకుతుంది.

* * *

ఉన్న అప్పులు తీర్చలేక సతమత మవుతున్న శేషగిరి తండ్రి కర్మల కొరకు మరి కొంత అప్పు చెయ్యవలసి వచ్చింది. చాలా కృష్టంగా చేశాననుకున్న అతడికి తెచ్చిన అప్పు చాలలేదు.

కర్మకాండ ముగిసింది. బంధువర్గం అంతగా లేని ఆకుటుంబం వాళ్ళల్లో వాళ్ళే ఓదార్చుకున్నారు. నెలరోజులకు తెప్పరిల్లుకుని మామూలు ధోరణిలో పడ్డారు. విమల సంగతి జ్ఞాపకం వచ్చినప్పుడు సావిత్రమ్మకు గుండె గుభేలుమంటున్నది.

కమల ఉదయమూ సాయంత్రమూ వంట చేసి తల్లికి పెట్టి ఆమె ఉన్నచోటనే తాను మసులుతూ ఆమెను కనిపెట్టుకుని ఉంటున్నది.

రాత్రి శేషగిరికీ మురళికీ అన్నంపెట్టి తను తల్లితోకూడా కూర్చున్నది భోజనానికి.

'అమ్మా. నేనొకమాట అడుగుతాను ఏమనుకోవుకదా?' తల్లికి మారువడ్డిస్తూ ఆమె ముఖంలోకి చూసింది కమల.

తలెత్తి చూసింది సావిత్రమ్మ.

'అమ్మా హనుమాయమ్మగారి సంబంధాన్ని నేను చేసుకుంటాను.'

సావిత్రమ్మ నిర్ఘాంతపోయింది. కొంత సేపటికి తెప్పరిల్లుకుని 'నీవు నాకు బరువా తల్లీ? నీభారాన్ని ఈ విధంగా తొలగిద్దామనుకున్నావా? ఆ సంబంధాన్ని గురించి బాగా ఆలోచించావా?' నిలవదీసి అడిగింది కూతురిని.

'ఆలోచించాను' దృఢనిశ్చయంతో అన్నట్లున్నాయామాటలు.

'కమలా. ఇది పెళ్ళి. ఒకనాటిది కాదు. జీవితాంతమూ అనుభవించ వలసినది. బజారునుంచి కొని తెచ్చిన వస్తువుకాదు బాగాలేదని తిరిగి ఇవ్వటానికిగాని సర్దుకుపోవటానికిగాని. ఇది వివాహము—నీ కష్టసుఖాలు — నీ జీవితానందమూ దాన్ని అనుసరించి ఉంటాయి. అందులో అతడు...'

'తెలుసు నాకంతా తెలుసు. నే నొక నిర్ణయానికి వచ్చేశాను.' మజ్జిగన్నం కలుపుకున్నది కమల.


సాయంకాలము శేషగిరి రాగానే సావిత్రమ్మ కమల నిర్ణయాన్ని చెప్పింది. అంతా విన్న తరువాత ఒక అరగంటకుగాని తేరుకోలేకపోయాడు.

'కమలా'

ఆమెవచ్చి ఎదురుగా నిలబడ్డది. ఆమెను చూస్తూ అతడు కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. విమల కంటె ఒక అంగుళము పొట్టి కమల. ఆకారమంతా అక్క ఉన్నట్లే ఉంటుంది. విమలకంటె కమలకు తలకట్టు పెద్దది. ఒకసారి అథాటుగా చూసినా మరచిపోలేని విగ్రహము. దట్టమయిన కనుబొమలమధ్య నక్షత్రంలా వెలుగుతున్న తిలకం ఆమె దృఢనిశ్చయాన్ని తెలుపుతున్నట్లుగా కనబడ్డది.

'కమలా నీ అభిప్రాయాన్ని అమ్మకు చెప్పావు. బాగానే ఉంది. ఒకవారం రోజుల పాటు ఆ విషయాన్ని గురించి మనం మాట్లాడుకో వద్దు. తరువాతకూడా నీకిదే అభిప్రాయం కనుక ఉంటే ఆలోచిద్దాం' శేషగిరి పెరట్లో చెట్లను చూస్తున్నట్లుగా దొడ్డంతా కలయదిరిగి లోపలికి వచ్చాడు.

కమల ఇంకా అక్కడే నిలబడి ఉన్నది.






దగ్గు, జలుబులు నీరసమును కలిగిస్తాయి, ఇతర వ్యాధులకు దారి తీస్తాయి

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎల్లో లేబిల

ఉపశమనముతో సహా రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది!



దగ్గు, జలుబులతో నీరసముగా ఉండి రోగనిరోధక శక్తిని కోల్పోతారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంది. అందువలన క్రమంగా వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి. వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో గల ఓషధులు ఆకలిని వృద్ధి చేస్తాయి, కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి. ఇతర వ్యాధులు కలగకుండా రోగనిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయొకోల్' దగ్గు, జలుబుల నుండి ఉపశమనము కలిగిస్తాయి.

బలము మరియు ఆరోగ్యమునకు
వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి!

వార్నర్-హిందూస్థాన్ లిమిటెడ్

'ఇప్పుడా ఆలోచనలో పడ్డావేమిటా? అమ్మ ఏంచేస్తోందో చూడు' చెల్లెలిని చెయ్యిపట్టుకుని లోపలికి తీసుకువెళ్ళాడు.

పగలంతా ఆఫీసులో గడిపినా ఇంటికి రాగానే శేషగిరిని కమలను గురించిన సమస్య పీడిస్తూనే ఉన్నది. పైకి గంభీరించి తల్లి ముఖంలోకి చూస్తూ గడిపాడు ఆ వారమంతా.

రాత్రి పదకొండుగంటలవేళ. శేషగిరి లైబ్రరీనుంచి తెచ్చుకున్న పత్రిక చదువు కుంటున్నాడు.

మంచినీళ్ళు త్రాగిన గ్లాసు పక్కను పెట్టి 'నాయనా!' సావిత్రమ్మ అతడి ప్రక్కన కూర్చున్నది.

'నిద్రపోలేదుటమ్మా?' అన్నాడు పుస్తకం మూసి.

'శేషూ కమలను చూస్తూ చూస్తూ ఆ అవిటివాడికి ఇద్దామంటావా? తలుచు కోవటానికే భయంకరంగా ఉంది. ఏమం టావు? నీ మనసులో ఉన్నదేమిటో చెప్పు?' అతడి ముఖంలోకి చూసింది.

'నాకూ అలాగేవుంది. చూస్తూ చూస్తూ దాని జీవితాన్ని నాశనం చేసిన వాళ్ళం అవుతామేమోనని భయంగా ఉంది. తరువాత కొన్నాళ్ళాగినందువల్ల లాభమేమీ ఉండదు'

మాటల సందడికి కమల లేచి వచ్చింది.

'నిద్రపట్టలేదుటమ్మా?' సావిత్రమ్మ దాని వీపుమీద చెయ్యివేసింది.

జీవితవలయాలు

'నీగూర్చే ఆలోచిస్తున్నాం కమలా' ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు శేషగిరి.

'వారంరోజులవరకూ ఆమాట ఎత్త వద్దన్నావుకదూ అన్నయ్యా. రేపటికి వార మవుతుంది. నా నిర్ణయాన్ని మార్చు కోను. మీరిద్దరూ ఒప్పుకోండి' తల వంచుకుని వేలివేళ్ళను సర్దుకున్నది.

'ఆఁ?' నోరు తెరిచాడు శేషగిరి.

అనుకోకుండానే సావిత్రమ్మ చూపుడు వేలు ముక్కుమీదికిపోయింది.

* * *

బండిదిగి వస్తున్న వాళ్ళను అంత దూరాన్నుంచే చూసి గబగబ అడుగులు వేస్తూ వాకిట్లోకి వచ్చింది హనుమా యమ్మగారు.

'మమ్మల్ని రమాకాంతరావుగారు పంపిం చారు' ఎదురుగా వచ్చాడు శేషగిరి.

'అవును. వాళ్ళూ ఉత్తరం వ్రాశారు. లోపలికి రండి బాబూ. అమ్మాయీ రామ్మా ఆక్కడే నిలబడిపోయావు?' హనుమా యమ్మగారు వాళ్ళిద్దరినీ లోపలికి తీసుకు వెళ్ళింది. బల్లమీద కూర్చోబెట్టి కాఫీ తెప్పించి ఇచ్చింది.

'ముహూర్తం సంగతి చెప్పారా?'

'చెప్పారు'

హనుమాయమ్మగారు వాళ్ళిద్దరినీ లోపల పొలుసు ప్రక్కగా ఉన్న గదిలోకి తీసుకువెళ్ళింది. స్నానాలకూ భోజనాలకూ ఏర్పాట్లుచెయ్యటానికి లోపలికి వెళ్ళింది.

విశాలమయిన ఆ యింట్లో పల్లా మానుతో చేయబడిన కుర్చీలు బల్లలు మంచాలు అద్దాలబీరువాలు—ఆ అమరిక చూసి దిగ్భ్రాంతులయ్యారు శేషగిరి కమల.

భోజనంకాగానే శేషగిరి మంచంమీద పడుకుని ఆలోచనలో పడ్డాడు. ఈ యింటి వైభవమూ ఈ యింటి ఐశ్వర్యమూ మనసును సంతోషపెట్టలేకుండా ఉన్నాయి. లోపము కొట్టవచ్చినట్టుగా కనబడు తున్నది. కమల ఈ యింట్లో సుఖపడ కలదా? అతడట్లా ప్రశ్నించుకుంటూ ఉండగానే కళ్ళమీదికి నిద్ర వచ్చేసింది.

కమల శేషగిరి నిద్రలేవకముందే హను మాయమ్మగారు వచ్చి కుర్చీలో కూర్చున్నది.

'నేను ఈ సాయంకాలము బండికి వెళ్ళి పోతానండీ' ఆమెను చూడగానే దిగ్గునలేచి నిలబడ్డాడు శేషగిరి.

'అదేమిటి? రేపు ఉదయము పదిన్న రకు లగ్నము.'

'రమాకాంతరావుగారు చెప్పారు. కాని నేను ఉండటానికి వీలు లేదు. నాకు సెలవు దొరకలేదు. ఆ మాట అలా వుంచి—మా అమ్మను ఒకదాన్ని ఆ యింట్లో వదిలి పెట్టి ఉండటం కష్టం. మా మురళి చిన్నవాడన్న విషయం మీకు తెలుసుగా!' తండ్రి జ్ఞాపకానికి రాగానే శేషగిరికి నీళ్ళు కళ్ళల్లో కదులాడాయి.


'ఆ మాట నిజమే కాని — పెళ్ళికి పిల్ల తరఫున ఒక్కరయినా లేకపోతే ఎట్లా?'

కడుపులోనుంచి దుఃఖము పైకి పొం గింది శేషగిరికి. కంఠం పూడిపోయిన ట్లయింది. నోట మాట పైకి పెకిలి రాలేదు.

అతడు పడుతున్న బాధ చూస్తోంది హనుమాయమ్మగారు. అతడివే కన్నార్ప కుండా చూస్తోంది.

ఒక అర గంటకు శేషగిరి తెప్పరిల్లు కున్నాడు.

'కమలను మీకు అప్పగించుతున్నాను. అది ఇంతవరకూ ఇల్లు దాటి ఎక్కడికీ



వెళ్లిన పిల్ల కాదు. ఏ విషయానికయినా మనసులో బాధ పడుతుంది కాని బయటికి చెప్పుకునే రకం కాదు. దాన్ని కడుపులో పెట్టుకుని కాపాడండి. తండ్రి లేని పిల్ల' తల వంచుకుని కంఠస్థం చేసిన మాటలు ఒప్పగించాడు.

'మీ అమ్మాయికేం లోటు ఉండదని నేను ముందే చెప్పాను కదా. తల్లి కంటె అధికంగా నేను చూసుకుంటాను. అబ్బాయితో కూడా మాట్లాడుదురుగాని పైకి రండి' ఆమె లేచి నిలబడ్డది.

'వద్దులెండి. నాకు రైలు వేళవుతున్నది.'

'మీకు టికెటు తెప్పిస్తాము. ఈ పూట డ్రైవరుకూడా వచ్చాడు. అయిదు నిమిషాలలో స్టేషను చేరుకుంటారు.'

కాదు కూడదని మొండితనం చేస్తే ఆమె ఏమనుకుంటుందోననుకుంటూ శేషగిరి లేచాడు.

హనుమాయమ్మగారు శేషగిరిని మేడ మీదికి తీసుకు వెళ్లారు. వరండాలో అక్కడక్కడ సోఫాలు పెట్టి వున్నాయి. ఎదురుగా పెద్ద గది. దాని నిండా పుస్తకాల బీరువాలు. దాని ప్రక్కన సంగీత వాయిద్యాలు అమర్చిన గది. దాని ప్రక్కన రకరకాల రంగుల చిప్పలు కుంచెలు—పూర్తి అయినవీ కానివీ చిత్రాలతో గది నిండి ఉన్నది. చక్రాల కుర్చీలో కూర్చుని చక్రాలను చేతులతో తోసుకుంటూ ఒక చిత్రం దగ్గరనుండి ఒక చిత్రం దగ్గరికి తిరుగుతున్నాడు ఒక యువకుడు.

అతడిని చూడగానే కొయ్యబారిపోయాడు శేషగిరి.

'రండి—రండి' చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించాడు అతడు.

ఏమి మాట్లాడాలో తెలియక తబ్బిబ్బయాడు శేషగిరి.

అది గ్రహించి అతడు 'ఉదయము వచ్చినట్టున్నారు. రాత్రి నిద్ర లేదేమో పడుకుని విశ్రాంతి తీసుకోలేక పోయారా?' చక్రాల కుర్చీ నడుపుకుంటూ వరండాలో వున్న సోఫాలదగ్గరికి వచ్చాడు.

'పగలంతా నిద్రపోయాను. నేను ఈ సాయంత్రపు బండీలో వెళ్లిపోతాను.'

'అప్పుడే వెళ్తారా? అలా వీల్లేదు. మీరు వెళ్తానంటే మాత్రం మేము వెళ్ల

జీవితవలయాలు

నిస్తామా ? అమ్మా—అదేమిటి ఆయన వెళ్తానంటా రేమిటి ?'

'ఇటీవల మాకు వచ్చిన కష్టం మీకు తెలుసుకదా—మా అమ్మను ఒంటరిగా వదలి ఉండవలసిన సమయంకాదు. అమ్మా యిని ఇక్కడ దిగవిడిచి వెళ్ళాలని నేను వచ్చాను.'

'ఆ మాట కాదనను. కాని మీ అమ్మ గారిని కూడా తీసుకు రమ్మని రమాకాంత రావుకు జాబు వ్రాయించాను. పెళ్లి అయిన తరువాత ఒక నెల రోజులపాటు అట్టిపెట్టుకుని పంపుదా మనుకున్నాను' హనుమాయమ్మగారు బతిమిలాడుతున్న ధోరణిలో అన్నది.

'దానికేం గాని—మా అమ్మ ఇంత తొందరగా నాన్న పోయిన మూడవ నెల లోపునే ఈ పెళ్లి జరగటానికి బాధ పడుతున్నది. కాని అనుకున్న తరువాత ఎప్పుడయినా చెయ్యవలసినదే కదా అనుకుని సమాధాన పడ్డది. ఆమె యిల్లు కదిలి ఇప్పుడే బయటికి రాలేదుకదా ?'

'నిజమే కాని మీరు ఎలాగో రానే వచ్చారు. పెళ్లి అయే వరకూ ఉండండి. పిల్లవయిపు ఒక్కరయినా ఉండక పోతే ఏంబాగుంటుంది?' అతడు శేషగిరి ముఖంలోకి చూస్తూ అన్నాడు.

శేషగిరి నిరుత్తరుడయ్యాడు.

'ప్లీజ్. ఇంతదూరం రానేవచ్చారు కదా. వచ్చినవాళ్లు ఉండిపొండి' అతడు శేషగిరి చెయ్యిపట్టుకున్నాడు'

సుందరమూ ఆకర్షణీయమూ అయిన మూర్తి మిలమిలమెరిసే దేహచ్ఛాయ—ఒత్తుగా ఉంగరాలు తిరిగి మాటిమాటికీ ఫాలభాగంపైన పడే క్రాపూ చిరునవ్వులు చిందించే పెదవులు—లోపాన్ని కప్పిపుచ్చే మర్యాద — అతడు బలవంతం చేస్తుంటే శేషగిరి తబ్బిబ్బయిపోతున్నాడు. అతడి తియ్యటి పలకరింపు—అమృతం చిందించే ఆప్యాయత—తేనెసోనలు కురిపించే మాటలు శేషగిరిని ఏలోకానికో తీసుకువెళ్లాయి.

శేషగిరీ అతడూ ఆరాత్రి మేడమీాద బల్లపైన భోజనంచేశారు. మేలుకుని ఉన్నంతవరకూ అతడు శేషగిరిని ఒక్క నిముషముసేపయినా వదలిపెట్టలేదు.

(ఇంకా వుంది)



నామోచ్చారణ ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

పుణ్యాత్ములు తరించినట్లే పాపాత్ములు కూడా తరించాలని భగవంతుని సంకల్పం. అతనికి పక్షపాత మనేది లేకపోవడమే దీనికి కారణం. పుణ్యాత్ములను తరింప జెయ్యడానికి ఆయన ప్రమేయం ఎక్కువ అవసరం లేదు. వాళ్ళ సుకృతం వల్లనే ఆ పుణ్యవంతులు తరిస్తారు. ఇక— పాపాత్ములను తరింపజెయ్యడానికై ఆయన జోక్యం అవసరం.

భగవన్నామమును జపించిన భక్తులు తరించడం సహజం. పాపాత్ములకు భగవచ్చింత ఉండదు. ఆయనను స్మరించరు. అట్టివారు తన్ను గుర్తించక పోయినా— ఏ యితర సందర్భాలలో అయినా సరే, తన నామాన్ని ఉచ్చరించినంత మాత్రాననే భగవంతుడు ఆ పాపాత్ములను తరింప జేస్తూ ఉంటాడు.

కన్యాకుబ్జ నగరంలో అజామిళుడనే ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు బాల్యంలోనే అన్ని విద్యలూ అభ్యసించాడు. వేద వేదాంగాలు అతనికి కరతలామలకాలు. అయినా, చెడు సహవాసం వల్ల పెద్ద అయిన కొద్దీ అతని బుద్ధి చెడదారిపట్టింది. దుర్గుణాలన్నీ అలవడ్డాయి. ఒక దాసీదాన్ని పెండ్లాడి జాతిభ్రష్టుడైనాడు. ఆ దాసి వల్ల అతనికి ఎందరో పుత్రులు కలిగారు. అందరిమీదా అజామిళుడికి అపారమైన ప్రేమఉండేది. అందులోనూ కడగొట్టు కొడుకైన నారాయణ అంటే పంచప్రాణాలున్నూ. ఆ కుటుంబంకోసం అతను విచక్షణ అనేదిలేకుండా ఎన్నోపాపాలు చేశాడు.

'పాపీ చిరాయు'వని పెద్దల సూక్తి ఉన్నదికదూ! అజామిళుడు రమారమి తొంభైయేళ్ళు బ్రతికాడు. తన జీవితంలో ఒక మంచికార్యం చెయ్యలేదు. దేవాలయాలకుపోలేదు సరేకదా, ఒకసారైనా భగవంతుణ్ని స్మరించిన పాపానపోలేదు.


ఇంతలో అతనికి అవసానకాలం సమీపించింది, అజామిళుడికి తన కడసారికొడుకు నారాయణుడిమీద తప్ప మరిదేనిమీదా ధ్యాసలేదు. అందువల్ల ప్రాణాలుపోయేప్పుడుకూడా 'నారాయణా, నారాయణా' అనేపదాలనే ఉచ్చరించాడు, ఉచ్చరిస్తూనే మరణించాడు.

అజామిళుడి జీవుణ్ని యమభటులు చాలా బాధిస్తూ యమలోకానికి లాక్కు కొనిపోతున్నారు. వారుపెట్టే బాధలుపడలేక అతడు గోలపెడుతున్నాడు. అప్పుడు విష్ణుదూతలు యమకింకరులకు అడ్డంవచ్చి, వైకుంఠానికి తీసుకునిపోవడానికి తమకు అతన్ని అప్పగించాలని నిర్బంధించారు.

యమభటులు ఆశ్చర్యపోయారు. విష్ణుదూతలను ఎదిరించే శక్తి సామర్థ్యాలు వారికి లేవు. కాబట్టి విధేయతతో 'అయ్యలారా! వీడు చాలా దుర్మార్గుడు. ఎన్నో పాపాలు చేశాడు. ఒక్కనాడైనా భగవంతుణ్ణి స్మరించలేదు. ఇట్టివానిని మీరు వైకుంఠానికి తీసుకుపోవడం ఉచితమేనా?' అని అన్నారు. దానికి విష్ణుదూతలు 'ఇతడు ఉత్తమవంశంలో పుట్టాడు. వేద వేదాంగాలు క్షుణ్ణంగా చదువుకున్నాడు. వాటి సుకృతం ఉందికదా! లెక్కలేనన్ని పాపాలు చేస్తే చేసి వుండవచ్చు. భగవంతుణ్ని స్మరించకపోవచ్చు. అయినా ప్రాణోత్క్రమణ సమయంలో బుద్ధిపూర్వకంగా కాకపోయినా—తన కుమారుడిని తలచుకొని అయినా 'నారాయణా! నారాయణా!' అంటూనే ఊపిరి విడిచాడు. ఆ పేరు భగవన్నామమేకదా! పాపాత్ము లయినవారు— భగవంతునిమీద భక్తిచూపక పోయినా ఏ విధంగా నయినా ఆయన నామాన్ని ఉచ్చరిస్తే చాలును. గొప్పపుణ్యం కలిగి తీరుతుంది. ఆ పుణ్యానికి ఫలంగా పరమపద ప్రాప్తి కలుగుతుంది' అని సమాధానం చెప్పారు.

యమదూతలు వెనక్కిపోవలసి వచ్చింది. విష్ణుదూతలు అజామిళుణ్ని విమానం మీద కూర్చుండ బెట్టుకుని పరమపదానికి తీసుకొని వెళ్ళారు.

భగవద్భక్తి లేకపోయినా సరే — భగవన్నామమును ఏవిధంగా నయినా ఉచ్చరించినా కూడా ఉత్తమగతి కలుగుతుంది.





ఆ మేడ చుట్టూతా పెద్ద కాంపౌండ్ వుంది. మొన్న మొన్నటి వరకూ పాడుబడి వున్న ఆ మేడకి ఒక్కసారిగా మరామ్మత్తులు మొదలయినవి. నౌకర్లూ, చాకర్లూ, ఉప్పరి పనివాళ్ళూ సందడిగా తిరుగుతున్నారు, కొన్నాళ్ళకి పాడుబడ్డ ఆ మేడ సరికొత్త భవనంగా మారిపోయింది. కాని అంత విశాలంగా వున్న ఆ కాంపౌండ్‌లో ఒక్క చెట్టైనా లేక పోవడం కాస్త లోపమే అయినా, ఆ వీధిలో వాళ్ళకి అన్నాళ్ళు పాడుబడ్డ ఆ మేడ బాగుపడడం కాస్త ఉత్సాహాన్నే కల్గించింది! కాని, ఎప్పుడూ ఆ ఇంటి కాంపౌండ్‌లో నౌకర్లూ చాకర్లూ తిరగడమే తప్ప ఆ ఇంట్లో నివాసం చేయడానికి రాక పోవడం ఆ వీధి వాళ్ళకి కాస్త ఆశ్చర్యాన్నే కల్గించింది.

సరిగ్గా ఆ మేడకి ఎదురుగా డాక్టర్ శ్రీపతి వుంటాడు. శ్రీపతి ఆనాడు రోగుల్ని పరీక్షచేసి వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కుంటూ తన వరండా మెష్‌లో నుంచి అవతలికి చూశాడు. ఇన్నాళ్ళూ పాడుబడ్డ ఆమేడ ఒక్కసారిగా ఆయిల్ పెయింట్స్ వేసికొంటూ వుండడం అతనికి ఆశ్చర్యాన్ని కల్గించింది. 'ఈ దయ్యాల కొంపని ఎవరు కొన్నారబ్బా'! అని మనస్సులోనే అనుకొన్నాడు డాక్టర్ శ్రీపతి!

శ్రీపతి డాబా పక్కగా హనుమదాలయం పూజారి శ్రీమాన్ తిరివేంగళాచార్యులవారి పెంకుటిల్లు. ఆనాడుదయం ముంగిట్లో ఎవరికో ముహూర్తం పెట్టుతూ శ్రీమాన్ ఆచార్యులవారు దారంతో చెవులకి గుంజి కట్టుకొన్న సులోచనాల్లోంచి వీధిలోకి చూశాడు! చిత్రం! తానిన్నాళ్ళు దయ్యాలకొంప అని ప్రచారంచేసిన మేడ కొత్తమేడగా మారిపోతోంది! శ్రీమాన్ ఆచార్యులవారు గోష్పాదమంత పిలకజుట్టు ముడివిప్పి ఒక్కసారిగా తెగబారెడు వెంట్రుకల్ని ఝాడించి, మళ్ళీ ఒక్క వెంట్రుకకూడా బయటికి రాకుండా ముడివేసికొన్నారు ఆశ్చర్యంతో!

డాక్టరుగారి డాబాకి మరోపక్కనవున్న చిన్నమేడ కింది వరండాలో మేర రంగయ్య సింగర్‌మిషన్ కాళ్ళతో తొక్కుతూ మిషన్ సూదిమీద దృష్టినిలిపిన్నీ ఎందుకో ఒకసారి వీధిలోకి చూడ్డం, ఆ పాడుపడ్డ మేడ రంగులు మార్చుకొని కొత్తదిగా మారి పోవడం గమనించడం, ఆశ్చర్యపడి పోవడం, మళ్ళీ తనదృష్టిని, పైకీ కిందికీ కదులుతున్న మిషన్ సూదిమీదికి తిప్పుకోవడం చేశాడు!

మేర రంగయ్య వరండామీదున్న మేడ గదిలో రాజశేఖరం కాలేజీలో బి. ఏ. చదువుతున్నాడు. ఆనాడుదయమేలేచి బ్రష్‌మీదికి తెల్లని టూత్‌పేస్ట్ వేసికొని పండ్లు తోముకొంటూ ముందుకిటికీ తెరిచి చూశాడు. ఇంకేముంది? దయ్యాలకొంప ధగధగా మెరిసిపోయే ప్రయత్నంలో వుంది!

డాక్టరు శ్రీపతి. పూజారి తిరువేంగళాచార్యులూ, మేర రంగయ్యా, స్టూడెంటు రాజశేఖరమూ ఆనాటినుంచి ఆ ఇంటి మరామత్తుల్ని శ్రద్ధగా రోజూ పరిశీలిస్తున్నారు. రోజురోజుకీ ఆ ఇల్లు శోభాయమానంగా మారుతోంది. కాని ఎన్నాళ్ళకీ ఆ ఇంట్లోకి రావాల్సిన మనుష్యులు రాక పోవడం మరి కాస్త ఆశ్చర్యాన్ని కల్గించింది వాళ్ళకి!

ఓనాడు సాయంత్రం సూర్యుడు రోజూటిలాగానే అస్తమించాడు. ఎలెక్ట్రిసిటి ఆగి పోవడంవల్ల ఇంకా లైట్లు వెలగలేదు. మేర రంగయ్య బట్టలన్నీ ఓ పెట్టెలోకి సర్దుకొని ఆ పెట్టెనీ, కుట్టుమిషన్నీ

లోపలిగదిలో సర్దుకొని బైటికు వచ్చాడు. అప్పుడతనికళ్ళు ఆ మేడమీది బాల్కనీలోకి వెళ్ళినయి! అంతే అతనిచూపు అలాగే నిలిచిపోయింది.

అదేనాడు డాక్టర్ శ్రీపతి పేషేంట్లెవరూ లేకపోవడంతో చల్లగాలి పీలుద్దామని ముందుతోట్లో విహరిస్తున్నాడు! అంతే! ఆ అనురసంధ్యలో ఆయనకళ్ళు ఆ మేడమీద బాల్కనీలో నిల్చున్న వ్యక్తిమీద నిలిచిపోయినవి!

అర్జంటుగా హనుమదాలయానికి బయలుదేరబోతున్న పూజారి తిరువేంగళాచార్యులవారు సులోచనాల్లోంచి తన చర్మచక్షువుల దృక్కుని ఆమేడమీది బాల్కనీలో నిల్చున్న వ్యక్తిమీద నిలిపేశాడు.

స్టూడెంట్ రాజశేఖరం ఆలస్యంగా అప్పుడే గూటికిచేరి ముందు కిటికీలోంచి ముందుకి చూసి, చూపులకి సార్థకత లభించినందుకు ఈలవేసి తన ఉత్సాహాన్ని ప్రదర్శించారు!

లైట్లు వెలిగినవి!

బాల్కనీలోనివ్యక్తి లోపలికి వెళ్ళిపోవడం జరిగింది.

ఎవరావ్యక్తి?!'

ఆ నలుగురి మనసుల్లోనూ ఆ రాత్రి అదేప్రశ్న పదేపదే తలఎత్తింది! డాక్టరు శ్రీపతికి చచ్చి స్వర్గానవున్న తన భార్య జ్ఞాపకం వచ్చింది!

తిరువేంగళాచార్యుల వారికి కీర్తిశేషులైన తన ముగ్గురు భార్యల్లోనూ మూడో భార్య పుత్తడిబొమ్మ ఆండాళమ్మ జ్ఞాపకానికి వచ్చింది!

మేర రంగయ్యకి చచ్చిపోయిన తన మేనగోడలు రత్తి జ్ఞాపకం వచ్చింది.

కాని స్టూడెంట్ రాజశేఖరానికి మాత్రం ఎవరూ జ్ఞాపకానికి రాలేదు! ఆ బాల్కనీలో కనబడ్డ ఆమే అతనికి ఆ రాత్రంతా జ్ఞాపకానికి వచ్చింది! ఓహ్! ఆమె తనకి ప్రియురాలవుతే! ఛీ! ఛీ! ప్రియురాలేమిటి?! ఆమె తనకి భార్యే కావాలి! భార్య అవుతే ఆమెతోపాటు ఆ మేడా దక్కుతుంది తనకు!

'ఎంత అందంగా వుంది ఆమె! ఆ మనుగారం! ఆ సౌకుమార్యం! ఆ గాంభీర్యం! నిజంగా లైట్లులేని ఆ సమయంలో ఆ మేడ మొత్తానికి దీపంలా వెలిగి పోయిందానిడ!' ఇంచుమించు ఆ నలుగురూ ఆమెని చూశాక ఆ రాత్రి ఇలాగే అనుకొన్నారు.

ఎంతో కాలం గడిచాక కాని ఆ రాత్రి తెల్లవారలేదు!

తెల్లవారగానే డాక్టర్ శ్రీపతి పెంద్రదు కల్లి బ్రష్ చేసికొని ఒక పాతగుడ్డ పేలిక తీసికొని కాంపౌండ్ బైటికి వచ్చి తన గేటుకి తగిలించుకొన్న 'డాక్టర్ శ్రీపతి. జి. సి. ఐ. ఎమ్.' అన్న బోర్డుని శుభ్రంగా తుడిచి లోపలికి వెళ్ళాడు. ఆ తర్వాత ఫుల్ సూట్‌లో రోజటి కన్నా వో అరగంట ముందుగానే వరండాలోకి వచ్చి కూర్చున్నాడు.

పూజారి తిరువేంగళాచార్యులు కూడా ఉదయమే లేచి తన ఇంటి ముందు నాలుగు మేకులు కొట్టి నిలిపిన అట్టముక్క మీద ఇదివరకే వున్న అక్షరాల్ని మళ్ళీ ఒకసారి సుద్ద ముక్కతో దిద్దాడు! 'జోస్యుల తిరువేంగళాచార్యులు. భూత ప్రేత పిశాచాల బాధ నిర్మూలించడానికి సంప్రదించండి.' ఇవీ ఆ అక్షరాలు!

మేర రంగయ్య తెల్లటి కొత్త పైజామా, గళ్ళ పుల్‌షర్టు వేసికొని తన మిషన్‌ని బాగా తుడుచుకొని కూర్చున్నాడు వరండాలో!

స్టూడెంట్ రాజశేఖరం వీళ్ళందరిలా పొద్దున్నే లేవలేక పోయినా, నిద్ర లేచాక మాత్రం అందంగా పక్క సర్దుకొని, గదిలో వున్న అందమైన కాలెండర్లని అందంగా అమర్చి కాలకృత్యాలు తీర్చుకొని చక్కా ముస్తాబై ముందుగోడకున్న కిటికీ తలుపుల్ని తెరిచాడు!

కాని వీళ్ళు నలుగురూ ఇలా తయారయి ఆ మేడమీది మగువకోసం కాపలా వేశారనే విషయం, పాపం ఆ అమాయకురాలికి తెలీదు! ఆమె ఉదయం ఎనిమిదిన్నర ప్రాంతంలో తన బాల్కనీలోకి వచ్చింది! అంతే ఎనిమిది కళ్ళల్లోంచి పదునైన చూపులు వచ్చి ఆమెని గుచ్చుకొన్నవి! ఆమె కూడా వాళ్ళందర్నీ చూసింది.

'జోస్యుల తిరువేంగళాచార్యులు ...' భలేగావుందిబోర్డు! బహుశః ఆ కూర్చున్న ఆయనే అయివుంటాడు! తెల్లని పెంద్రదు కల పిగముడి! అందులో ఓ గన్నేరు పువ్వు! బొర్రమీద విష్ణుపాదాలు! ఆ సులోచనాల్లోనుంచి ఆయన చూపులు భూతద్దంలోంచి ఎండ కిరణాల్లా తనని చురుక్కు మనిపిస్తున్నవి!'

'డాక్టరు శ్రీపతి ... ' బోర్డు నీటుగా వుంది. ఆ వరాండాలో వున్నాయనే నేమో ఆ డాక్టరు! రోల్డు గోల్డు రిమ్ కళ్ళద్దాల్లోనుంచి తననే పరికిస్తున్నాడు! నాః భయ్యా పడిలో పడ్డట్లున్నాడు! పేషెంట్లు ఎవరూ రాలేదా ఏం? అందరు డాక్టర్లలా తెల్ల వోవర్‌కోట్ వేసికోకుండా కంపెనీ మేనేజర్లా ఈయన ఫుల్‌సూట్‌లో వున్నాడేం చెప్మా! ఈయన ఇంటిముందు పూలచెట్లు బలేగా వున్నయ్యే! ఆ ఎర్రపూలమొక్క బలేగావుంది! ఏం మొక్కో అది!

పక్కన ఇతనెవరో టైలర్! బలే! కొత్త పైజామా కొత్త చొక్కా తొడుక్కొని మిషన్‌ముందు కూర్చున్నాడు! ఆయిల్ అంటదూ! ఎవడిపిచ్చి వాడి కానందం!

ఆ పైగదిలో అబ్బాయి నిన్న తనను చూడగానే కీన్‌మని ఒక్కసారి ఈలవేశాడు! తప్పక అతను కాలేజీ కొంటె కుర్రాడయి వుంటాడు!

ఇలా ఆమె ఆ నలుగుర్నీ పరీక్షిస్తుంటే ఆ నలుగురు ఆమెని పరీక్షిస్తున్నారు.

'ఈమె ఇలా తెల్లచీర కట్టుకొందేం?' ప్రశ్నించు కొన్నాడు డాక్టర్.

'ఇలా తిలకంలేకుండా వుందే ఈమె?' అనుకొన్నాడు మేర రంగయ్య.

'బొట్టుదిద్దుకోకపోవడం, తెల్లచీర కట్టుకోవడంతోనే ఆపింది ఈమె! పకేశి విధవ కాస్తనయం కాదూ!' అని ఆచార్యుల వారనుకొన్నారు.

'అచ్చు చుట్టరికాల్లో జయంతిలా వుంది. ఓహ్! ఏంబ్యూటీ' అనుకొన్నాడు రాజశేఖరమ్.

ఆమేడముందు కాంపౌండ్‌లో తిరుగుతున్న నౌకర్ని పిలిచి

'విహారంలేదా నాయనా!' అని అడిగాడు.

'మాకు దొరలేదు గిరాలేదు పోవయ్యా బాపనయ్యా!' అని కసురుకొన్నాడు వాడు.

ఆచార్యులు ఆ ఇంటి నౌఖరుతో మాట్లాడడం మేడమీది భామతోపాటు వీధిలోని తక్కిన ముగ్గురున్నూ గమనించారు.

కథ అడ్డంతిరిగింది

'ఆ భామ నౌకరుతో ఏం మాట్లాడేడు ఈ ఆచార్యులు' అని ఆ ముగ్గురుమూ మనసుల్లో మథనపడిపోయారు.

ఆ సాయంత్రం డాక్టర్ శ్రీపతి ఆచార్యులవారిని పిలిపించి, ఒక విహారా కిళ్ళీ తెప్పించి యిచ్చి అవి యివీ మాట్లాడి చివరకు అసలు విషయం అడిగాడు మెల్లగా... తనకేవీ పట్టనట్టు!

డాక్టర్ అసలు విషయం అడగ్గానే ఆచార్యులు టకీమని సమాధానం చెప్పాడు.

'ఆమెకంటీ! ఆమెకి మొగుడూలేడూ గిగుడూలేడు. మొన్న వైధవ్యమండీ పాపం! అందులోనూ రాత్రల్లా ఆ దయ్యాల కొంపలో ఒక్కత్తే పడుకొందా; దాన్తో ఏదో పిశాచం ఆవహించిందట! నా ఇంటి ముందరి బోర్డు చూసిందేమో! అందుకని నాకోసం కబురు పంపిస్తే వెళ్ళాను!'

'మరి ఇంట్లోకి వెళ్ళలేదుకదండీ!'

'పోతే వీధరుగంతా గమనిస్తూనే కూర్చున్నారా' తాను తప్ప మరెవ్వరూ ఆ భామని చూడ్డంలేదనుకొన్న ఆచార్యులవారికి నిరుత్సాహం కమ్మి డాక్టరుని అలా అడిగారు.

తన ప్రశ్నలోని అంతరార్థం ఇంకా స్పష్టంగా అర్థం కాకుండా ఉండగలందులకు డాక్టరు విషయం మార్చి మాట్లాడి అయన్ని పంపించాడు. మొత్తానికి ఆ సాయంకాలంకల్లా ఆచార్యుల వారి వల్ల మేడమీది భామనిగురించి డాక్టరుగారు విన్నవే మేర రంగయ్య, స్టూడెంట్ రాజశేఖరమూ విన్నారు. ఆచార్యుల అదృష్టానికి ఈర్ష్యపడ్డారుకూడా! మర్నాడుదయం ఆమె షికార్‌కి బయలుదేరింది. ఆమె తనగేటుదాటి వీధిదాటి డాక్టరుగారి గేటుముందర కాస్సేపు ఆగింది. డాక్టరుగారు ఏదోపనివున్నట్లుగా తన గేటుదగ్గరకు వచ్చారు! వాళ్ళిద్దరి సామీప్యం తక్కిన ముగ్గురికీ అనుమానాన్ని కల్గించింది.

ఆమెకదలి ముందుకి వెళ్ళిపోయింది!

ఆమె అలా వెళ్ళిందోలేదో ఆచార్యులిలా వచ్చాడు పిలకజుట్టులోని కుసుమాన్ని సర్దుకొంటూ!

'డాక్టరుగారూ! ఏమిటండీ మాట్లాడుతున్నారు ఆ భామతో?' తన కుతూహలాన్ని దాచుకోందామని విఫల ప్రయత్నం చేస్తూ అడిగాడు.

'ఆఁ! ఏముంది! డాక్టరూ పేషెంటూ సంబంధం! ఆమె రోజారోజుకీ తెల్లబడుతోందట! నీరసంగాకూడా వుంటోందట! ఇదే విషయానికిగాను ఆమె కన్సల్టుచేస్తే ఐదురూపాయలు తీసుకొని 'బి విటమిన్ డెఫిషియన్సీ' అని చెప్పి కాస్త రోజూ సూర్యుడి వెల్తురిలో షికార్ కొట్టినస్తే మంచిదనీ, జబ్బుఉండదనీ చెప్పాను!' నిర్లిప్తంగా అన్నాడు శ్రీపతి!

ఈ మాటలు విన్న ఆచార్యులకీ, ఆచార్యులద్వారా విన్న మేర రంగయ్యకీ, స్టూడెంట్ రాజశేఖరానికీ గుండెల్లో గుచ్చినట్లయింది.

ఆ మర్నాడుదయం ఆమె షికార్‌కెళ్తూ టెయిలర్ వరండాముందు ఆగింది! తక్కిన ముగ్గురికీ ఆమె టెయిలర్‌తో ఏదో మాట్లాడ్డం కన్పించింది!

'ఆమె నీతో ఏం మాట్లాడింది?' అని పైనవున్న రాజశేఖరమూ, దూరాన వున్న ఆచార్యులు రంగయ్యని సమీపించి అడిగారు.

గిలగిలా గింజుకున్నా మేర రంగయ్య వాళ్ళకి జరిగింది చెప్పలేదు!

ఆనాడు ఆదివారం! రాజశేఖరం కాలేజీకి వెళ్ళనవసరంలేదు. మేర రంగయ్య మీద భరించరాని అనుమానం మొదలైంది వాళ్ళకి! ఇది ఇట్లా ఉండగా మేరరంగయ్య జేబూ గుడ్డలో కత్తెరా, టేపూ పెట్టుకొని అవి కనబడకుండా వాటిమీద నాలుగు బత్తాయిలూ పెట్టి కట్టుకొని ఆ భామ మేడలోకి వెళ్ళాడు.

'ఈ రంగిగాడెంత అదృష్టవంతుడు!' అనుకొన్నారందరూ!

ఆచార్యులు వాణ్ణి రాగానే నిలేసి అడిగాడు జరిగిందేమిటో చెప్పమని!

'నేనామె బ్లౌజు బాగా లేదన్నాను. మరయితే ఏం చెయ్యాలి? అని ఆమె అడిగింది. మెషర్‌మెంట్స్ సరిగ్గా తీయించుకొని నీ కట్ జాకెట్టు వేసికొంటే వెలిగిపోతారని చెప్పాను!'

'ఆ తర్వాత ఏమయింది?'

'ఏమయిందేమిటయ్యా ఆచార్యులూ! టేప్ తీసికొని ఆమె బ్లౌజుకి మెషర్

మెంట్స్ తీసికొన్నాను. ఇంకే చూడు ఎలా ఉడతానో ఆ బ్లాజావి! నా సామి రంగా!' అన్నాడు ఉత్సాహంగా మేర రంగయ్య. పైనుంచి రాజశేఖరం ఒదంతా వింటూ పండ్లు పటపటా కొరుకుతున్నాడు!

మేడ మీది భామ రాజశేఖరం పండ్లు కొరుక్కోవడం గమనించి నవ్వుకొంది. నిజానికి ఆమె ఈ నలుగురినీ గమనిస్తూనే వుంది. మేర రంగయ్య వంది వర్ధనం వీదులోకి బత్తాయిల్ని జార్చేసి లోపలికి వచ్చిన విషయమూ గమనించిందామె! అట్లాగే రోజా ఆచార్యులు తక్కిన ముగ్గుర్నీ కలుసుకొని వింతగా ప్రవర్తించడమూ, ఆ నాడు తన నౌకరిని 'మీ దొర లేరా' అని ప్రశ్నించడమూ కూడా గమనించింది!

ఆ నాడు సాయంకాలం వీధిలో రాజశేఖరంతో తన నౌకరేదో మాట్లాడుతూ వుండడం వాడికి అతనేదో సిగరెట్టు ఇవ్వడమూ కూడా ఆమె గమనించింది!

ఆమెతో పాటూ అందరూ ఆ విషయాన్ని గమనించారు కూడా!

ఆచార్యులు రాజశేఖరాన్ని అడిగాడు 'ఏమిటీ సంగతి' అని.

'ఆ, ఏం లేదు! రేపుదయం నన్నొకసారి రమ్మని కబురంపించింది ఆమె!' అన్నాడు నిర్లిప్తంగా.

ఆ విషయం విన్నాక విన్నగాక మొన్న పుట్టిన ఆకుర్రాడి అదృష్టం తలుచుకొని అందరికీ తగని అసూయ కలిగింది.

మర్నాడు రానేవచ్చింది!

ఆమె షికారుకి వెళ్ళొచ్చింది!

రాజశేఖరం గేటు తోసికొని లోపలికి వెళ్ళాడు! అందరూ కుతూహలంగా చూస్తున్నారటునైపే!

'ఎప్పుడొస్తాడో రాజశేఖరం?'

ఎంతసేపు చూసినా అతను రాలేదు!

చివరకి ఓ ఘంట అయ్యాక అతను బైటకువచ్చాడు!

కుతూహలం ఆపుకోలేక డాక్టరు కూడా బైటకువచ్చాడు!

మేడమీదినుంచి అదంతా భామ చూస్తూనేవుంది!

జోస్యుల తిరువెంగళాచార్యులూ, మేర రంగయ్యా భామ కొంపొందుముందరే రాజశేఖరాన్ని పీకుతున్నారు లోలోపల ఏం జరిగిందో చెప్పమని!

అతనేం చెప్తాడోనని చెవులు రిక్కించుకొని సిద్ధంగావున్నాడు డాక్టర్ శ్రీపతి!

కాని ఆ కుర్రాడేమీ మాట్లాడలేదు! చివరకి ఆఁ ఊఁ అనికూడా అనలేదు పైనుంచి భామ అదంతా చూస్తూ



తృప్తిగా నవ్వుకొంది!

'మేం ఇలాగే దాచుకొన్నామా?' నిష్ఠూరంగా అడిగాడు ముసలి ఆచార్యులు పదుచు శేఖరాన్ని.

'నన్నెంత పెక్కుతిన్నావు అనాడు? నే నావాడు చెప్పకపోతే గుచ్చిగుచ్చి అడిగి చెప్పించుకోలేదూ నువ్వు' అన్నాడు మేర రంగయ్య అక్కసుతో.

రాజశేఖరం మౌనంగావున్న డాక్టర్ శ్రీపతివైపు చూశాడు! చెప్పనా అన్నట్లు!

అప్పుడే ఒక నల్లకారు వీళ్ళందరికీ వార్నింగ్ — గా హారన్ మోగిస్తూ ఆ కాంపౌండ్‌లోకి వెళ్ళింది! వశ్యం

కథ అడ్డంతిరిగింది

రంగు ఫుల్ సూట్‌లోవున్న ఒక యువకుడు కారుదిగి మేడలోకివెళ్ళి కాస్సేపటికి బాల్కనీలో ఆమెపక్క నిలబడ్డాడు.

'అదిగో చూస్తున్నారా? అత నామె భర్త. ఆయన పెద్ద సర్జన్ హైద్రాబాద్‌లో! కావాలనే అప్పు డప్పుడు విశ్రాంతి తీసుకోవడం కోసం ఈ వూర్లో ఈ మేడ కొన్నారు. అంతే తప్ప ఆచార్యుం వారు మనకి చెప్పినట్లుగా ఆమె విధవా కాదు! ఆమెని ఏ దయ్యమూ పట్టలేదు! డాక్టరుగారు చెప్పినట్లు ఆమెకి ఏజబ్బూ లేదు! అతనామె ఆ యువ తో కనీసం మాట్లాడమన్నా మాట్లాడలేదు! ఈ మేర రంగయ్య చెప్పినట్లు ఆమె ఇంట్లో అతనామె మెషర్‌మెంట్సు తీసికోలేదు! అతను తీసికొన్న మెషర్‌మెంట్స్ ఆమె ఇంట్లోని సోఫాలవి!

'మరైతే నువ్వెందు కెళ్ళావు?' కసిగా అడిగాడు రంగయ్య.

'అవును! నేనూ మీ వతనే వెళ్ళాను! పెళ్ళాలు చచ్చిన మీ రంతా ఆమెని అంగడిలో మిఠాయిలా చూశారు! ఎగబడి తిందామనుకొన్నారు! కాని మీకు నిజానికి అంత సాహసంలేదు! దాన్తో మీ బుద్ధుల్లోని నీచమైన ఊహల్ని ఇలా ప్రచారం చేసికొని తృప్తిపడ్డారు. నేనామె నిజంగానే విధవ అనుకొని ఆమెని పెళ్ళి చేసుకోవాలని తెలియజేయడానికి వెళ్ళాను.'

'ఆమె నవ్వుతూ తాను విధవని కానని, తెల్లచీరా సింధూరం పెట్టుకోక పోవడం కేవలం తనకునచ్చిన అలవాట్లని చెప్పింది!'

'ఆమె నిజంగా గొప్పది! మీరు తుచ్ఛమైన మనుష్యులు!'

ఇలా ఆ కుర్రాడిచేత మాటలు పడిచేసే దేమిలేక వాళ్ళందరిన వాళ్ళుపోయారు.

'ఈ కుర్రాడెవ్వడో గొప్ప వాడి లా వున్నాడే' అన్నాడు బాల్కనీలోని భామతో ఆమె భర్త.

దానికామె పక్కున నవ్వింది.

'ఏమిటలా నవ్వుతావు?' అన్నాడాయన.

'అతను నన్ను ఇంట్లో పోర్షన్ ఏదైనా వుంటే అద్దెకివ్వమని అడిగాడు.'

'మరినువ్వేం చెప్పావు?'

'ఆ ఆచార్యులూ, డాక్టరూ, దర్జీ రోజూ తననిచూసి ఏం మాట్లాడు కొంటు న్నారో చెప్తే పోర్షన్ ఇస్తానన్నాను. వెంటనే అతను వాళ్ళనుకొన్నవి అన్నవి అన్నీ చెప్పేశాడు!'

'నేను మనసంగతంతా చెప్పి మీరిప్పుడే కార్లో వస్తున్నసంగతి చెప్పేశాను!'

ఆ మాటల్ని వినిఅతనుపెద్ద గా నవ్వాడు!

అందర్నీ దుఃఖసాగరంలో ముంచినా రాజశేఖరానికి మాత్రం సంతృప్తి కలగలేదు! ఆ మేడపైది బాల్కనీలో ఆ సూట్‌లోని రోగ్, బహుశః తననిచూసే నవ్వు తుంటాడు:

— డామిట్ కథ అడ్డం తిరిగింది!

డా॥ ఎం. ఎస్. కృష్ణన్



'జియాలజీ' లేక భూగర్భ శాస్త్రం, 'జియోఫిసిక్స్' లేక భూగర్భభౌతికశాస్త్రం— వీటి అభివృద్ధికి అపార కృషి చేసిన శాస్త్రవేత్త డా. ఎం. ఎస్. కృష్ణన్. ఈయనే భారత దేశం 'జియోలాజికల్ సర్వే'కి డయిరెక్టర్‌గా నియమితుడయిన మొట్టమొదటి భారతీయుడు. 1949 దాకా డయిరెక్టర్లంతా ఆంగ్లేయులే ఉండేవారు.

1963 లో డా. కృష్ణన్ జన్మదినోత్సవ సందర్భంగా 'ఇండయన్ జియోఫిసికల్ యూనియన్' వారు ఒక అభినందన గ్రంధాన్ని వెలువరించారు. అందులో సగం రచనలు విదేశ శాస్త్రజ్ఞులవే. దీనిని బట్టి డా. కృష్ణన్‌కి ప్రపంచం అంతటా ఎంత పేరుందో తెలుసుకోవచ్చు.

ఎం. ఎస్. కృష్ణన్ 1898 లో తంజావూరు జిల్లాలోని మహారాజపురంలో జన్మించారు. మదరాసు ప్రెసిడెన్సీ కాలేజీలో, ఎం. ఏ. తీసుకుని లండన్ ఇంపీరియల్ కాలేజి ఆఫ్ సయిన్స్‌లో పి. హెచ్.డి. తీసుకున్నారు. వారి పి. హెచ్. డి. డిగ్రి గుజరాత్‌లోని కథియవాడ్‌లోని శిలలకి సంబంధించిన పరిశోధనకి ఇచ్చారు. ఆతర్వాత ఆయన ఎన్నో రకాల పరిశోధనలు జరిపారు. కొన్ని ఆర్థికంగా ప్రాముఖ్యత కలవి, మరి కొన్ని, వైజ్ఞానికంగా ముఖ్యమయినవి.

1924 లో జియాలజిస్టుగా చేరిన డా. కృష్ణన్ 1949 లో 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' డయిరెక్టరు అయ్యారు. 1955 లో భారతప్రభుత్వం సహజ సంపదలు—శాస్త్ర పరిశోధన మంత్రిత్వం శాఖ సంయుక్త కార్యదర్శి అయ్యారు. 1959 లో ధన్‌బాద్‌లోని 'ఇండియన్ స్కూల్ ఆఫ్ మయిన్స్ ఎండ్ అప్లయిడ్ జియాలజీ'కి డయిరక్టరు అయ్యారు. ఇంకా ఎన్నో పెద్ద పదవులని అలంకరించారు.

డా. కృష్ణన్ ఎన్నో రచనలు చేశారు. 1943 లో వెలువడిన ఆయన గ్రంథం 'జియాలజీ ఆఫ్ ఇండియా ఎండ్ బర్మా' నేటికీ అన్నిదేశాలలోనూ ప్రామాణిక గ్రంథంగా పరిగణింపబడుతోంది. రష్యన్, హిందీ భాషలలోకి తర్జుమా అయింది.

డా. కృష్ణన్‌కి లభించిన అంతర్జాతీయ సన్మానాలు అసంఖ్యాకమయినవి. ఆయన మాత్రం చాలా నిరాడంబరంగా ఉంటారు. ఉదార స్వభావం కలవారు. ఎందరో విద్యార్థులకి ఎన్నో విధాల వ్యక్తిగతంగా సహాయపడ్డారు. తన సహాయం అజ్ఞాతంగా ఉంచడం ఆయనకి అలవాటు.

—డా. ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి

వారఫలం

8-11-1968 శుక్రవారం మొదలు
14-11-1968 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలనువింటారు.

వృషభం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయి లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగాఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడంతగదు. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల: వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంమధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుప గలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

మకరం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాటివారితో మాట పట్టింపులు గతగవు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.


కుంభం: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలతో ముమ్ముందుకూడా ఉపయోగంఉంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీనం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులు సహాయం చేస్తారు.

—మహేష్



ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

జె. వి. ఎల్, బరంపురం

పత్రికకు కథ పంపించాలంటే ఏం చేయాలి?

కథ రాసి, కవరులో పెట్టి కవరుపై పత్రిక కార్యాలయం వారి చిరునామా రాసి పోస్టుతో వేయాలి. కవరు బరువు తూచడం మంచిది. లేకుంటే స్టాంపుల తగరారు వస్తుంది. కవరు బరువు పోస్టాఫీసులో తూపించవచ్చు.

పి. వి. ఎస్. ఆర్, విశాఖపట్నం

నేను మెట్రిక్ చదువుతున్నాను. ఇప్పటికి మూడుసార్లు తప్పింది. ఏం చెయ్యడం? చదివింది అప్పటికి వస్తుంది. చూడకుండా వ్రాయకలను. కాని పరీక్షలోమాత్రం జ్ఞాపకం రావడం లేదు. ఏం చేయమంటారు?

గైడు పుస్తకాలు బట్టీయంవేస్తే వచ్చే చిక్కు అది. పాఠాలు అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి. అప్పుడు అడిగిన ప్రశ్న యేదైన ఆ పాఠం అంతా అర్థమై ఉంటుంది కనుక సమాధానం వ్రాయ కల్గతారు.

ఎస్. బి. ఎస్. కె. అనంతపురం

ఎన్ని రచనలుచేస్తే కవి అవుతాడు?

తులమా? మణుగా!

కె. ఎల్, భీమవరం

ఎలా రాయాలి కవిత్వం?

అల్పాక్షరముల ననల్పార్థ రచన—కల్పించడమే కవికి నేర్పు అన్నాడు సోముడు. పిడుగు రాళ్లవంటి సమాసభూయిష్ట పద్యగద్య రచన కూడా కవిత్వమే అంటున్నారు. అంటే—చదివే వాళ్ళ అభిరుచి నిర్ణయిస్తుంది కవితని!

గుప్తశ్రీ, రాజపేట

సర్వానర్థం స్త్రీ మూలం అన్న నా అభిప్రాయంతో ఎంతవరకు ఏకీభవిస్తారు?

నేను ఏకీభవించడానికేం గాని తస్మాత్ జాగ్రత అని పెద్ద దాన్ని కనుక చెప్తున్నాను గుప్తశ్రీ గారూ, వారి జోలికి పోకండి.

టి. వి. ఎల్, అనంతపూరు

సూర్యుడంటే సరోజాలకు, చంద్రుడంటే చకోరాలకు, ప్రాణులంటే ప్రాణాలకు ఎంత ప్రీతో స్నేహితులంటే నాకు అంత ప్రీతి. కాని కొంతమంది స్నేహితులు నాతో సహకరిస్తున్నట్లు స్నేహంగాఉంటూ తెరవెనుక నన్ను విమర్శిస్తూ ఉంటారు ఎందుకని?

స్నేహితులు మాట్లాడే ప్రాణులు కదండీ, అది మరిచిపోతే ఎలాగ?

ఎస్. సి. హెచ్. ఆర్, విశాఖపట్నం

కాఫీ టీలను సేవించడంద్వారా మనం ఏ విధముగానైనా ఆరోగ్యమును పోగొట్టుకుంటున్నామా? మీ సలహా ననుసరించి కాఫీ టీలను మానివేయాలని ఉంది.

నిజానికి కాఫీ టీలలో చాలా ఘాటైనవి విషాలు తక్కువ పాళ్లలో ఉన్నాయంటారు, శాస్త్రజ్ఞులు. కాని ఇలాఒకటీ అరా చెప్పిన మానేయడం—వాటిలోని అనారోగ్యాన్ని కల్గించే విషాలకు భయపడి, కాదు. వాటితో విరక్తి కల్గి మానగలగాలి అయినా కాఫీ టీల్లాంటి చిన్న దురలవాట్లకి భయపడక్కరలేదు.

ఎస్. ఆర్. ఎస్. మద్రాసు

మీరు కార్యాలయంలో మా ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారుకదా! మరి ఇంట్లో మీ పిల్లలని ఎవరు చూసుకుంటారు?

నేను ఇంట్లో కూర్చునే సమాధానాలు యిస్తూ ఉంటాను. ఇక పిల్లల్ని చూసుకోవలసి వచ్చినా—వాళ్లే నన్ను చూసుకుంటారు—నా చంటి దానికి నిన్ననే ఎనిమిదేళ్లు వచ్చాయి.

మతి మరుపుకు ముఖ్యకారణం ఏమిటి?

ఆయా విషయాలపై అంత 'కాంసెంట్రేషను' లేకపోవడం. అంటే ఆయా విషయాలపై అంత శ్రద్ధ ఉండకపోవడం.

అత్తలేని కోడలుత్తమురాలే నంటారా?


చెప్పలేం—ఆమె గారికి కోడలు వచ్చేక గాని ఆ సంగతి తెలియదు.

మీకు హెడ్‌వెయిట్ లేదని బాగా తెలుసుకున్నాను.

థ్యాంక్యూ.

మీ వయస్సు అడిగితే చెప్పరు. కనీసం మీ జీతం చెప్పకలరా?

ఆడదాని వయసూ మగవాడి జీతం అన్నారు. పని చేసే ఆడవారైతే అవి రెండూ కూడా అడక్కూడదు బ్రదర్!



వంటలు:

రాగి సంకటి లేక రాగి ముద్ద

కుంపటిమీదో, పొయ్యిమీదో ఓ గిన్నెలో నీళ్ళు పెట్టాలి. ఓ గ్లాసు పిండికి పాతదైతే 1½ నుంచి 1¾ గ్లాసుల నీళ్లదాకా పడతాయి. రాగులు కొత్తవైతే నీరు తక్కువ పడుతుంది. ఆ నీళ్లలో కొంచెం ఉప్పు వెయ్యాలి. నీళ్లు తెర్లుతుండగా గ్లాసుడు పిండి తీసుకుని నెమ్మదిగా అందులో వెయ్యాలి. గూడులాగా పడేటు చూస్తే ఉండ కట్టదు. వెంటనే కలిపెయ్యకూడదు. పిండివేసి మూతపెట్టేయాలి. నీరు పొంగుతూ రాగిపిండిని కప్పేస్తుంది. పిండి అంతా ఓ ముద్దలా కన్పిస్తుంది. అప్పుడు పైనీదంతా వేరే గిన్నెలోకి వంపుకుని ఆ ముద్దలా ఉన్న రాగి పిండిని గరిట కాడతో కాని, తెడ్డుతోగాని ఆగకుండా గబగబా కలియబెట్టాలి. రాగి ముద్ద బాగా తయారయ్యేదీ ఉండలు కట్టేదీ తేలేదీ కలియబెట్టటంతోనే. బలంకొద్దీ కలిసిపోయేలాగ కలియబెట్టి ఈ వేరే గిన్నెలోకి వంపుకున్న నీరు కూడా పోసి మరో మారు కలియబెట్టి తిరిగి కుంపటిమీదపెట్టి మూతెయ్యాలి. ముద్ద గట్టి పడ్డాక తీసి ఓ నిమిషం ఉమ్మగిల్లనిచ్చి తడిచేత్తో ఆ వేడి రాగి సంకటినే నారింజకాయలంత ఉండలుగా చేసి ఉంచుకోవాలి. అన్నం తినేముందు ఒక్కొక్క ముద్ద వేసుకుని నెయ్యి వేసుకుని ఏ పులుసో, ముఖ్యంగా దీని జత మజ్జిగ పులుసులెండి— చివరకి ఆవగాయ నల్చుకుంటూ తింటే చాలా బాగుంటుంది. దీన్ని తినటానికీ ఓ టెక్నిక్ ఉందిలెండి. ఉసిరికాయంత ఉండని పులుసులో దొర్లించి దాంతోపాటు నోట్లోకి పోనివ్వాలి. పులుసూ ముద్దా అన్నంలా కలుపుకుంటే మజాలేదు.


త్వరగా అరగాలంటే బియ్యంలో నూకలు ఎసట్లో పోసి అవి ముప్పాతిక ఉడికాక రాగిపిండి పోసి కలియబెట్టి ముద్దచేయాలి. తినటంమాత్రం పైచెప్పినట్లే.

రాగి హల్వా

రాగులు నానబెట్టి, రుబ్బి, పాలు తీయాలి. రాగులతో సమానంగా చక్కెర కొలిచి ఈ రాగి పాలతో కలిపి కుంపటి మీద పెట్టి అడుగంటకుండా గరిటెతో కలపాలి. గట్టి పడేటప్పుడు నెయ్యి వెయ్యాలి. ఏలకుపొడి, జీడిపప్పు, కిస్‌మిస్, కుంకం పువ్వు, పచ్చ కర్పూరం— అంతా గోధుమ హల్వా మాదిరిగానే చేయాలి.

బియ్యం తక్కువగా దొరికే ఈ రోజుల్లో పై వాటిల్లో తాహతునిబట్టీ, మనకున్న పదార్థాన్నిబట్టీ ఎవరికి తోచినవి వారు ప్రయత్నించి చేసుకుని ఆ లోపాన్ని సరిపెట్టుకో వచ్చునేమోనని నా ఆశ. ఇంతకీ మొదట్లో నా కున్నట్లే రాగులంటే ఏమిటని మీకూ అనుమాన మొస్తోందా— అవాల్లో, త్వరగా, పైన పొట్టు తో కూడి ఉండే ధాన్యం.

—సాధు హైమవతి



కారు గలవారి కొక చిన్న ప్రశ్న— మిమ్మల్నేం లిఫ్ట్‌కోసం అడగటంలేదు లెండి, భయపడకండి—

మీ కారులో మీరు ఎంత ఎక్కువ దూరం వెళ్ళగలరూ?—అని అడుగుతున్నా. ఎందుకని అంతలా ఆలోచిస్తారూ?—

ప్రపంచంలోకెల్లా సుదీర్ఘమయిన కారు ప్రయాణాన్ని గురించిన విశేషాలు చెబుతా, వింటారా?—

ఇదెప్పుడు జరిగింది? — జూన్ 1907 లో.

ఎక్కడ?—పెకింగ్, ప్యారిస్ నగరాల మధ్యని.

ఆ కారు హార్స్ పవరెంత?— 35/45 హెచ్. పి.

తయారు చేసిందెవరు? — ఇటలా కంపెనీ.

ప్రయాణించిన దూరమెంత?— 1600 కిలోమీటర్లు.

ఎవరు నిర్వహించారు? — ఒకరు కాదు, ఇద్దరూ కాదు, ముఖ్యంగా ముగ్గురు;

ప్రిన్స్ సిపియన్ బోర్గీస్
ఎటోర్ గైజర్డి
లిగీ బార్జిని.

సాహసంతో కూడిన ఈ కార్యక్రమం తమ దేశంలోనించి జరగటానికి ససేమిరా వీల్లేదంది, చైనా. ఇటలీ, ఫ్రాన్సు, రష్యా రాజ్యాలు కంకణం కట్టుకుని ఈ అడ్డంకిని అంగీకారంగా మార్చాయి.

1907 సంవత్సరం, జూన్ నెల:

పెకింగ్ పొలిమేరని ప్రారంభమయింది, ఈ సాహస యాత్ర. కొండలు—కోనలు—పర్వత పంక్తులు—ఎడారి దారులు—నిమ్నోన్నతాలు. పైన మిటమిట లాడే ఎండ, వెంట్రుక వాసిలో ప్రాణాపాయం తప్పిన ప్రమాద పరిస్థితులు. గోబీ ఎడారి ప్రాంతాన్ని గురించి లిగీబార్జిని 'మృత్యుప్రాంతం' అన్నాడంటే ఆశ్చర్యంలేదు.

అదే 1907 వ—సంవత్సరం. ఆగస్టు—పది.

పారిస్ నగరంలో ఫ్రెంచి వార్తాపత్రిక 'లిమార్టిన్' కార్యాలయంవద్ద ఆగింది, ఆ మోటార్ కారు.

ఈ సాహసయుత కార్యక్రమానికి మదుపుపెట్టినది 'లిమార్టిన్.'

ఈ మధ్యనే ఈ జైత్రయాత్ర అరవయ్యో వార్షికోత్సవం చేసుకుంది.

మూలం: వి. సు.

అనువాదం: శివకుమారి

సీరియల్



ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

సుజాత పుట్టగానే సూర్యం భార్య అన్నారు పెద్దవాళ్లు. సుజాతకి సూర్యంపై ఆపేక్షలేదు. సూర్యానికి చదువు అబ్బకపోవడమూ, అతని ప్రవర్తనా సుజాత తల్లిదండ్రుల మనస్సును కూడా మార్చివేసింది. సుజాత అన్నపూర్ణా శరణాలయంలో సేవికగా చేరింది. ఆకంపెనీ యజమాని నీలకంఠం. అతని కొడుకు శ్రీధర్. శ్రీధర్‌కి సుజాతపై అమితమైన ప్రేమ. సుజాత శ్రీధర్‌ల వివాహానికి మొదట్లో నీలకంఠం అంగీకరించక పోయినా తర్వాత సంతోషంగా ఆ తంతు జరిపించేశాడు. రాజారావు శ్రీధర్ మిత్రుడు. అతన్ని చూసినప్పుడు సుజాత చాలా భయపడింది. ఒకప్పుడు రాజారావు వల సుజాతకి చాలా అన్యాయం జరిగింది. ఆ సమయంలో వచ్చి కాపాడుకుంది కూడా రంగనాథంగారు ప్రమాదంలో మరణించారు. శరణాలయంలో ఉన్న పాపని అప్పుడప్పుడు వెళ్ళి చూసి వస్తూంటుంది సుజాత. విర్లిప్తత గూడుకట్టుకున్న ఆమె హృదయంలో శ్రీధర్ వ్యక్తిత్వం స్పందనని కల్గిస్తోంది.

13

ఈ యుక్త వయస్సులో వున్న కన్యలు భర్తగా లభించాలని కోరుకునే గుణరూప సంపదలు కలిగిన పురుషుడు తను కావాలని మనసు పడుతున్నాడు.

'నీకేం తక్కువ, నీకు అర్హత లేక పోవటం ఏమిటి సుజా.' అంటాడతను అనునయంగా.

'నిజమే, నాకేం తక్కువ లేదు అని గర్వంగా వెన్ను విరుచుకుని చెప్ప గలిగేది కొన్నాళ్ల క్రిందటే అయితే—కాని ఇవాళ, సర్వస్వం కోల్పోయిన తను ఏమని సమాధానం చెప్తుంది.' సుజాతలో అణువణువూ కన్నీళ్ల కార్చి కార్చి అలిసిపోయేని.

'జరిగిన పొరపాటుకి నీ బాధ్యత ఏమీ లేదు—అదంతా ఒక పీడ కలలా మరిచి పో. పాపని మరిచి పో—నిన్ను ఆరాధించే వ్యక్తికి భార్యగా, ఓ యింటి ఇల్లాలిగా, పిల్లల తల్లిగా చల్లగా సంసారం చేసుకో—' అంటూ అంతరాంతరాలలో నుంచి వినవచ్చే సన్నని వెలుగు తనని వుండి వుండి ప్రలోభ పెడుతూ వుంటే, తన కళ్ల ఎదుట కనిపిస్తున్నట్లే వున్న భూలోక స్వర్గంలో సంతోషంగా అడుగు పెట్టటమూ లేక దానిని కాల దన్నుకోవటమూ నిర్ణయించుకోలేక మనసు కొట్టుకు పోయేది— కాని చివరికి ప్రలోభమే గెలిచింది. అంతరాత్మ మీద ఆశే విజయం ప్రకటించ గలిగింది — అయితే అదంతా తాత్కాలికమే అని, గతం మరిచి నిశ్చింతగా వుండగలననుకున్న ఆమె వూహ కేవలం భ్రాంతి మాత్రమే అని తేలి పోయింది. ఆశ, ప్రలోభం విజృంభించి నప్పుడు నోరు మూసుకుని అణిగిపడి వున్నట్లున్న అంతరాత్మ ఉండి ఉండి మేలుకొని గొణగటం ప్రారంభించింది — జరిగిన దానికి ఆమె పశ్చాత్తాప పడని రోజు లేదు. పాపని గుర్తు తెచ్చుకోని క్షణం లేదు — చివరికి మరి నిలవలేక ఆవాళ పాపని చూసి వస్తూంటే శ్రీధర్ కంటపడనే పడింది.

'ఎక్కడికి వెళ్లావు.' అని అతను అతి సామాన్యంగా అడిగిన ప్రశ్నకే సమాధానం చెప్పటానికి ఆమె గుండె ఆగిపోతుందేమో నన్నంత భయం వేసింది—అదివరకెప్పుడో చెప్పిన అబద్ధం ఇంక ఇప్పుడు అతకదు— తను కల్పించిన ఆ స్నేహితురాలి వియింక ఈ వూరు రానివ్వకొండా నే ఏదో చేసేయాలి—అప్పుడు అదృష్టవశాత్తు ప్రమీలావాళ్ల కొత్తయింటి సంగతి గుర్తు రావటంతో ఆ పేరు చెప్పి తప్పించుకో గలిగింది—తరువాత అది బయట పడిపో కుండా వుండటానికని ఓసారి వెళ్ళి వాళ్ళని చూసి వచ్చింది—కాని—ఎన్నాళ్ళిలా ఇలా అబద్ధాలమధ్య బ్రతకటం—ఎన్నాళ్ళు తన రహస్యం దాచకలదు తను — అయినా రహస్యం దాచగలిగినంత మాత్రానా తను సంతోషంగా ప్రశాంతంగా వుండగలదా—'

వెనకనుంచి వచ్చిన శ్రీధర్ రెండు చేతులూ ఆమె భుజాలమీదవేసి, 'ఏమిటి, ఆలోచిస్తున్నావు?' అన్నాడు ఆమె చెక్కిలికి చెంపని ఆనించుకుంటూ. సుజాత తడబడుతూ కళ్ళు తుడిచేసుకోబోయింది.

'ఇదన్నమాట నువ్వు తీరికగా చేస్తున్న పని—ఇలా అయితే ఎలా—నా అనురాగంలో ఆదరణలో నువ్వు అన్నీ మరిచిపోయి ఎంతో సంతోషంగా వుండేలా చెయ్యాలనుకున్నాను —నువ్వు రోజు రోజుకి కృంగిపోతున్నావే కాని—ఆ విచారాన్ని మరిచిపోయే ప్రయత్నం కూడ చెయ్యటంలేదు—నేను మాత్రం అమ్మని పోగొట్టుకున్న దురదృష్టవంతుడిని కామా...' తనవేపుకి తిప్పుకుని ఆమె కొంగుతో చెంపలు ఒత్తుతూ అన్నాడు. అతని గొంతులో ఆర్ద్రత, కళ్లల్లో ఆప్యాయత చూస్తూంటే సుజాతకి ఇంకా దుఃఖం పుబికి వచ్చింది.

'ఇంతటి అమాయకుడుని నేను మోసం చేస్తున్నాను—నాకే దానికి అసలు కారణం తెలిస్తే...'

ఆ పైన వూహించటానికి కూడ ఆమెకి ధైర్యం లేకపోయింది.

'ఏమిటలా చూస్తున్నావు—ఏదో చెప్ప బోయి మానేశావేం...'

'ఏం లేదు.' అంటూ బాత్‌రూమ్‌వేపు

వెళ్తాంటే—

'చెప్పటం మరిచిపోయాను—మధ్యాహ్నం జగన్నాథంగారు కనిపించారు—నిన్నుగురించి అడిగారు—రండి ఎప్పుడైనా — మేమూ వస్తాం అని చెప్పాను—ఇవాళ వెళ్దామా — వాళ్లతో కాసేపు సరదాగా కబుర్లు చెప్తే నీ దిగులూ కొంత తీరుతుంది— మనం వెళ్తే వాళ్లూ సంబరపడతారు' అన్నాడు.

'అలాగే.' అంటూ గబగబ కళ్లూ చెంపలూ కాసిని నీళ్లతో తుడిచేసుకుని, కొంగుతో అద్దుకుంటూ 'మామయ్యగారు ఎదురు చూస్తుంటారు—మీరూ త్వరగా రండి.' అనేసి క్రిందకి వెళ్ళిపోయింది.

* * *

కళ్లుమూసుకుని బలవంతాన నిద్ర పట్టించుకోటానికి ప్రయత్నిస్తోంది. సుజాత— అనుక్షణం ఆలోచనలు తనని యిలా తరుముతూ వస్తూంటే వాటినుంచి తప్పించుకు పారిపోయే ప్రయత్నంలో తను పూర్తిగా ఓడిపోయింది. ఈ మధ్య నిద్రా దేవికూడ కరుణించటం మానేసింది.

'ఎన్నాళ్లిలా లోలోపల కుమిలిపోతూ వీరిని మోసగించగలను—చెప్పేస్తాను—వారు విధించే ఏ శిక్ష అనుభవించటానికయినా సిద్ధపడతాను...

ఛ. ఏమిటిది. పాలకడలి లాంటి సంసారంలో విషబిందువులు చిలకరిస్తావా తన భార్య పతిత అని తెలుసుకున్న ఏ భర్త అయినా ఏంచేస్తాడో గ్రహించుకోలేవా— వెర్రి మొర్రి ఆలోచనలు మానుకో. పాప సంగతి మరిచిపో. దేశంలో వున్న అనేకమంది అనాధలలాగే నీ పాప పెరుగుతుంది— పనస పండ్లలాంటి బిడ్డలు నీకు కలుగుతారు— పతిసంపద, బిడ్డా పాపాతో చిరకాలం సుఖపడు'

నిజమే తనకి పిల్లలు పుడతారు— శ్రీధర్ కోరుకున్నట్లు ఒక అమ్మాయీ అబ్బాయీ కావచ్చు— వాళ్లు నౌకరు వెంట కారులో స్కూలుకి వెళ్తారు — స్కూలు విడిచేసరికి మళ్ళి కారు పంపిస్తారు జాగ్రత్తగా తీసుకురమ్మని— కారు రావటం ఒక్క అయిదు నిమిషాలు ఆలశ్యం అయేసరికి తనూ భర్తా ఆదుర్దాపడిపోతూ గేటువంకే చూస్తూ కూర్చుంటారు— వాళ్లకి ఖరీదైన బొమ్మలు బట్టలు నగలూ ఒకటేమిటి రాజభోగంగా జరిగిపోతుంది — పెద్దయాక



అబ్బాయిని ఏ అమెరికానో పంపించి పెద్ద చదువులు చదివిస్తారు—అమ్మాయికి లక్ష రూపాయల కట్నం ఇచ్చి ఆకాశం అంత పందిరి భూదేవంత అరుగువేసి అట్టహాసంగా పెళ్ళిచేస్తారు—అడుగు క్రింద పెట్టకుండా అల్లారుముద్దుగా పెరిగిన ఆ పిల్ల అత్తవారింట్లో ఇంకా మహారాణి భోగాలు అనుభవిస్తుంది — పుట్టింటికి రావటం పోవటం, తల్లీ తండ్రీ బంధు జనం ఓహ్ అన్ని అదృష్టాలూ వుంటాయి—కాని తన తొలిసంతానం ఒక అనాథగా పెరుగుతోంది అక్కడ — ఆశ్రయంలో వాళ్ళు కుట్టించిన ముతక గుడ్డలు కట్టుకుని వాళ్ళు పెట్టిన తిండి తింటూ నిరాడంబరమైన జీవితం గడుపుతూ వుంటుంది—వయస్సు వచ్చాక ఏ పుణ్యాత్ముడైనా దయదలచి పెళ్ళిచేసుకుంటే పెళ్ళి అవుతుంది—లేకపోతే ఉద్యోగం చేసుకుంటూ బ్రతుకుతుంది—నావాళ్ళు అని చెప్పుకోవటానికి ఎవ్వరూలేని నిర్భాగ్యురాలు—పెళ్ళి అయితేమాత్రం ఆ భర్త సరిగ్గా చూస్తాడా—తల్లి తండ్రి తెలియని, కులం గోత్రంలేని నిర్భాగ్యురాలివి—నీ తల్లి గుణం తెలుస్తూనే వుందిగా, నీకుమాత్రం దొడ్డబుద్ధి ఎలావస్తుంది—అంటూ అవకాశం దొరికే వరకి అనుమానపడిపోతాడు. తిడతాడు. కొడతాడు ఇంకా అనుమానం ఎక్కువయితే ఇంట్లోంచి గెంటేస్తాడు.'...

సుజాత

'జ్యోతి, జ్యోతి...' కలత నిద్దరలో కలవరించటం వల్ల తన కేకలకి తనకే మెలుకువ వచ్చి లేచి కూర్చుంది సుజాత.

టేబిలు లైటు వెలుగులో కాగితాలు చూసుకుంటున్న శ్రీధర్ గబుక్కున్న లేచి వచ్చి,'

'లేచావా, జ్యోతి అంటూ కలవరించావేమిటి.' అన్నాడు ప్రక్కన కూర్చుంటూ.

'అన్నం తినగానే నిద్ర పోయాను కదూ — కలేదో వచ్చింది.' లేచి వెళ్ళి కూజాలో నీళ్ళు గ్లాసులో పోసుకుంది.

'ఆ పేపర్లు కాస్త సరిగ్గా పెట్టి, లైటు తీసేసేయి.' అన్నాడు శ్రీధర్ పక్క మీద వాలుతూ.

కాగితాలన్నీ బొత్తిపెట్టి వాటిమీద పేపరు వెయిటుపెట్టి, బెడ్‌లైటు వేసి టేబిల్ లైటు ఆర్పేసింది.

'జ్యోతి అనే వాళ్ళెవరైనా వున్నారా అసలు' ఆమె అరచెయ్యి చెంపకి రాసుకుంటూ అడిగాడు కుతూహలంగా చూస్తూ.

'నా స్నేహితురాలు.' అన్ని ఒక్క క్షణం ఆగి 'చచ్చి పోయింది.' అంది. ఆమె కంఠం బరువుగా పలికింది.

'ఎన్నాళ్ళయింది—ఏం—జబ్బుచేసింది.' అతని గొంతులో సానుభూతి పలికింది.

'జబ్బేమీలేదు — ఆత్మ హత్య చేసుకుంది.'

'ఆత్మహత్యా — ఎందుకు?' అదిరి పడ్డాడు.


'ఎందుకేమిటి బ్రతక లేక — ఒక దుర్మార్గుడు ఆమె శీలం అపహరించాడు—గర్భవతి అయింది—వాడంటే కోపం రగిలి పోతున్న వాడి కదివరకే భార్యా పిల్లలూ వున్నా ఎలాగో వాడిచేత ఆ మంగళ సూత్రం మెడలో కట్టించుకుంటే చాలును అని చూసింది. కాని, అతను మరో ఉద్యోగం వచ్చింది అంటూ ఆ వూరు నుంచే మకాం మార్చేశాడు — ఇంక ఏం చేస్తుంది — తను బ్రతికి వుంటే వాళ్ళ వాళ్ళకి ఎంత అప్రతిష్ఠ—తనకీ సుఖం లేదు వాళ్ళకీ సుఖం లేదు...'

ఆమె చెయ్యి అలాగే తన పిడికిలిలో పెట్టుకుని మౌనంగా ఎటో చూస్తూండి పోయాడు శ్రీధర్. అతని కళ్ళల్లో ఆర్ద్రత స్పష్టంగా చూడగలిగిన సుజాతకి.

'అసలు ఆ స్థితిలో ఆ అమ్మాయి కర్తవ్యం ఏమిటి — బ్రతికి వుంటే ఆమె భవిష్యత్తు ఎలా వుండేది — ఆమెనీ ఆ పుట్టిన బిడ్డనీ సంఘం ఏ విధంగా చూసేది...' అని ఎన్నో అడగాలని అలా అడగటానికి ఇదే సమయం అని అనిపించినా నోరు పెగల్లేదు.

* * *

'అది లాల్‌బహదూర్‌స్టేడియం—ఇటు పబ్లిక్‌గార్డెన్. ఆ గార్డెన్‌లో అది మ్యూజియం ఇది ఎసెంబ్లీ భవనం—ఇదుగో ఇదే రవీంద్రభారతి—అదుగో అటుచూస్తే హుసేన్‌సాగర్ కట్టమీద నుంచి వచ్చేపోయే కార్లు బస్సులు కనిపిస్తాయి—ఆ ఎర్రగా కనిపిస్తున్న నియాన్ లైటు లిడో ఆన్‌లేక్ అనే రెస్టారెంటుది' ఓ పదిపన్నెండేళ్ళ కుర్రాడు కొత్తగావచ్చిన బంధువులకి నౌబతపహాడ్ మీదనుంచి కనిపించే దృశ్యాలని వర్ణించి చెప్తున్నాడు. 'ఇప్పుడింకా లైట్లు అక్కడోటి అక్కడోటీ మినుకుమినుకుమంటున్నాయా' కాస్సేపటికి ఈ జంటనగరాలు విరగబడి మెరిసిపోతూంటాయి ఇక్కడ్నించి చూస్తే' తను చెప్పింది వినేవాళ్ళు కనిపించేసరికి ఆ కుర్రవాడిలో భావుకత పొంగి వచ్చింది. ఆ అబ్బాయి చూపించిన వేపుకి



సుజాత

తల్లితిప్పి ఆసక్తిగా అన్నీ చూస్తున్న ఆ బంధువులు ముసిముసిగా నవ్వుకున్నారు. అందులో ఒక అతను అభిమానంగా ఆ కుర్రాడి భుజాలిమట్టా చెయ్యివేసి దగ్గరికి తీసుకున్నాడు ముచ్చటపడిపోతూ.

కారుపార్కుచేసి మెట్లమీదుగా పైకి వస్తున్న శ్రీధర్‌కి సుజాతకీ ఆ పిల్లవాడి మాటలు వినిపిస్తూనే వున్నాయి.

'బలే హుషారుగా వున్నాడులే' అన్నాడు శ్రీధర్ మెల్లగా.

'ఇస్—వినిపిస్తుంది' అంది సుజాత అంతకన్నా మెల్లగా. అప్పటికి వాళ్ళు పైకి వచ్చేశారు.

'ఇలా రండి, ఇక్కణ్ణుంచి చూస్తే— కింద అక్కడ మన కారు కనిపిస్తుంది—' అని ఆ అబ్బాయి చెప్తూండగానే

'వాళ్ళ కోతలు—కొత్తగా వచ్చాం కదా అని మరీ వెర్రివాళ్ళని చేసి బడాయిలు చెప్పకు—నీ కళ్ళకేం భూతద్దాలున్నాయా ఇక్కణ్ణుంచి మీ కారు కనిపించటానికి,' అంటూ వో ఏడెనిమిదేళ్ళ అమ్మాయి డబాయించటంతో పదిమందీ ఫక్కుమని నవ్వారు ఒక్కసారే—ఆ అబ్బాయి క్షణం బిత్తరపోయినట్లు చూశాడు. కాని అంతలోనే ధైర్యం పుంజుకుని 'అబద్ధం కాదు మామయ్యా, నిజమే — మనల్ని యిక్కడ దింపేసి మా కారు అటు వెళ్ళింది — నాన్నగారికి ఇవాళ మీటింగు వుందికదూ— అదిగో ఆ బిల్డింగులోనే వుంటారు — మామూలుగా అయితే గుర్తుపట్టడం కష్టం కాని మా కారు అక్కడికి వెళ్తుందని నాకు ముందుగా తెలుసు కనక పోల్చుకోగలిగాను—' రాజీకి రాబోతూ ఇంకా బింకం వదలకుండా ఆ అబ్బాయి మాట్లాడుతూంటే శ్రీధర్ సుజాతా ముసిముసిగా నవ్వుకుంటూ మొహాలు చూసుకున్నారు.

'నిజమే మీ డ్రైవరు దిగి సిగరెట్టు ముట్టించాడు' అంది ఆ పిల్ల వెక్కిరిస్తూ.

'ఇప్పుడు నీ కళ్ళకి వున్నాయా భూతద్దాలు.' అంటూ నెత్తిమీద వో మొట్టికాయ వేశాడా అబ్బాయి. ఆ పిల్ల తిరిగి కొట్టబోయింది — ఆ అబ్బాయి అందకుండా పరిగెత్తాడు — పెద్దవాళ్ళు వద్దంటున్నా వినకుండా ఆపిల్ల వెంటపడింది

అలా ఇద్దరూ ఒకరినొకరు తరుముకుంటూ కొంచెంసేపు పరుగెత్తారు—ఆ అబ్బాయి అందలేదు కాని అమ్మాయి అలసిపోయి కాళ్లు తూలి బోర్లాపడటంతో ఆ ఆట ముగిసింది.

'అయిందా అమ్మాయిగారి పెళ్లి' అంటూ అబ్బాయి దగ్గరికివచ్చి చప్పట్లు కొట్టడంతో ఆ పిల్ల రోషంగా మళ్లీ ఏదో అనబోయింది కాని ఈసారి పెద్ద వాళ్లు పూరుకోకుండా ఇద్దరికీ సర్దిచెప్పి సఖ్యత కుదిర్చారు.

'చిన్నప్పుడు నేనూ మాబావా ఇలాగే దెబ్బలాడుకునే వాళ్లం—' లాన్‌మీద చతికిల బడుతూ అంది సుజాత.

'మీ బావగారికికోపం వచ్చేదికాదు—?' ఎప్పుడో సుజాత చెప్పింది గుర్తువచ్చి నవ్వుతూ అన్నాడు చేతులమీద వెనక్కివాలి కూర్చుంటూ.

'వచ్చేది — మొగపిల్లాడితో సమంగా నువ్వు ఏమిటి అంటూ ఒక్కోసారి నన్ను కేకలేసేదికూడా—అయినా నేను లక్ష్య పెట్టేదాన్నికాదు—పాపం, అతని అమాయ కత్వం అలుసుగా తీసుకుని నేనే గిల్లి కజ్జా తెచ్చేదాన్ని—ఏమిటో అప్పట్లో అలా దురుసుగా వుండేదాన్ని...' చిన్నతనం గుర్తు చేసుకుంటూ అంది—

అంతలోనే ఆమె మొహాన్ని నీలినీడలు ఆవరించేశాయి 'ఆరోజులు ఎంత అందంగా ఆనందంగా సాగిపోయేవి. జీవితం అంతా అలా గడిచిపోతుందనుకున్నాను. కాని హఠాత్తుగా భయంకరమైన మలుపు తిరిగి పోయింది.' అనుకుంది బాధగా.

'చెప్తూ చెప్తూ ఆలోచనలో పడిపోతావేం?' చేతికి అందిన గడ్డిపరకలు తుంపి ఆమె మీదికి విసిరాడు శ్రీధర్.

ఆమె ఏదో అనబోయింది. ఇంతలో...

'హలో శ్రీధర్ గుడీవ్‌నింగ్.' అని వినిపించటంతో ఇద్దరూ అటు తిరిగారు.

'గుడీవ్‌నింగ్—రండి.' అంటూ ఆహ్వానించాడు శ్రీధర్.

'మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్లున్నాం.' అంటూ పాప చెయ్యి పట్టుకుని విడిపించుకుంటూ అతనూ, వెనకే ఆవిడా వచ్చారు.

'నో. నో — అదేంలేదు కూర్చోండి.' నవ్వుతూ అని 'వీళ్లు మిస్టర్ అండ్ మిసెస్ శ్రీరామ్ సరే మిస్ శ్రీరామ్' అంటూ వాళ్లని, సుజాతని ఒకరికొకరికి పరిచయంచేశాడు.

'మీ మేరేజి రిసెప్షన్‌కి వచ్చాం—మీకు గుర్తు వుండివుండదు లెండి...' అంటూ ఆవిడ సుజాత ప్రక్కనే కూర్చుంది.

'ఏమిటి విశేషాలు ?' అన్నాడు శ్రీధర్ మామూలుగా.

'ఏమున్నాయి. నువ్వే చెప్పాలి.' అన్నాడు శ్రీరామ్.

'ఏంలేకపోవటమేం—ఇప్పుడు మనంచూసినవిశేషంచెప్పండి.' అందిమిసెస్‌శ్రీరామ్.

శ్రీధర్ సుజాతా కుతూహలంగా వాళ్ళ వైపు చూశారు. 'అవును—అది విశేషమే.' అని మొదలుపెట్టాడతను.

'మేం ఒచ్చే దారిలో ఓ దగ్గర, రోడ్డు ప్రక్క పల్లంలో ఎవరివో గుడిసెలు వున్నాయి—వాటికి కాస్త ఎడంగా ఓ చెట్టు క్రింద జనం మూగి వున్నారు—ఏవో మాటలు గొడవగా వినిపించాయి. ఏమయిందో అందీవిడ — ఏముంది ఏదో దెబ్బలాట, వాళ్లకది మామూలే అన్నాను నేను—కాస్త ముందుకివెళ్లేసరికి రోడ్డు మీద వెళ్తున్నవాళ్ల మాటలు వింటూ





ఈలు చేపదో పెద్ద కథ. ఈ చేప అసలు చేపలా కాక సముద్ర సర్పంలా ఉంటుంది. ఇటు యూరపులోను, అటు అమెరికాలోను మంచినీటిలో ఉంటుంది. చాలాకాలంవరకు దాని పుట్టుపూర్వోత్తరాలు ఎవరికీ తెలియలేదు. ఎందుకంటే అది గుడ్లు పెట్టడంకాని పిల్లలు ఎదగడంకాని ఎవరూ గమనించలేదు. అందువల్ల అనేక కట్టుకథలు ప్రచారంలోకి వచ్చాయి. మంచు చుక్కలు ఈలుపిల్లలవతాయని, మగ ఆడ అనే భేదంలేని వీటికి పిల్లలు పుట్టవని అనుకొనేవారు. గ్రీకులు, ఈలుచేపలు దేవతల పిల్లలని అన్నారు. అయితే సత్యం ఒక్కొక్కసారి కట్టుకథల కన్న వింతగా ఉంటుందికదా!

పిల్లలను కనేముందు ఈలుచేపలు వెండిలాగా మెరుస్తాయి. నదులు సరస్సులు వదలి సముద్రంలో ప్రవేశిస్తాయి. యూరపునుండి 3000 మైళ్ళ సముద్రంలో ప్రయాణంచేసి అమెరికాదగ్గర (వెస్టు ఇండీస్) సర్గాసో సముద్రంలో గ్రుడ్లు పెడతాయి. అమెరికా ఈలులుకూడా అదేప్రాంతానికివస్తాయి. ఒక్కొక చేప కోటి గ్రుడ్లు పెడుతుంది. చిన్నచిన్నపిల్లలు వీటి నుండి వస్తాయి. పిల్లలకు తల్లులకు పోలికే ఉండదు. అమెరికా ఈలు పిల్లలు పడమరదిక్కు ప్రయాణంచేసి ఒక సంవత్సరంలో నదుల్లోకి ప్రవేశిస్తాయి. యూరపు ఈలుపిల్లలు తూర్పుగా ప్రయాణంచేసి మూడు సంవత్సరాలలో కాని యూరపుతీరం చేరుకోలేవు. అప్పటికి అవి కొంచెం ఎదిగి ఎల్వర్సుగా మారతాయి. అయినా తల్లి తండ్రుల పోలిక ఇంకారాదు. కోట్లాది పిల్లలు ఈ ప్రయాణంలో ఇతరజంతువులకు ఆహారం అవతాయి. మిగిలినవి నదుల్లోకి ప్రవేశించి క్రమంగా వ్యాపిస్తాయి. ఆతరవాత సరస్సుల్లోకి పోవడానికి, అవసరంవస్తే నేలమీంచి దాటుకొంటూ పోతాయి!

పదిఏళ్ళల్లో ఇవి తిరిగి సముద్రయానం సాగిస్తాయి. ఈలుచేపలు చాలా కాలం నివసిస్తాయి. 35 ఏళ్ళవరకు బ్రతికిన ఒక ఈలుచేప ఉంది!

—అమ్మి కోనేటిరావు

సుజాత

తెల్లబోయి, స్కూటరు స్లోడౌను చేశాను. —చివరికి తేలిం దేమిటంటే ఆ చెట్టు క్రింద బట్టలలో చుట్టపెట్టిన పసిపాప శవం వుందిట—అక్కడి కది ఎలావచ్చిందో ఎవరికీ తెలియదు—ఆ గుడిసెల్లో వాళ్ళది మాత్రం కాదని అందరికీ రూఢిగాతెలుసు.

'అంటే?' అర్థం అవనట్లు అడిగాడు శ్రీధర్.

ఎలాగో అయిపోయిన మొహం ఎవరికీ కనిపించకుండా వుండటానికి — తిరిగి మామూలుగా అయిపోవటానికి ప్రయత్నిస్తూ తలవంచుకుని చేత్తో పచ్చికమీద రాస్తూ కూర్చుంది సుజాత.

'అంటే ఏముంది—ఎవరో దౌర్భాగ్యురాలు చేసిన పని అది—చచ్చిపోయిన పిల్ల అయితే స్మశానానికే తీసుకుపోదురు — ప్రాణంవున్న పిల్లకనక ఎవరైనా చూసి పెంచుకుంటారని అక్కడ పడుకోపెట్టింది —ఏమయిందో పాపం. వీళ్ళు చూసేసరికి చచ్చిపోయి వుందిట.' అన్నా డతను.

'అబ్బ వింటూంటేనే ఎలాగో వుంది— ఆ పాప తనకో సమస్యగా తయారవకుండా చేసుకోటానికి అంత దారుణానికి ఒడిగట్టాల్సి వచ్చింది.' అన్నాడు శ్రీధర్.


'ఆ — కళ్ళు మూసుకుపోయి ఒళ్ళు తెలియకుండా ప్రవర్తించటం—ఆతరువాత ఇలాంటి దారుణానికి తలపడటం' నిర్లక్ష్యంగా అంటూ చేతిలోవున్న సిగరెట్టు ముట్టించా డతను.

'అసలు ఏం జరిగిందో ఎలా జరిగిందో మనకి తెలియదుకదా — ఏ స్థితిలోనయినా సంతోషంగా అలాంటి పనిచేసే తల్లి వుంటుందని నే ననుకోను—ఎంత ఏడుస్తూ గత్యంతరంలేక ఆ పనిచేసిందో, ఆ పాపని తలుచుకుని ఎంత కుమిలిపోతోందో మనం వూహించలేం.' అన్నాడు శ్రీధర్.

సుజాత కళ్ళల్లో మెప్పుదల, కృతజ్ఞత ఒక్కక్షణం మెరిసి మాయంఅవటం ఎవరూ గమనించలేదు.

అతను మళ్ళీ ఏదో అనబోయాను — ఇంతలో వాళ్ళపాప చేతిలో వున్న చాక్లెటు నోట్లో పెట్టేసుకోవటం అది గొంతుకి అడ్డంపడి ఆ పాప వుక్కిరిబిక్కిరి అవుతూంటే ముందుగా చూసిన సుజాత 'అయ్యో' అంటూ అది తీయబోవటంతో అందరిదృష్టి అటు మళ్ళింది.

(ఇంకా ఉంది)



కారు పెద్ద జర్కుతో స్టేషన్ ముందు ఆగింది. కారుదిగి డ్రైవరుకు వంద రూపాయల నోటు అందించాను.

“క్విక్ బండిలో సామానుకూడా తీసుకురా”

ప్లాట్ ఫారం మీదికి దాదాపు పరుగెత్తాను. మామగారు వెనకే ఆయాస పడుతూ వస్తున్నారని తెలుసు. నిజానికి ఆయనకీ యింత శ్రమ కలిగించడం ఇష్టంలేదు. “కారులో వెళ్ళండి” అంటే ఆయన యిష్టపడలేదు. ఈబండికే మదరాసు వెడతానని భీష్మించుకు కూర్చున్నారు.

గంట మ్రోగుతోంది. వాచీచూసుకున్నాను. యింకా రెండు నిముషాలే టైం వుంది. రణగొణ ధ్వని. ఒకటే కోలాహలం. తన్నుకొస్తున్నాన్ని చిమ్ముకుని ముందుకు పోతున్న పిరుడిలా అడ్డు వచ్చిన జనాన్ని తప్పుకుని ఫస్ట్ క్లాస్ దగ్గర ఆగాను. ఆయాస పడుతున్న మామగారి భుజానికి సాయపడి వారిని కంపార్టుమెంట్ లోకి చేర్చాను.

డ్రైవరు సామానులతో అప్పుడే వచ్చాడు. టికెట్, కొంత చిల్లర నాచేతిలో వుంచి వినయంగా తప్పుకు నుంచున్నాడు. టికెట్ మామ గారికిచ్చాను. డ్రైవరు సామాను లోపల పెట్టి వచ్చాడు. గార్డు విజిల్ వేశాడు. రైలుభారంగా కదిలింది.

‘మరి వుంటానోయ్—అమ్మాయి జాగర్త—వుత్తరాలు వ్రాస్తూ వుండు.’

నవ్వాను—అన్నీ మామూలు మాటలే. అమ్మాయి జాగ్రత్త గురించి అందరి మామలు అల్లుళ్లకు తరతరాలనుంచీ చెప్తున్న మాటలే.

రైలుతో బాటు కొంత దూరం నడిచి చెయ్యి వూపుతూ ఆగిపోయాను.

రైలు స్టేషన్ దాటి పోయిన తర్వాత జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసాను. ఒక్క సిగరెట్టేవుంది. డ్రైవర్ కి పదిరూపాయల నోటిచ్చి రెండుపాకెట్లు తెమ్మని సిగరెట్ వెలిగించాను. రీజెంట్ సిగరెట్ ఫస్ట్ క్లాస్ సిగరెట్టు. మామూలు మనుష్యులకు అందుబాటులో లేని సిగరెట్. ఇంత ఖరీదైన సిగరెట్ కాల్చే అదృష్టాన్ని ప్రసాదించిన మామ గారికి కృతజ్ఞత చెప్పుకోవటం కర్తవ్యం. ఒక్క సారి కళ్ళు మూసుకున్నాను. ఆయన నాకుపిల్లని మాత్రమే యివ్వలేదు. లక్షలు ఖరీదు చేసే వ్యాపారాన్ని అప్పగించారు. ఆవ్యాపారాన్ని స్వశక్తితో నాలుగింతలు చేసిన దక్షత చూపిన మామ గారు వ్యాపారాన్ని పూర్తిగా నాకప్పగించి మద్రాసులో సొంత భవనంలో రెస్టు తీసుకుంటు న్నారు. ఈనాడు నాచేతిమీదుగా కొన్ని లక్షల వ్యాపారం నడుస్తూంది. పిలిస్తే పలికే నౌకర్లు ఓహ్!

డ్రైవరు పిలుపుతో ఆలోచనల్లోనుంచి తేరు కున్నాను.

“రీజెంట్ సిగరెట్లు ఎక్కడా దొరకలేదు సార్!”

“‘పాస్పోర్ట్’ చప్పురకం సిగరెట్లు తప్పయిక్కడేం దొరకవు— అల్ రైట్—కారు రెడీచెయ్”

శ్యామలా ప్రకరణం...

పది రూపాయల నోటిచ్చి డ్రైవరువెళ్ళాడు.

ఒక్కసారి పీల్చి సగం పైగావున్న సిగరెట్టును అవతల గిరవాటు చేశాను. వాడెవడో అడుక్కు తినేవాడు ఆశతో ఆసిగరెట్టును తీసుకున్నాడు— ఛీ— వెధవ మనుష్యులు— వాడిని పిలిచి ఆసిగరెట్టు పారెయ్య మన్నాను" జేబులోంచి రూపాయినోటు తీసి వాడిమీద విసిరేశాను. దాన్ని తీసుకొని రెండు చేతులా ఎత్తి దండం పెట్టాడు.

"గెటవుట్" అన్నాను అసహ్యంతో.

వాడు బిక్క మొహంతో పరుగెత్తాడు.

సరిగ్గా అప్పుడు చూచాను మెట్లుదిగివస్తున్న అతన్ని. నే నెంత కాదనుకున్నా రామారావుని ఎలా మర్చి పోతాను.

నాకు పెళ్ళేనేకొంచెం లావయ్యాడు. అంతకన్న మరేం తేడా లేదు. అదే అందమైన మొహం అదే ఎర్రటి ఛాయ.

నాలుగేళ్ళ కితం కాలేజీలో చదువుకుంటున్న రోజులు. అప్పటిఅమ్మాయిలూ—అవును—శ్యామల—పదిమంది మధ్యా నన్ను అవమానించి రామారావుని ప్రేమిస్తున్నట్లు నటించి చివరికి అతనికీ అందకుండా పోయిన శ్యామల—ఎక్కడుందో—యీ పాటికి పెళ్ళిచేసుకుని పిల్లల్ని కంటూవుంటుంది. ఎంత అందంగా వుండేది ! రామారావుమూలంగానే నాకు అందకుండాపోయింది.

అందుకే రామారావంటే నా కిష్టంలేదు. పైగా జెలసీ కూడానేమో!

శ్యామలతో పరిచయం అయినరోజు నా కింకా గుర్తుంది. ఆ రోజు కాలేజీలో "స్త్రీ విద్య" అనే విషయంగురించి డిబేట్. నేను స్త్రీకి విద్య అనవసరమనీ— చదివినా, యిల్లు చక్కబెట్టుకునే పాటి చదువు చాలనీ వాదించాను.

శ్యామల స్త్రీకి విద్య అవసరమనీ సహేతుకంగా నిరూపిస్తూ వాదించి గెలిచింది.

ఆ ఓటమి నా కేమీ విచారాన్నీ, చింతనూ కలిగించలేదు. ఎందుకంటే ఆ సంఘటనే నన్ను శ్యామలకి దగ్గరగా తీసుకుని పోయింది.

అదే రోజు కాలేజీ వదలిన తర్వాత లైబ్రరీ హాల్లో ఏదో పుస్తకం వెదుకుతున్నాను.

"నమస్తే"— శ్యామల.

"నమస్తే" ఎదురు చూడని యీ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోతూ బదులు చెప్పాను.

శ్యామల ఏ విషయం గురించి మాట్లాడుతుందో నాకు తెలుసు.

ఆమె డైరక్టుగానే ప్రశ్నించింది.

"ఇందాక మీరు డిబేట్‌లో మాట్లాడిన విషయం?"

"నా అభిప్రాయం విన్నారుగా" నేను ఏమాత్రం వెనక్కు తగ్గదల్చుకోలేదు.

"అయితే నా అభిప్రాయాలతో మీరు ఏమాత్రం ఏకీభవించరా?"

"అంత సూటిగా అడిగితే చెప్పేసేను. కానీ నా వుద్దేశ్యంలో సామాన్య స్త్రీకి హైస్కూలు చదువు చాలు— వుద్యోగాలు చేసే ఆడవాళ్ళంటే నాకు యిష్టం లేదు. ఈ కాలేజీ చదువులు వుద్యోగాలకి పనికి వచ్చే అర్హతలకి తప్ప మరెందుకూ పనికి రావు. కష్టపడి నచ్చిన మొగవాడిని స్త్రీ తన అందచందాలతో, ముచ్చటైన మాటలతో హాయిని కల్గించాలి. తద్వారా తను ఆనందం పొందాలి.— మీరే చెప్పండి— యీ వుద్యోగాలు చేసే ఆడవాళ్ళల్లో లాలిత్యంతో, ముచ్చటైన మాటలతో మగాణ్ణి ముగ్ధుణ్ణి చేయగల వాళ్ళెంత మంది. ఆడది ఎప్పుడైతే పది మంది మగాళ్ళ మధ్య తిరుగుతుంటుందో అప్పుడేల లాలిత్యం పోతుంది. ఇంటికి రాంగానే విసుగు. అలసట— ఆవిడ్ని చూసి ఆయనకు విసుగు— యిద్దరూ యాంత్రికంగా జీవించటం. ఆమె వుద్యోగం చెయ్యటం పరిస్థితుల ప్రభావమే కావచ్చు. కానీ అలాంటి స్త్రీని భరించే శక్తి నా కుండదు"

"అయితే వుద్యోగం కొరకు కాకుండా కేవలం లోకజ్ఞానం కోసం స్త్రీ చదువుకోకూడదంటారా?"

"ఈ బి. ఏ. ల వల్ల, ఎమ్మేల వల్ల లోకజ్ఞానం వస్తుందంటే నేను చస్తే నమ్మను."

ఈ సంభాషణ యింకా ఎంతవరకూ సాగేదో కాని సరిగ్గా అప్పుడే శ్యామల స్నేహితురాళ్ళు వచ్చారు. వాళ్ళందరితో కలసి వెళ్ళిపోతూ —

"ఏమైనా మీ అభిప్రాయంతో నేను ఏకీభవించ లేను. ఈ విషయం మీద మనం మరోసారి చర్చిద్దాం—మరి వుంటాను— నమస్తే" అన్నది.

ఈ సంఘటన తర్వాత శ్యామలతో పరిచయం మరికొంత ముందుకు సాగినా ఈ విషయం మీద మాత్రం మళ్ళీ మేం చర్చించ లేదు. ఆ తర్వాత మేం అనేక సార్లు కలిసాం. ప్రతిసారీ ఎంతో సరదాగా, చనువుగా మాట్లాడేది. కొన్ని సంఘటనల్లో శ్యామల మరీ "నా దగ్గరగా వచ్చేసిందా!" అని భ్రమ కలిగేది.

ముఖ్యంగా ఆ ఆదివారం నాడు బీచి దగ్గర సంఘటన నేను మర్చిపోలేను.

ఆ రోజు సాయంత్రం స్నేహితులందరం బీచికి వెళ్ళాం. బీచిలో దూరంగా గులాబీ రంగులో మెరిసిపోతూ శ్యామల కనిపించింది. ప్రక్కనే వాళ్ళ తమ్ముడున్నాడు. ఎవరుమాత్రం చూపు మరోవైపు త్రిప్పుకోగలరు. అందరి కళ్ళూ శ్యామల మీదే. వయ్యారంగా నడుస్తూ తనే మా దగ్గరికి వచ్చింది నవ్వుతూ. అందరినీ పలకరించి నా ప్రక్కనే కూర్చుంది. ఎంతగర్వం నాకు! మెరిసిపోయే ఆ అందం ముందు మాట లేం కదులుతాయి?— ఎవ్వరూ మాట్లాడడం లేదు. అందరూ శ్యామల అందాన్ని కళ్ళతో త్రాగేస్తున్నారు.

తర్వాత కొంతసేపటికి శ్యామలగారు బాగా పాడుతారు అని ఎవ్వరో అంటే పాడమని అందరూ పట్టుబట్టారు. శ్యామల నవ్వుతూ నా వంకచూచింది. "ప్లీజ్" అన్నాను. శ్యామల పాడింది. ఆ పాట తాలూకు చరణాలు ఎలా మర్చిపోతాను. "పది మందిలో నన్ను పాట పాడుమని బలవంతం సేయకు స్వామీ" ఇంతకన్న యింకేం కావాలి నాకు?

ఆ రోజు రాత్రి నిద్రలేదు నాకు. కళ్ళు మూసు కుంటే శ్యామలే కనుపిస్తోంది.

మర్నాడు కాలేజీలో స్నేహితులంతా నా అదృష్టాన్ని తెగ పొగిడి పారేశారు. నే నెంతో సంతోషించాను. శ్యామల తప్పకుండా నన్ను ప్రేమిస్తోందని రూఢి చేసుకున్నాను.

కానీ యిది కేవలం భ్రమ అనీ, శ్యామల నన్ను ప్రేమించటం లేదనీ, నన్ను భ్రమింప చేసిన సంఘటనలన్నీ కేవలం కాకతాళీయంగా జరిగినవనీ, వాటికి నేనే నాకు అనువుగా కొన్ని అర్థాలు ఆపాదించు కున్నానని కొద్ది రోజుల్లోనే గ్రహించవలసి వచ్చింది. పిటీ!

మా స్నేహ విచ్ఛిన్నానికి నాంది కాలేజీ ఎలక్షన్లలో జరిగింది. మా స్నేహితులంతా కలసి రామారావును నామినేట్ చేశారు.

అమ్మాయిల వోట్లన్నీ రామారావుకే వేయించాలనె నిర్ణయంతో నేను శ్యామలకి యీ విషయం చెప్పాను. శ్యామల నా మాటని అక్షరాలా పాటించటం వల్ల వాళ్ళ వోట్లన్నీ అతనికే పడ్డాయి. అతను పెద్ద మెజారిటీతో గెలిచాడు.

ఆ మర్నాడు

"చాలా గొప్ప సాయం చేసారు" అన్నాను శ్యామలతో.

"ఎలాగయితేనేం, మీ ఫ్రెండ్‌ని గెలిపించుకున్నారు., కంగ్రాట్స్" అంది నవ్వుతూ.

"అతను నాకేం పెద్ద ఫ్రెండ్‌కాదులెండి'అనుకోకుండా అంతా అలా జరిగి పోయింది. మీరు నా పరువు కాపాడారు"

"మనం మంచి వ్యక్తినే ఎన్నుకున్నాంగదా! అందుకు అందరం సంతోషించాలి"

"అతను మీకు తెలుసా?"

"అతను మా ఎదురింట్లోనే వుంటున్నాడు. చాలా మంచి వాడు."

రామారావుమీద ఆమెకు ఏర్పడిన యీ అభిప్రాయం కొద్ది రోజుల్లోనే ఆమె మనస్సులో పెద్ద వృక్షమై, అప్పుడప్పుడే వ్రేళ్ళు వేసుకుంటున్న నా ప్రేమలతని తుంచి వేస్తుందని నేనుఅనుకోలేదు.

ఇది జరిగిన కొద్ది రోజులకే శ్యామల రామారావుతో కలసి తిరగటం కళ్ళారా చూచాను. మొదట్లో నేను అంతగా పట్టించుకోలేదు. అయితే వాళ్ళ విహారాలు మరి పదిరోజుల్లో శృతిమించిన వైనం స్నేహితుల ద్వారా తెలిసిబాధపడ్డాను. పైగా శ్యామల నాతో మాట్లాడటం తగ్గించింది.

రామారావును ఏమైనా చేసే యాలని గూడా అనుకున్నాను— డర్టీ రాస్కెల్!

రామారావు అందగాడే కావచ్చు. అన్నింటిలోనూ అతను బ్రిలియంట్ అయితే అవ్వచ్చు—స్టూడెంట్ యూనియన్ నాయకుడే అవ్వచ్చు. అంతమాత్రాన ఆఫ్టరాల్ యీ పిల్లి రిజన్స్‌తో వాతో యింత దూరం వచ్చిన శ్యామల అంత తొందరగా మనసు మార్చుకునేంత బలహీనురాలా! నమ్మకం కలగటంలేదు. శ్యామలనే అడుగుదామనుకున్నాను. ఆఅవకాశం ఆరోజు సాయంత్రమే వచ్చింది. ముందు శ్యామలే పలకరించింది.

"నమస్కారం! యీ మధ్యమీరు అసలుమాట్లాడటమే మానేశారు."

హు! ఎంతవంగనాచి!

"మీతో ఒక విషయం మాటిగా మాట్లాడా లనుకుంటున్నాను".

"అడగండి"

"మీరు నన్ను ప్రేమిస్తున్నారా?"

శ్యామల మొహంలో రంగు మారింది!

"గాడ్! అలాటిదేమి లేదే!"

"అహా యిప్పుడుకాదు— యిదివరకు"

"ఇదివరకేకాదు—ఎప్పుడూగూడ మనం మంచి స్నేహితులం మాత్రమే!"

"అయితే మీరు నాతో యిన్నాళ్ళూ ఎంతో చనువుగా—"

"ఏం? చనువుగా వుండ కూడదా? మన స్నేహంలో ఏనాడు మీతో అసభ్యంగా ప్రవర్తించానో గుర్తుచేసుకుని చెప్పండి చూద్దాం!"

"అసభ్యంగా ప్రవర్తించక పోవచ్చు— మన స్నేహానికి మరికొంత వయసు వచ్చిన్నాడు యీ ప్రశ్న అడిగి వుండాల్సింది. కాని రామారావునాకు ఆ అవకాశం యివ్వలేదు. నువ్వు యిప్పుడురామారావును ప్రేమిస్తున్నావు".

"నేను మిమ్మల్నీ రకంగా ఏనాడూవూహించలేదు. మీతో యింకా మాట్లాడుతూ కూమంటే కలిగే ఫలితమేమిటో నాకు తెలుసు మనం మంచి స్నేహితులు గానే విడిపోదాం— గుడ్‌బై!"

నాకు యింత అవమానం జరుగుతుందనికలలో కూడా అనుకోలేదు. తర్వాత తర్వాత నామీదఅనేక విమర్శలు— నేను కాలేజీకి వస్తుంటే"భగ్నప్రేమికుడు" అని కొందరు—'శృంగభంగం' అయిందిటగా అని మరికొందరు—ఎలాగో భరించాను. కొన్ని రోజుల క్రితం యీ మనుష్యులే నన్ను ఆకాశాకెత్తి మాట్లాడారు ఫూల్స్.

అసలిదంతా రామారావు మూలంగానే జరిగింది. శ్యామల మంచిదే. అతనే ఆమె మనస్సుమార్చేశాడు. మాయ చేశాడు.

శ్యామల కాలేజీ మానేసిందనే వార్తకి సంతోషించిన వాళ్ళలో నేను ప్రథముణ్ణి. (బహుశా నేనొక్కడ్నే నేమో!) వాళ్ళ నాన్నకి బొంబాయి బదిలీ అయిపోయింది. నన్ను దేవుడు కరుణించి అంత పని చేశాడు. థాంక్ గాడ్'.

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపుననే రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే రాయాలి. వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

శ్యామలాప్రకరణం...

రామారావుకి కనీసం చెప్పయినా వెళ్ళిందో లేదో!—ఏమో! శ్యామల వెళ్ళిపోయిం తర్వాత రామారావు ఏదైనా అఘాయిత్యం చేస్తాడేమో (కథల్లోలాగా) లేక తను కూడా కాలేజీ మానేసి బొంబాయి వెళ్ళిపోతాడేమో అని అనుకున్నవారంతా ముక్కుమీద వేలేసుకున్నారు.

వాళ్లనుకున్నదేమీ జరుగలేదు.

రామారావు నిక్షేపంగా, తన కేమీ జరగనట్లు గానె తన చదువు ఏదో చదువుకుంటూ ఆరోగ్యంగా ఉన్నాడు.

సరిగ్గా యీ సమయంలోనే నా జాతకచక్రం తిరిగింది.

మా మామయ్య వాళ్లమ్మాయికి వరాన్వేషణ నిమిత్తం మా యింటికివచ్చి, నన్ను చూచి మెచ్చుకుని జానకిని నాకిచ్చి పెళ్ళిచేసి లక్షల మీద నడుస్తున్న వ్యాపారాన్ని నా కప్పగిస్తాను, వెంటనే వచ్చెయ్యమన్నాడు. అమ్మ అంగీకరించింది. కాలేజీ జీవితానికి స్వస్తి పలికి మామయ్యతో వెళ్ళిపోయాను.

శ్యామలతో నా పరిచయం పెళ్ళివరకు రాకుండా వుండటమే మంచిదేమో! శ్యామలని పెళ్ళి చేసుకుంటే నాకు యిప్పటి యీ హోదా ఉండేదికాదు. కానీ శ్యామల అందం. నిజానికి శ్యామల అందం ముందు నా హోదా, నా సంపతి అన్నీ ఎందుకూ పనికిరావు. హు!—ఎంత అందమయిన దయితేనేం, వ్యాపరవెళ్లి. రామారావు, ఖర్మేగనక అంత కష్టపడి ప్రేమించి శ్యామలని దక్కించుకోలేకపోయాడు. అతను అడ్డు రాకుండా వుంటే శ్యామల తప్పకుండా నాకు దక్కి ఉండేది!

కెనెడియన్ రైలు యింజను కూతతో గతం లోంచి తేరుకుని ప్రస్తుతంలో పడ్డాను.

కథా నాయకుడుకోసం చుట్టూ చూచాను. ఢిల్లీ వెళ్ళే రైలు దగ్గర ఆగివున్నాడతను. అవతారం చూస్తుంటే నిరుద్యోగిలా నీరసించి ఉన్నాడు. అతి సామాన్యమైన దుస్తులు. సెలవు రోజున మా డ్రైవరు తొడిగే బట్టలు. బహుశా బి. ఎ. పూర్తి చేసే వుంటాడు. లేదూ విరహంతో చదువు మానేసి....ఊ. వూహాకే నవ్వుకున్నాను. కానేప్పు అతన్ని ఏడిపించాలి. ఏ శ్యామల మూలంగా నేను అల్లరి అవటానికి అతను కారణం అయ్యాడో, ఆ శ్యామలని గురించి నీచాతినీచంగా చెప్పి అతన్ని ఏడిపించాలి. అతని బతుకు నేనెంత ఈసడించుకుంటున్నానో తెలివిగా చెప్పాలి. అప్పటికిగాని నా కసి తీరదు.

ముఖానికి నవ్వు పులుముకుని ఎటొకోసనో చూస్తున్నట్టున్న రామారావు భుజంమీదతట్టాను. దర్పం—నా చెయ్యి మాసిపోయిందేమో!

"హలో" రామారావు ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు.

"హలో—హలో" గుర్తించిన వెంటనే షేక్ హాండ్‌కోసం చేతి నందించాడు.

తప్పలేదు. మర్యాదకోసం నా చేతిని ముందుకు చాచాను.

"బాగున్నారా"

"ఎక్సలెంట్‌గా ఉన్నాను—లక్షలమీద వ్యాపారం చేస్తున్నాను. రెండు కార్లు—పదిమంది నౌకర్లు— రాబోయే ఎలక్షన్స్‌లో నామినేషను"

"ఓహో—ఐయాం హాపీ!"

లీవిగా చెప్పాను.

మొహం ముడుచుకుంటా ఉనుకున్నాను. నవ్వుతాడే ఫూల్.

"బాగుంది—సో—వాట్ సెటిల్డ్ అన్నమాట—మరి పెళ్ళి చేసుకున్నారా"

"ఒక దేవతని"

నా—మళ్ళీ నవ్వుతాడేమిటి. ఏడ్వవలసిన సమయాల్లో కూడా నవ్వగల డితను—యింకేం చేయ గలడులే. ఏమైనా కొంచెం రలీఫ్‌గావుంది.

అలవాటు ప్రకారం సిగరెట్టుకోసం జేబులో చెయ్యి పెట్టాను. సిగరెట్లు లేవు. నాన్‌సెన్స్— యిలాటి సమయాల్లో సిగరెట్లు లేకపోవటం యిబ్బందిగా వుంది.

"అదృష్టవంతులు"

పైకి నవ్వుతున్నా లోపల నా అదృష్టాన్నిగురించి ఏడుస్తుంటాడు.

"మీ బండికి యింకా చాలా టైం వుందికాని అలా కాంటీన్‌వరకు వెడదాం—యివాళ మీ కాఫీ గెస్ట్‌గా ఉండాలనిపిస్తోంది."

కనీసం యితనితో ఐదు రూపాయిల ఖర్చు పెట్టించాలి. ఆ దెబ్బతో వీనాడు కృంగిపోవాలి. అసలు జేబులోవుంటే.

"మిటోటివారు నాకు గెస్టు!—నోనో, మీరు నాకు హోస్ట్‌గా ఉండదగ్గవారు."

బయట పడిపోయాడు రాస్కెల్—యిలాంటి వెర్రి పీనుగుల్ని పడగొట్టటం ఎంతసేపు?

కేంటీన్‌కి వెళ్ళాం. ఖరీదైన ఐటమ్స్ ఆర్డర్ చేశాను లీవిగా.

"చాలా కాలం తర్వాత కలిశాం కదూ"

"దగ్గర దగ్గర నాలుగేళ్ళయిందనుకుంటాను" అన్నాడు.

"అది సరే— శ్యామల గుర్తుందా? మర్చిపోయావా?"

నవ్వుతున్నాడు. వాడిక దొక్కుటే చాలవుమ!

"ఈమధ్య లేచిపోయింది తెలుసా" రహస్యం చెబుతున్నట్టుగా చెప్పాను. కట్‌లెట్ కొరికేవాడల్లా ఒక్కసారి ఆగి నా మొహంలోకి చూశాడు. మళ్ళీ మామూలు నవ్వే!

"ఎప్పుడుట?"

వెధవ ప్రశ్న—ఎప్పుడైతే ఏమిటి?—ఏమైనా—ఎవరా వెధవ అని అడగాలికాని.

"సరిగ్గా సంవత్సరం క్రితం."

"యింతకీ ఎవడుట ఆ అదృష్టవంతుడు"

"ఎవడో సాయిబ్బు—" వాళ్ళ యింటి కెదురుగా వుండేవాడు. ఇంటి ఎదురుగావున్న సన్నాయిలతో ప్రేమాయణం సాగించటం దానికి అలవాటేగా."

"ఐతలా—అతాంగులా అందులాటలతో వున్న ఆధారాన్నే ఆసరాగా చేసుకుంటారుటగా"

వెధవ సమర్థన—యింకా దాన్ని వెనకేసుకొస్తు

న్నాడు. "అదికేవలం సామెత వరకే. అయినా శ్యామలకీ అదేం రోగం—కనీసం తండ్రిహోదా గౌరవాలు కూడా చూడకుండా. అసలుదానిగుణం మంచిదికాదోయ్! —నీకో రహస్యం చెబుతున్నాను విను—శ్యామల ఒకసారి నాకు—"

"లొంగిపోయిందా"

"హా ఆమాత్రం వూహించలేవా?—అన్నీ నానోటిలోనే చెప్పించాలనా?"

"గాడ్! నిజమా!"

"ఏం—ఎందుకాశ్చర్యం—అలాటి దానికోసంపడి చచ్చావేమో అని విచారిస్తున్నావా ?"

"ఛఛ్ఛీ —అదేంలేదు—శ్యామల గుణం నాకు తెలియదు గనుకనా"

"నన్నడిగితే నీకేం తెలియదు—అదిపచ్చి....."

'చాలిక ఆపవోయ్—నాకు బండికైంఅయి పోయింది. అదిగో గార్డు విజిల్ వేస్తున్నాడు. మళ్ళీ సారి వచ్చినపుడు తప్పకుండాశ్యామలగురించి వింటాను. నువ్వు చేతే అవాకులూ, చవాకులూ అన్నీ శ్రద్ధగా వింటాను"

రైలువద్దరికి పరుగెత్తాను.

అవాకులూ—చవాకులూ— ఏడిశాడు— ఆ మాత్రం గూడా గ్రహించలేడా? అదిసరే. అక స్మాత్తుగా నీకసలన ప్రయోగం లోకి దించాడే మిటి? నాన్ సెన్స్.

ఫస్టుక్లాస్ కంపార్టుమెంటు లోకి ఎక్కాడేమిటి బుచాంటి వాళ్ళకి సిగ్గూ, ఎగ్గూ వుండదు.ఏమెండ కాంగాడుగు. ఏ చెకింగ్ వాడో వస్తే మెదలకుండా సరెండర్ అయిపోతాడేమో.

వదులు తున్న రైలు లోంచి చెయ్యివూపు తున్నాడు. నేను మాత్రం రెస్పాన్సు యివ్వలేదు వెయిటర్‌ని పిలిచి వున్నవాటిలో ఖరీదైన సిగరెట్ పాకెట్ తెమ్మన్నాను. గోల్డ్‌ఫ్లాక్ తెచ్చాడు. ఇది కూడా జనతా సిగరెట్టయిపోయింది. అల్‌రైట్ వనుకేవ్వుడంతటివాడు......' సిగరెట్ వెలిగించాను బిల్ నిమిత్తం అయిదు రూపాయల నోటు ప్లేటులో వదలి నమస్కారం చేస్తున్న వెయిటర్‌నినిర్ల క్ష్యంగా చూస్తూ బయలు దేరాను.

డ్రైవరు నాకోసం వెయిట్ చేస్తూవుంటాడు. సిగరెట్ పీలుస్తూ చకచక అడుగులు వేస్తున్నాను. వెనకనుంచి చప్పట్లు వినిపిస్తుంటే ఎవరా అని వెనక్కి తిరిగాను.

చాటంత మొహం చేసుకుని కనకంగాడు వస్తు న్నాడు.

"కమాన్—యూ—"

"అంతేలేరా — చిన్నవాళ్ళమీద పెద్దవాళ్ళకి ఎప్పుడూ నిర్లక్ష్యం వుంటే వుండచ్చుగాక— కాని స్నేహితులపట్ల అది కొంచం సవరించబడాలి. లేకపోతే యింకా స్నేహానికి అర్థం ఏమిటి చెప్పు వా మొహం."

"నీ మొహానికేంగాని యింతకీ విషయం ఏమిటి"

"నువ్వేమో పెద్ద అక్షాధికారివయ్యావు. ఎంత పిలిచినా—చప్పట్లు కొట్టినా పలకవు. యికే ముందేమో పెద్ద ఆఫీసరు. కావలసినంతమంది నౌకరు ప్రైగా కోరుకున్న అప్సరసలాంటి భార్య. యింకా యీ మామూలు భూమ్మీద నడుస్తున్న మేమెందుకు కనిపిస్తాం."

"యింతకీ వాడెవడో చెప్పి ఏడవ్వోయి."

"యింకెవరు—రామారావు. వాడు రైలు ఎక్కు తుంటే విష్ చేసాను. నా మొహమన్నా చూస్తేగా. కాంటీన్‌లో ఎవడినో చూస్తూ చెయ్యి వూపు తున్నాడు."

"రామారావు ఆఫీసరా! ఏమిట్రా నువ్వనేది?"

"అవును—నీకు తెలియదా—మామూలు ఆఫీ సరుకాదు. ఆఫీసర్లకి ఆఫీసరు. వెయ్యి రూపాయల వరకు జీతం కాబోలు."

"మరి.....ఆ మాసిపోయిన బట్టలు—అమాయ కుడిలా ఆ పోజు."

"అంటే టెరిలిన్ సూటు వేస్తేనేగాని ఆఫీ సరుకాడా? అతను మొదటినుంచీ నిండుకుండని అందరికీ తెలిసిందేగా."

"మరి కోరుకున్న భార్య అన్నావు"

"అవును—శ్యామలా వాడూ ప్రేమించుకున్నా రుగా"

"అయితే....."

గుండె వేగంగా కొట్టుకుంటోంది. వినబోయే మాటకు గుండె దిటవు చేసుకోటానికి ప్రయ త్నిస్తున్నాను. ఆ మాట వాడు చెప్పనే చెప్పాడు.

"శ్యామలని వాడు పెళ్ళి చేసుకున్నట్టు నీకు తెలియదా వోహ్హా!— నువ్వు చదువు మానేసి వెళ్ళిపోయావుకదూ. నువ్వు మానేసిన రెండు నెళ్ళ తర్వాత యీ పెళ్ళి జరిగింది. పెళ్ళయిన తర్వాత కూడా వాడు కాలేజీలో చదివాడు. అదేమిటిరా అలా అయిపోతున్నావు.....అరె"


"యూ—డెవిల్—గెటవుట్ ఫ్రం హియర్"

చుట్టు ప్రక్కల జనం అంతా వాళ్ళైపే చూస్తున్నారు. అంతగట్టిగా నేను ఎప్పుడూ అరచి వుండను. పెద్ద పెద్ద అంగలువేస్తూ కారు దగ్గరకు వెళ్ళాను.

నా అవతారం దూరంనుంచే చూచి డ్రైవరు కంగారుపడి డోరు తెరచి పట్టుకున్నాడు. స్టీరింగ్ దగ్గర కూర్చుని స్టార్ట్ చేసాను.

కంగారుగా వెనక డోర్ తెరచి ఎక్కబోతున్న డ్రైవరు కారు కదలటంవల్ల క్రింద పడ్డాడు. దెబ్బ కూడా తగిలిందేమో! ఐ డోంట్ కేర్!— వెనకనుంచి కారు ఆపమని జనం గోల చేస్తున్నారు. ఐ స్టిల్ డోంట్ కేర్!—

కనకంగాడు వెనక పరుగెత్తి వస్తుండటం కూడా విషన్ మిర్రర్‌లోంచి కనిపిస్తోంది. నేను కారు ఆపలేదు. వేగం పెంచాను. ఎటు వెళ్ళాలో, ఎక్కడికి వెళ్ళాలో తెలియటంలేదు. సరాసరి సన రంగ్ దగ్గర ఆపాను. కారు ఆపి థియేటర్‌లోకి నడిచాను తూలుతూ. నన్ను బాగా తెలిసిన ఆ గేట్ కీపర్ నమస్కారం చెబుతూ డోర్ తెరిచాడు. నో అయిదు రూపాయల నోటు అతనిముందు విసి రేశాను. "గెట్ మి టికెట్" అని లోపలికి నడిచాను. సీట్‌లో కూర్చున్నాను. ఏమి కనుపించటంలేదు. ఏదో రణ గొణ ధ్వనిగా వున్నట్టుంది.....గుండె చాలా బరువుగావుంది. తల పట్టుకున్నాను. నేను పొందిన యీ అవమానం—నేను సూలో అయిన తీరు రామారావు గొప్పతనం, మనస్సులో మెదులు తోంది....మళ్ళీ వాడి మొహం ఎలా చూడను.... కను కొలకుల్లోంచి జారిన కన్నీటి బిందువుల్ని రుమాలుతో అద్దుకున్నాను. "శ్యామలా నన్ను క్షమించు" అనుకున్నాను మనస్సులో. ●





చుట్టాలకే వంట — చీరెకి మంట

ఇంటికి వచ్చిన చుట్టాలకు చక్కని వంట చేసి పెట్టాలన్న కుతూహలంతో హడావిడిగా వంట చేస్తున్న 17 ఏళ్ళ శాంత అనే ఆమె పైటకొంగుకు నిప్పంటుకుని చూస్తుండగానే చీరంతా వ్యాపించిందట. ఆమె అరుపులు విని, చుట్టాల్లో 19 ఏళ్ళ సాంబశివం అనే అతను పరుగున వంటింట్లోకి వెళ్ళి శక్తివంచనలేకుండా ప్రయత్నించాడట. ఆశ్చర్యకరంగా ఆమెతో పాటు అతనూ రాయపేట ఆసుపత్రిలో చేర్పబడ్డాడట. చేరిన కాస్సేపటికి శాంత మాత్రం చనిపోయిందట. ఇది అడయారులో జరిగింది.

పుణ్యానికిపోతే...

మంగంబాకం (మద్రాసు) కుమరప్ప వీధికి చెందిన సావిత్రిఅమ్మాళ్ అనే ఆమె లాంతరు స్తంభం మీద చెయ్యివేసి, కెవ్వున కేక వేసిందట. ఆ కేక విని బేబీ అనే 31 ఏళ్ళ ఆమె సావిత్రి అమ్మాళ్‌ను రక్షించబోయేసరికి షాకు తగిలి— బేబి అక్కడే చనిపోయిందట. సావిత్రిఅమ్మాళ్ మాత్రం ఆసుపత్రిలో కోలుకుంటోందట.


* * *

తను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోలేక పోయినందుకు మనస్సు విరిగి, పాపాక్కోడి అనే గ్రామానికి చెందిన కరుపయ్య అనే అతను ఓ కొండ మీంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని జేబులో దొరికిన ఓ వుత్తరం యీ విషయాన్ని బయటపెట్టింది.

మాయమైన పోలీసులు!


తిరువేంద్రం పగోడ్ బరకాసుల్లో వుంచిన కేంద్ర రిజర్వు పోలీసు దళానికి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, మరో యిద్దరు కానిస్టేబుల్స్— వెరసి ముగ్గురు మొన్న 8వ తేదీ నుంచి కనుపించటం లేదట. వారితో పాటు రెండు తుపాకులు, రెండు పిస్తోళ్ళు, ఆరొందల తూటాలు కూడా మటుమాయమయ్యాయట—ఏమయ్యుంటుందిది?

* * *



దారితప్పి దారుణానికి బలైన తల్లీ బిడ్డా!

విజయవాడ దగ్గర వున్న గన్నవరం చేరడానికి బదులు ఒకామె తన పసిపిల్లాడితో— తూర్పు గోదావరి జిల్లాలో వున్న గన్నవరం చేరిందట. తను చేరవలసిన గన్నవరం అది కాదని దారిన కనుపించిన వారిని అడిగిందట. అయితే పొద్దుపోయింది. ఆ రాత్రికి యిక బస్సులు లేవు. రేపు తెల్లారి వెళ్ళరుగాని— రాత్రి ట్రావెలర్స్ బంగళాలో పడుకోండి. అని సలహా యిచ్చిన పెద్దమనిషి ఆ రాత్రి కొంతమంది (మొత్తం తొమ్మండుగురట)తో వచ్చి ఆమెను బలాత్కరించ బోయాడట. ఆమె అరచేసరికి, నోట్లో గుడ్డలు కుక్కి ఆ తొమ్మండుగురూ తమ వాంఛ తీర్చుకున్నారట. పాతం కమ్మి ఆమె అక్కడే మరణించిందట. ఆ శవాన్ని కాలవలో పారేసి, ఆ పసికందును ఏం చెయ్యాలో తెలీక— చంపేసి, కాళ్ళూ చేతులూ నరికి పొలాల్లో ఆ ముక్కలు పారేశారట. ఇది దారుణమా! అంతకన్నా యిక ఏ మాట వుపయోగించాలో కూడా తెలియదు కదా!




* * *

లాటరీలు— కేంద్రం పలుకుబడి?

మద్రాసు ప్రభుత్వపు లాటరీల ధర్మమాని నో వినమందుగురు సామాన్య కుటుంబీకులు లక్షాధి కారులుగానూ, చాలా మంది వేల, వందల అధిపతులు గానూ అయ్యారు. కానీ, ఈ రకంగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో సంబంధం లేకుండా 'మంచి'ని సంపాదించకూడదని, దీనివల్ల కేంద్రం పలుకుబడి తగ్గే ప్రమాదం వుందనీ, ఆ రకమైన లాటరీ హక్కులన్నీ కేంద్రానివేననీ శ్రీ రాజ గోపాలాచారి కేంద్రం తరపున కోప్పడ్డారు.

పెరుగుతున్న జనాభా

ఇటీవల చూసిన లెక్కల వల్ల ప్రపంచంలో రోజూ లక్షా ఏభై వేలమంది పిల్లలు పుట్టుక వస్తున్నారట. ఈ విధంగా పోతే మరో పదిహే డేళ్ళలో ప్రపంచ జనాభా రెట్టింపవుతుందట



1966 కంటె 67 లో జనాభా ఆరు కోట్ల యాభై లక్షలు పెరిగిందట. 67 నాటి జనాభా 342 కోట్లట! ఈ వివరాలు అమెరికా ప్రచు రించిన ఆ సందర్భమైన పుస్తకంలో వున్నాయి.

అతివృష్టి భీభత్సం

ఈ మధ్యన ఉత్తర బెంగాల్ ప్రాంతంలో వరదలు, అతివృష్టి, భయంకర రూపం దాల్చాయి. కొండ చరియలు విరిగి పడడం వల్ల వంతెనలు, రోడ్లు సర్వ నాశన మయ్యాయి. వెయ్యి మందికి పైగా మనుష్యులు, లెక్కకు మీరి పశువులు చనిపోయాయి. 3 వ తేదీ తెల్లవారే సరికి జాల్ పాయ్ గురి పట్టణమంతా నీటితో నిండిపోయిందట.

* * *


వరద బాధితులకు ఆహారం సరఫరా చెయ్యటానికి ఓ విమానం గాలిలోకి ఎగిరి అక్కణ్ణుంచి ఆహా రాన్ని ధనధన్ మని పడేసిందట. ఆ ఆహారం క్రింద పడిగి ఓ మూడేళ్ళ పసిపిల్ల మరణించడం ఓ పది మందుగురు తీవ్రంగా గాయపడడం జరిగాయి. కేంద్ర మంత్రి శ్రీ జగజ్జీవనరామ్, తదితరులూ విమానంలో వస్తారని ఎదురు చూస్తున్న గుంపును చూసి, వీళ్ళే వరద బాధితులనుకుని విమానంలోంచి ఆహారం వారి నెత్తిన పడేశారట వారు. ఆహారం లేక చచ్చేవారు చావగా, ఆహారం దెబ్బకు తట్టుకో లేక కూడా చనిపోయేలా చేస్తే ఎలాగ! పొరపాటే అయినా— ఆ పొరపాటు యిలాంటి వాటిల్లో వస్తే ఎలా!!

అడ్డంవచ్చిన గృహిణి పీకనులిమిన ఆడదొంగ!

శ్రీమతి ప్రమీలా బాబ్రవాల్ అనే ఆమె స్టేటు బ్యాంకు ఏజంటు భార్య శ్రీమతి హరీష్ చంద్ర్ అనే ఆమెను పీక నులిపి చంపేసిందట. శ్రీమతి ప్రమీల చుట్టుపక్కల యిళ్ళ వాళ్ళతో మంచిగా వుంటూ వారింట్లో దొంగతనాలు చేస్తుం దట. శ్రీమతి హరీష్‌చంద్ర యింట్లో దొంగ తనం చేసి, అడ్డమొచ్చిన ఆమెను పీక నులిపి చంపేసిందట. ఈమె (ప్రమీల) ఒక ఇంజనీరు భార్యట. పోలీసులకు ఆనక తను చేసిన నేరం ఒప్పు కుని, ఏఏ నగలు ఎక్కడెక్కడ అమ్మినదీ చెప్పిం దట— ఇది కాన్పూర్‌లో జరిగింది.

* * *

నీ కొడుకు ప్రవర్తన సరిగా లేదమ్మా అని పొరుగింటి భీమ్జీమూర్జి అనే ఆమెతో చెప్పిన వెనీబాయ్‌ని భీమ్జీమూర్జి గునపంతో పొడిచి చంపే సిందట. కొడుకు ప్రవర్తన బాగాలేదని అన్నం దుకు అంత శిక్ష! ఇది జునఘడ్‌లో జరిగింది.



లూప్ ల అవసరం?

కుటుంబ నియంత్రణ కుపయోగించే పరి కరాలు, గర్భ నిరోధక సామగ్రి యివన్నీ కుటుం బీకుల కన్నా పెళ్ళికాని వారికే చాలా ప్రయోజ నంగా వున్నాయట. వయసులోకి వచ్చిన పడుచులు తమకు ఏవిధమైన "గుర్తు" లేకుండా కామ వాంఛ తీర్చుకునేటందుకు యీ 'లూప్ ల వంటివి చాలా ఉపయోగంగా ఉంటున్నాయి. ఏపని చేసినా అందులో అర్థంకన్నా అనర్థమే ఎక్కువా! ఈ లూప్‌లతో యిప్పుడు మగవారికో లూప్ కని పెట్టారట. ఇది రెండు సెంటిమీటర్ల పొడవుతో చిన్న దైయిలా వుంటుందట. దీని ఉపయోగం యింకా తేలలేదు— తెల్సుకుంటేగా.



మెక్సికో ఒలింపిక్ పోటీలలో పాల్గొన్న జర్మన్ అమ్మాయిలు హాయిదీ రొజెంధాల్, పోర్ల హోల్జ్,



'బాగ్దాద్ గజదొంగ'లో రామారావు, జయలలిత.

<u>చిత్రసమీక్ష :</u>

బాగ్దాద్ గజదొంగ

బాగ్దాదుకి సంబంధించిన కథలు చిత్రాలుగా ఇదివరకు చాలావచ్చాయి. రామారావు గజదొంగగా, జయలలిత అతని ప్రియురాలుగా నటించిన ఈ చిత్రంకూడా చూసి బాగ్దాద్‌వీరుని సాహసోపేత గాథల్ని మరోసారి నెమరువేసుకోవచ్చు.

అబూ మంచి సాహసంకల వీరుడు. ఉన్నవాళ్ల కతను గజదొంగ, లేనివాళ్లకు పేరుడు. వజీర్‌కి పక్కలో బల్లెంలాగా వ్యవహరిస్తూ అతని దౌర్జన్యాన్ని అణచుతూ వుంటాడు. రాకుమారి నశీమ్ అబూ ప్రియురాలు. వజీర్ చెరనుండి తనతల్లిని,నశీమ్‌ని విడిపించేముందు అద్భుతమైన అబూ సాహస కృత్యాలు చూడతగ్గవి. అతను రాకుమారుడిగా గుర్తింపబడి సింహాసనాన్ని అధిష్టించినప్పుడు ఈ జానపద చిత్రం సర్వాంగ సుందరంగా ముగుస్తుంది. మాయగుర్రం, మాయతివాచీ — చిత్రానికి ఆకర్షణలు కూర్చాయి. హాస్యజంట ఆలీ గుల్నార్‌ల ప్రేమవృత్తాంతం మనోరంజకంగా వున్నది.

సాహసికుడైన అబూ పాత్రని యన్. టి. రామారావు చక్కని నేర్పుతో పోషించారు. జయలలిత ముద్దులొలకబోసే సంభాషణతో రాకుమారి నశీమ్‌గా నటించింది. ఆలీగా పద్మనాభం గుల్నార్‌గా గీతాంజలి సరికొత్త పోకడలో బాగా నవ్విస్తారు. వజీరుగా రాజనాల దుష్టపాత్ర పోషణలో తన నటనకి పదును పెట్టుకున్నాడు. తదితర ముఖ్యపాత్రలలో రేలంగి, అల్లు రామలింగయ్య, నల్ల రామ్మూర్తి, ముక్కామల, మిక్కిలినేని, పండరీబాయి మొదలైనవారు నటించారు.

టి. వి. రాజా సంగీతం బాగ్దాద్ చరిత్రలో లీనంచేసేలా కలిసిపోయి హృద్యంగమంగా వుంది. ఫోటోగ్రఫీ జి. కె. రాము, మాటలు సముద్రాల జూనియర్. మనోహరంగా నిర్మించిన పద్మగౌరివారిబాగ్దాద్ గజదొంగ దర్శకుడు యోగానంద్.

— సికరాజు

సినిమా

ప్రముఖనటుడు ఎన్. టి. రామారావుకు మనశ్శాంతి కరువైంది; ఇల్లు వదలి వచ్చేసాడు; ఎన్. టి. ఆర్. ను, జయలలిత తనువుండే గూడెంకు తీసికెళ్లింది; వాళ్లతో కలసి మెలసి వుంటూ. మంచివాడనిపించు కుంటాడు; గూడెంకు చైర్మన్ అవుతాడు; గూడెం వాళ్ల శ్రేయస్సు కోసం పాటు పడ్డాడు జయలలిత రామారావు కు క్యారియర్‌లో ప్రతిరోజు భోజనం తెచ్చి వడ్డించేది; చనువుగా వుంటూ, రామారావును కంటికి రెప్పలా చూచుకుంటూ వుంటుంది. ఇలా వుండగా ఒకరోజు రామచంద్రరావు అక్కడికి వస్తాడు; 'పూరక రారు మహోత్సవము' — అదేవిధంగా రామారావుకు ఒకపెళ్లి సంబంధం తెచ్చాడు; కానీ ఎన్. టి. ఆర్. తనకు వచ్చిన పెళ్లి ఒకటుందని, రామచంద్రరావును పంపి వేస్తాడు. వీళ్లిద్దరి సంభాషణను విన్న జయలలితకు కోపం వచ్చింది. ఉగ్ర మూర్తితో ప్రత్యక్షమౌతుంది; ఆమె వాలకాన్ని రామారావు చూస్తాడు; ఆమెను పరిహాసిస్తాడు; సమీపించి యేంచేసాడో తెలుసా?

రామారావు: ఏం జయా, ఆట్లా వున్నావేం?



'పేదరాశి పెద్దమ్మకథ'లో రాజసులోచన.

జయలలిత: ఎట్లావుంటే నీకేం; నువ్వు చేసేపనికి కడుపు మండిపోతుంది.

రామారావు: ఇప్పుడేం జరిగిందని?

జయలలిత: యింకేం జరగాలి; నేనొకదాన్ని వున్నానని మరచిపోయావుగా. అంటుంది. కోపంలోవున్న జయలలితను రామారావు ఓదారుస్తాడా? జయలలిత, రామారావును ప్రేమించిందా? అన్న సందేహం కల్గడం సహజం; మీ సందేహాలు తీరాలంటే 'కథానాయకుడు' చిత్రం చూడండి; శ్రీ హేమాంబధరరావు దర్శకత్వంలో చక్కగా తయారవుతున్న యీ చిత్రానికి శ్రీ గోపాలక్రిష్ణ నిర్మాత.

శ్రీ ముళ్లపూడి రమణ కథకు, భమిడిపాటి రాధాక్రిష్ణ చక్కటి సంభాషణలను వ్రాసారు; శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం ద్వారా కళా దర్శకుడు బి. ఎన్. కృష్ణచేసిన సెట్లు మీకళ్లను మిరుమిట్లు గొల్పుతాయి; అలాగే టి. వి. రాజు కూర్చిన సంగీతం మీ మనస్సుకు తియ్యదనాన్ని అందిస్తుంది.' కథ బిగువైనది; నేటి సంఘానికి కావలసినది అని నేను భావిస్తున్నాను. చిత్రం విడుదలయితే మీరూ యిలాగే భావించగలరని వూహిస్తున్నాను.

పుష్కరాల మహాత్మ్యం

ఆంధ్ర దేశంలో పుష్కరాలకున్న మహాత్మ్యం, అందులో పాల్గొనడానికి వెళ్లే జన సందోహం మీ వూహకందని విషయం కాదనుకుంటా; పుష్కరాలకు వెళ్లాలనేది ఆశ అందరికీ వుంటుంది; కానీ వెళ్లడానికి అవకాశం అందరికీ వుండదు; డబ్బు లేక పోలేనివాళ్లు కొందరయితే వ్యవధిలేక పోలేనివాళ్లు మరి కొందరు; అందరూ కృష్ణా పుష్కర మహాత్మ్యాన్ని తనివితీరా చూసే అదృష్టాన్ని అవకాశాన్ని డాక్యుమెంటరీల దుర్గారావు కల్గిస్తున్నాడు. దుర్గారావు కథను విన్పించాడు. నేను విన్నదాన్ని మీకు కూడా చెప్తాను;

కృష్ణా పుష్కరాలకు అమ్మ, కూతురు వస్తారు; కూతురంటే చిన్నపాప అన్నమాట. పుష్కరాలను చూడడానికి వేలాది జనం వస్తారుగా; ఆ గుంపులో అమ్మ ఒకమూల, కూతురు ఒకమూలగా విడిపోతారు; అన్నెం పున్నెం యెరుగని పాపాయి తన అమ్మను



'బందిపోటు దొంగలు'లో కాంచన.

వెతుక్కుంటూ వూరంతా గాలిస్తుంది; వీదిలో వచ్చేపోయే బండ్లు; ముక్కూముఖం తెలియని మనుష్యులు, లోకం తెలియని అమ్మాయి—యిదీ కథ; పాపను పోగొట్టుకున్న తల్లి ఆవేదన, అమ్మను విడిచిపోయిన పాపాయి ఆందోళన తీరిపోయి తల్లీ, కూతుళ్లు కల్సుకుంటారా? లేక యెడబాటును జీవితాంతం అనుభవిస్తారా అనేదే మనం తెల్సుకోవలసింది; దుర్గారావు చిత్రంలో చూపించదల్చుకున్నది; ఈ చిత్రానికి 'కృష్ణా పుష్కరమహిమ' అని పేరు పెట్టాడు; కథ తనదే; సంభాషణలు పద్మాదివి; సంగీతం 'అశ్వద్దామ'ది; కెమెరా చంద్రూది అని దుర్గారావుచెప్పాడు. ఈ చిత్రంయొక్క షెడ్యూలు శ్రీ నిడమర్తి సత్యం పూజ సలపడంతో ప్రారంభమైంది; ఇప్పటికి 8 రీళ్ల చిత్రం తయారైంది; 'కృష్ణా పుష్కర మహిమ'తో 'పాశుపతాస్త్రం'ను దుర్గారావు జోడించిన వైనాన్ని నేను వ్రాస్తే మీకు అతిశయోక్తిగా వుంటుంది; చిత్రం చూసినప్పుడు మీకే తెలుస్తుంది; శివుడుగా ప్రభాకరరెడ్డి, అర్జునుడిగా హరనాథ్ నటిస్తారు; శివుడికి నాల్గు పద్యాలు, పాండవ మధ్యమునికి ఐదు పద్యాలు వుంటాయి; ఈ పద్యాలను పి. బి.

సినిమా డైరీ


● బాలా ప్రొడక్షన్స్ నిర్మించిన "బంగారు సంకెళ్లు" నవంబర్ ఒకటో తేదీన పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదలౌతుంది. శ్రీ జి. రామినీడు దర్శకత్వంలో జమున, హరనాద్, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రావికొండలరావు, కాకరాల, రమాప్రభ, టి. జి. కమలాదేవి మరియు జి. వరలక్ష్మి ప్రధాన పాత్రలను పోషించారు. ఈ చిత్రాన్ని శ్రీ వి. సత్యనారాయణ నిర్మించారు.

● మధు పిక్చర్స్ తెలుగులో నిర్మిస్తున్న "పందెయం" యొక్క ప్యాచ్‌వర్కు మద్రాసు త్యాగరాయనగర్‌లోని తిరుమూర్తి వీధిలో జరిగింది. ఇందులో కృష్ణ, శోభన్‌బాబు, నాగభూషణం పాల్గొన్నారు. శ్రీ తాతినేని రామారావు డైరెక్టు చేస్తున్న యీ చిత్రానికి శ్రీ పి. మల్లికార్జునరావు నిర్మాత.

● శ్రీ యోగానంద్ నిర్దేశకత్వంలో నిర్మితమయిన "బాగ్దాద్ గజదొంగ" చిత్రం ఛాయల ఫిలింస్‌ద్వారా అక్టోబరు 24 న ఆంధ్రాలో విడుదలయింది. జయలలిత, రామారావు, నాయికీ నాయకులుగా నటించారు.

● నటుడు శ్రీ టి. ఎల్. కాంతారావు నిర్మిస్తున్న జానపద చిత్రంయొక్క అవుట్‌డోర్ షూటింగు అక్టోబరు 18 నుండి 20 వరకు సెంజి దగ్గర జరిగింది. రాజశ్రీ, కాంతారావు పాల్గొన్నారు. శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రం జ్యోతి ఫిలింస్‌ద్వారా విడుదలౌతుంది.

● శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకత్వం నిర్వహించిన "రాజా—అవుర్—రంక్" హిందీ చిత్రం ఉత్తర హిందూస్థానులో విజయఢంకా మోగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.



'సూర్య ఆర్ట్‌పిక్చర్స్' చిత్రంలో ఒక దృశ్యం

శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం పాడారు. ఈ చిత్రం జనవరి నెలలో మీ ముందు వుండేవిధంగా దుర్గారావు షెడ్యూలు వేసుకున్నాడు.

సినిమా

సంఘ విద్రోహులకి సింహ స్వప్నం

కాంతారావు జానపదచిత్రాల్లో రాణించి నంతగా సాంఘికాల్లో ప్రేక్షకుల్ని రంజింప



'దేవుడుయిచ్చినభర్త'లో జూనియర్ కాంచన, సత్యనారాయణ.

చెయ్యలేడు అని భావించేవారికి మాడరన్ థియేటర్స్ 'ఎవరు మొనగాడు' చిత్రం వాళ్ల అభిప్రాయం తప్పు అనిపిస్తుంది. కాంతారావు జానపదచిత్రాల్లో కత్తిపట్టినా ప్రజారక్షణకే; సాంఘికంలో పిస్టలు పట్టినా సంఘక్షేమానికే; నేడు సంఘంలో తాండవంచేస్తున్న అన్యాయాన్ని, అక్రమాన్ని అరికట్టే నాయకుడిగా 'ఎవరు మొనగాడు' చిత్రంలో గంభీరంగా నటించి, సంఘ విద్రోహులకు సింహస్వప్నం అవుతాడు; కర్తవ్య నిర్వహణలో ఉన, మన అన్న మాటలు లేవు అనినిరూపించే పోలీస్ యిన్‌స్పెక్టర్‌గా హుందాగా నటించి; మీచేత సెభాష్ అనిపించుకునేట్టు కాంతారావు తన పాత్రలో జీవించాడు అనే చెప్పాలి. తమిళ చిత్రంలో మనోహర్ ధరించిన పాత్రను చూసాను; కాంతారావు నటించిన భూమికను గమనించాను; ఇద్దరి నటనలో యిసుమంతయినా పోలిక లేకపోయినా, ఆ పాత్రను యిద్దరూ వేర్వేరు పద్ధతుల్లో మలచుకొని, ఆ పాత్రకు పరిపూర్ణ న్యాయం చేకూర్చారనే చెప్పాలి; ప్రతి సన్నివేశంలో సస్పెన్స్ వుంటూ మనల్ని వుక్కిరి బిక్కిరి చేసేవిధంగా ఆర్. సుందరం డైరెక్టు చేసాడు; రాజశ్రీ సాహిత్యానికి వేదా సంగీతం సరిపోయింది; చిత్రంలో వచ్చే పాత్రలు కాంతారావు, రామమోహన్. చలం, ప్రభాకరరెడ్డి. సత్యనారాయణ, త్యాగరాజు, రామదాసు, జానకి, రాజశ్రీ, మీనాకుమారి, రాజేశ్వరి, మాష్టర్ రాజా తమ సహజ నటనా వైదుష్యంతో వొప్పించి, మిమ్మల్ని మెప్పించేందుకు ప్రయత్నించారని చెప్పాల్సి వుంటుంది; సేలంలో నిర్మించబడ్డ యీ చిత్రాన్ని మనకు చూపించే బాధ్యతను నవయుగా ఫిలింస్ చేసుకున్నారు.

సెట్స్‌మీద సినిమాలు

సెట్స్‌పైనున్న చిత్రాలనుగూర్చి మీకు తెలుసుకోవాలని వుంటుందిగ; ప్రతివారికి వారి అభిమాన నటీనటులు నటించే చిత్రాలను అప్పటి కప్పుడు తెల్సుకోవాలని వుంటుంది; మీ కోరికను తీర్చడమే నా ధర్మం. ఇప్పుడు సెట్స్‌పైనున్న వివిధ చిత్రాలను గురించి మీకు తెలియ చేస్తున్నాను.

నవశక్తి బ్యానర్‌లో మీకు హైద్రాబాద్

మూవీస్ నిర్మాతగా పరిచయం అయిన గంగాధరరావు 'నిండు సంసారం' చిత్రాన్ని సి. ఎస్. రావ్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. కృష్ణకుమారి, రామారావు, నాయకీనాయకులు. ఇతర ప్రధాన పాత్రలను ప్రభాకరరెడ్డి, ఎస్వరలక్ష్మి, నాగయ్య, రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి, జగ్గారావు, జయకృష్ణ, అనిత, హేమలత, శంకరలక్ష్మి పోషించారు ఈ చిత్రానికి పినిశెట్టి రచయిత; వేణు సంగీత సారథి; చిత్రం యొక్క షూటింగు దాదాపు పూర్తయింది; ఈ చిత్రాన్ని మీకు చూపించే బాధ్యత జోతి ఫిలింస్ తీసుకున్నారు.

సురేష్ పిక్చర్స్‌లో భాగస్వాములుగా వుండిన సుబ్బారావు, రాజేంద్ర ప్రసాద్‌లు, ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులతో కలిసి స్థాపించిన సంస్థ మాధవి పిక్చర్స్, వీరి మొదటి చిత్రం సారధి స్టుడియోలో శరవేగంతో తయారవుతుంది. ఈ చిత్రానికి 'బందిపోటు దొంగలు' అని పేరు పెట్టారు, కథలో కొత్తదనం కన్పిస్తుంది; షేకింగ్ వుత్సుకతను కల్గిస్తుంది. సంగీతం శ్రావ్యంగా వుంది, కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో నవరస భరితంగా తయారవుతున్న యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, జమున, జగ్గయ్య, కాంచన రంగారావు, గుమ్మడి నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, ముక్కామల, త్యాగరాజు, భీమరాజు, కె. వి. చలం, రమాప్రభ. సూర్యకాంతం, కె.టి. రుక్మిణి, ఉషాకుమారి పోషించారు, ఈ చిత్రం యొక్క సంభాషణలను నంది, సంగీతాన్ని పెండ్యాల, కళను కృష్ణారావు సూరన్న, నృత్యాన్ని చిన్నీ సంపత్. కెమెరాను వెంకటరత్నం, ఎడిటింగును మార్తాండ్ ప్రక్కముంగా సమకూర్చారు; ఈ చిత్రం లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలౌతుంది.

తమిళంలో 'పందయం' పేరుతో విడుదలయిన చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు చూపించే బాధ్యతను పి. మల్లికార్జునరావు తీసుకున్నారు; తాతినేని రామారావు దర్శకత్వంలో షూటింగు జరుపుకుంటుంది; ముఖ్య పాత్రలను శోభన్‌బాబు, కృష్ణ, విజయనిర్మల, నాగభూషణం, చలం, గీతాంజలి, త్యాగరాజు, జగ్గారావు పోషిస్తున్నారు; భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలను వ్రాసారు; కోదండపాణి సంగీతాన్ని నిస్పించారు.


'శ్రీరామ కథ'లో ఒక దృశ్యం

శ్రీ రాజ్ ఆర్ట్సు ఫిలింస్ కె. ఎస్. గోపాలకృష్ణన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంయొక్క షూటింగు కర్పగం స్టుడి


ఎవరు మొనగాడు'లో రాజశ్రీ, రాంమోహన్.



'కలసినమనసులు'లో వాణిశ్రీ, భారతి.

సినిమా

యోలో పదమూడు రీళ్ళు తయారైంది. సుంకవల్లి నిర్మిస్తున్న యీ చిత్రంలో ఎన్. టి. రామారావు, సావిత్రి, కృష్ణ, విజయనిర్మల, శోభన్‌బాబు, షీలా, నాగభూషణం, పుష్పకుమారి, రాజబాబు, మీనాకుమారి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. కె.ఎస్. గోపాలకృష్ణన్ వ్రాసిన కథకు, భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలను వ్రాసారు; టి. వి. రాజు స్వరకల్పన చేసారు; కెమరాను సంపత్, ఎడిటింగును దేవరాజన్ నిర్వహిస్తున్నారు.

గ్రామాభ్యుదయమే దేశ సౌభాగ్యమని చెప్పిన పూజ్య బాపూజీ మాటలకు సుగంధీ పిక్చర్స్ 'గ్రామదేవతలు! రూపకల్పన చేసిందనే చెప్పాలి. పాలగుమ్మి పద్మరాజు చిక్కటి సంభాషణలు, చక్కటి సన్నివేశాల ద్వారా మీ కళ్ళకు కట్టేటట్లు పి. ఎస్. రావ్ దర్శకత్వం చాటుతుంది. చిత్రం యొక్క సంగీతాన్ని పెండ్యాల, ఛాయాగ్రహణాన్ని అన్నయ్య, వెంకట్, కూర్పును సంజీవి, కళను సూరన్న, నృత్యాన్ని చిన్ని, సంపత్ నిర్వహించిన ఈ చిత్రంలో కీర్తిశేషులయిన చదలవాడ అందించిన హాస్యం ప్రేక్షకుల్ని గిలిగింతలు పెట్టితీరుతుంది. ఈ చిత్రంలో కన్పడే పాత్రలను జగ్గయ్య ఎం. పి; ప్రభాకరరెడ్డి, రేలంగి. చలం, రాజబాబు, అల్లు రామలింగయ్య, రాజసులోచన, రాగిణి, ఉషాకుమారీ పోషించారు. నవంబరులో విడుదలకానున్న ఈ సందేశాత్మక చిత్రాన్ని బాబు అండ్ బాబు నిర్మించారు.

డి. బి. ఎన్, అండ్ దేగా ఫిలింస్ నిర్మిస్తున్న 'అన్నదమ్ములు' చిత్రం యిప్పటికి పది రీళ్ళు తయారైంది; ఈ చిత్రకథను ఎం. టి. వాసుదేవన్‌నాయర్ వ్రాసారు. సంభాషణలను భమిడిపాటి రాధాకృష్ణ సమకూర్చారు; సంగీతాన్ని కె. వి. మహదేవన్, ఛాయాగ్రహణాన్ని వి. ఎస్. ఆర్. స్వామి, కళను కళాధర్, నృత్యాన్ని పసుమర్తి కృష్ణమూర్తి, తంగప్ప, కూర్పును బి. గోపాలరావు పరిరక్షిస్తున్న ఈ చిత్రానికి వి. రామచంద్రరావు దర్శకుడు; ఆంధ్రలో శ్రీ ఫిలింస్‌ద్వారా విడుదలకానున్న యీ చిత్రాన్ని డి. బి. నారాయణ, డి. రామగోపాలరెడ్డి నిర్మిస్తున్నారు.

గౌరి ఆర్ట్స్ ఫిలింస్ 'దేవుడిచ్చినభర్త' చిత్రం షూటింగు గోల్డెన్ స్టుడియోలో ప్రతిరోజూ జరుగుతుంది; స్త్రీలు యెలా వుండాలి, వారి కర్తవ్యం యేమిటి, పురుషులపట్ల స్త్రీ ఆచరించవలసిన ముఖ్య విధు లేమిటి అనెడి ఉత్తమలక్ష్యాన్ని పాలగుమ్మి పద్మరాజు తన కలంద్వారా కనుబర్చారు; ఉత్తమ సందేశాన్ని యిచ్చే ఆ కథను వెండితెరకెక్కించి మనకు చూపించే

మీకు తెలుసా?

సంగీత దర్శకుడు టి.వి. రాజు దీపావళి రోజున పుట్టాడు.

నటి భారతి అమెరకానటివలె తన శరీరాన్ని కాపాడుకుంటూవుందని ఇటీవల భరణి స్టుడియోకి వచ్చిన అమెరికన్లు వివరించారు.

ఎం. జి. రామచంద్రన్, వైజయంతిమాల కలిసి నటించిన ఒకే ఒక చిత్రం 'బాగ్దాద్ దొంగ'.

పద్మశ్రీ నాగేశ్వరరావుకు భార్యగానో, ప్రేయసిగానో నటించని కథానాయిక దేవిక అని మీకు తెలుసా ?

నటి కె. ఆర్. విజయ దూరప్రయాణం చెయ్యాలనుకుంటే తన దగ్గరవున్న హెలికాప్టర్‌ను ఉపయోగిస్తుంది.

నటి భారతి శాస్త్రోక్తంగా, రాగయుక్తంగా పాడగలదట.



శ్రీరాజ్ ఆర్ట్సుఫిలింస్ ప్రొడక్షన్ నెం. 1లో కృష్ణ, విజయనిర్మల, సావిత్రి, రామారావు


ఆబాలగోపాలం ఆనందిస్తున్నారు!





'పెళ్ళి రోజు'లో జమున

వినిని ఎస్. భావనారాయణ గైకొన్నారు; ఇంతవరకు రచయితగానే పేరెన్నికగన్న పద్మరాజు, బిజీనిర్మాతగా మన్ననగొన్న ఎస్. భావనారాయణ కలసి 'దేవుడిచ్చిన భర్త' చిత్రాన్ని ప్రేక్షకజనరంజకంగా డైరెక్టు చేసారు. ముఖ్యపాత్రలను కాంతారావు, రాజశ్రీ, జయంతి, జయలలిత, రాజబాబు, సత్యనారాయణ, వి. వి. సుబ్బారావు (జూనియర్), కాశీనాథ్ తాతా పోషించారు: ప్రముఖ సంగీతదర్శకులకు సహాయకుడిగా వుంటున్న అప్పలరాజును సంగీత సారథిగా నియమించి, మీరు మెచ్చేవిధంగా అతనిచే కొన్ని పాటలను ట్యూన్ చేయించారు; అసూయాద్వేషాలు, నీలాపనిందలు వెక్కిరింపులు, వేళాకోళాలు వ్యక్తిపతనానికి దోహదంచేస్తాయి అనెడి పరమ సత్యాన్ని 'దేవుడిచ్చిన భర్త' నిరూపిస్తుంది. పూర్ణా పిక్చర్స్ రిలీజ్ చేస్తారు.



'చింతకాపురం'లో విజయలలిత, ప్రభాకరరెడ్డి

ఎస్. భావనారాయణ గోల్డెన్‌లో నిర్మిస్తున్న మరొకచిత్రం 'లవ్–ఇన్ ఆంధ్రా'. ఈ చిత్రాన్ని రవి అనెడి కొత్త దర్శకుడు డైరెక్టు చేస్తున్నాడు; కృష్ణ, విజయనిర్మల, రాజనాల, త్యాగరాజు, విజయలలిత, రాజబాబు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. సత్యం సంగీతాన్ని, హనుమంతరావు కూర్పును నిర్వహించే ఈ చిత్రం కూడా పూర్ణాపిక్చర్స్ ద్వారా విడుదలౌతుంది.



'బాగ్దాద్ గజదొంగ'లో
ఎన్. టి. రామారావు.

—శ్రీనివాస్

చిత్తూరు జిల్లా రచయితల మహాసభలు

చిత్తూరు శ్రీ రామవిలాస సభాభవనంలో అక్టోబర్ 12 వ తేదీ నుండి 14 వ తేదీవరకు జరిగిన చిత్తూరుజిల్లా రచయితల మహాసభలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 75 మంది ప్రతినిధులు వచ్చారు. అందులో హోసూరు శాసన సభ్యులు శ్రీ కోదండరామయ్యతోపాటు మదరాసు, మైసూరు రాష్ట్రాల నుండి కూడ ప్రతినిధులు విచ్చేశారు.

12 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవానికి శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అధ్యక్షత వహించారు. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రారంభోపన్యాసం చేశారు. మహాసభల కన్వీనరు శ్రీ ఎస్. మునిసుందరం నివేదికను సమర్పించారు. ఈ సభలు ముందుముందు మరీ ఉన్నతస్థాయిలో జరుపాలని ఆహ్వానసంఘసభ్యులు శ్రీ పాటూరు రామలింగారెడ్డి వక్కాణించారు. ఈ సభల అవసరాన్ని గూర్చి వివరిస్తూ శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు జిల్లాలో పూర్వంనుండి ప్రసిద్ధిగాంచిన కవులను, రచయితలను పేర్కొని వారి సాహిత్యకృషిని ప్రస్తుతించి, వారివలె విశ్వశ్రేయస్సును కూర్చే రచనలు చేయాలని ఉద్బోధించారు.

ఆనాటి సాయంత్రం వివిధవిషయాలపై గోష్ఠులు ప్రారంభమైనాయి — 'పరిపాలన బోధనాభాషగా తెలుగు' అన్న చర్చకు ఆచార్య జి. యన్. రెడ్డి, 'సాహిత్య విమర్శ—దాని స్థానం' అనే చర్చకు శ్రీ ఆర్. యస్. సుదర్శనం, 'ప్రజాసామాన్యము—పఠనాసక్తి' అను చర్చకు శ్రీ కె. రామకృష్ణ, 'నేటి రచయిత—అతని సమస్య' అన్న చర్చకు శ్రీ వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కథా సాహిత్య చర్చకు శ్రీ మధురాంతకం రాజారాం, ఆధునిక కవితకు శ్రీ నూతలపాటి గంగాధరం కన్వీనర్లుగా ఉండి మూడుపూటలు చర్చలు జరిపి నివేదికలను తయారు చేశారు.

శ్రీ వి. రఘునాథరెడ్డిచే రచింపబడిన 'పల్లెపడుచు' కావ్యావిష్కరణ శ్రీ బి. రామకృష్ణరాజుగారు రానందున శ్రీ తిరుమల రామచంద్ర అధ్యక్షతన జరిగింది. శ్రీ వాసిలి వెంకటలక్ష్మి నరసింహారావు శ్రీ వి. వెంకటసుబ్బయ్య, శ్రీ నాగిరెడ్డి కావ్యసమీక్ష గావించారు. కవికి సన్మానము జరిగింది.

రాత్రి జరిగిన అవధాన సమావేశానికి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ గౌరి పెద్దివారు జనరంజకంగా అవధానం చేశారు. ఈ కార్యక్రమాల సమావేశకర్త శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు.


మరునాడు శ్రీ బూదూరు రామానుజులురెడ్డిగారి అధ్యక్షతన శ్రీ పుట్టపర్తివారు 'జనప్రియ రామాయణం' కావ్యగానం చేశారు. వెంటనే జరిగిన సారస్వత సభ ప్రసిద్ధ విమర్శకులు శ్రీ ఆర్. యస్. సుదర్శనంగారి అధ్యక్షత వహించారు. పాండురంగ మాహాత్మ్యమును గూర్చి శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, నవలాసాహిత్యమునుగూర్చి శ్రీమతి కె. రామలక్ష్మి ప్రసంగించారు. రాత్రి జరిగిన కవి సమ్మేళనానికి శ్రీ ఆరుద్ర అధ్యక్షత వహించారు. 25 మంది కవులు తమ రచనలు వినిపించారు. ఈ కార్యక్రమాల సమావేశకర్త శ్రీ పాటూరి రామలింగారెడ్డి.

మూడవరోజు మధ్యాహ్నం శ్రీ సుదర్శనంగారి అధ్వర్యమున వివిధవిషయాలపై జరిగిన గోష్ఠుల నివేదికలను కన్వీనర్లు మహాసభకు సమర్పించారు.

రాత్రి జరిగిన ముగింపు సమావేశానికి విద్వత్కవికుల తిలక శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులుగా శ్రీ టి. యన్. నాగిరెడ్డిగారు శ్రీరాములురెడ్డిగారిని సన్మానించారు. ఈ సభలో శ్రీ సుదర్శనం, శ్రీ మధురాంతకం రాజారాం, శ్రీ అప్పిరెడ్డి, శ్రీ కె. యన్. కోదండరామయ్య, శ్రీ బూదూరు రామానుజులురెడ్డిగార్లకు మహాసభల సారథ్య సంఘం సన్మానం చేసింది. ఈనాటి సమావేశ కర్త శ్రీ కె. రామస్వామి అయ్యంగారు.

మొత్తంమీద ఈ సభలలో ఆరు విషయాలపై చర్చలు జరిపి నివేదికలు తయారుచేయడం జరిగింది. 17 మంది కవులు, రచయితలకు సన్మానాలు జరిగాయి. ఒక కావ్యావిష్కరణ, మూడు కావ్యగానాలు, ఒక అష్టావధానం ఒక కవిసమ్మేళనం ఒక సారస్వత సభ, ఒక సన్మానసభ నిర్వహింపబడినాయి. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

(ఓ. వి.)



1968 అక్టోబరునెల 12, 13, 14 తేదీలలో చిత్తూరులో జరిగిన చిత్తూరుజిల్లా రచయితల మహాసభల రెండవనాటి సమావేశంలో ప్రసంగించిన శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం, చేవర్తిస్తాడు కృతజ్ఞత తెలుపుతున్న మహాసభ కన్వీనర్ శ్రీ ఎస్. మునిసుందరం.



ధర్మపురం ఒక మారుమూల గ్రామం. ఇది దక్షిణప్రాంతంలో సారవంత మయిన భూభాగానికి చెందినదే అయినప్పటికీ ఆ గ్రామం అంత సంపన్నమయినది కాదనే అనాలి—కనీసం ఈ కథ జరిగిన కాలానికి. దీనికితోడు అక్కడ దయాళన్ అనే పెద్ద భూస్వామి ఒకతను ఉండేవాడు. అతను మాత్రం పేదవాడు కాడు. ఉన్నదున్నట్లు చెప్పాలంటే ధనవంతుడి కిందే లెక్క. ధనంతోబాటు అతనికి మంచి పలుకుబడి ఉండేది. పంచాయతీ, సహకార సంఘాలు అతని చేతికిందే ఉండేవి. మనిషికూడా కోపిష్టి. అందుకనే అతన్ని ఎదిరించ టానికి ఆ గ్రామంలో ఎవరూ సాహసించే వారు కారన్నా అతిశయోక్తి కాదు. దయాళన్ క్రమంగా తన ఆస్తి పెంచుకుంటు న్నాడు...

లింగమ్ ఒక సంఘ సేవకుడు. ఆ ఊరికి అంతకిముందే వచ్చాడు అక్కడి పరిస్థితిని అర్థం చేసుకున్నాడు. దయాళన్‌ని కలుసుకుని పేదవారిని కనికరించ మని కోరుకున్నాడు.

'నేనేమన్నా వాగిపాముకు తినేస్తున్నానా? పేదవా రెందరికో ఎంతో మేలు చేశాను. వారు తమంత కొంచెం కష్టపడి సంపాదించటం అలవాటు చేసుకోవాలి కదా!' అన్నాడు దయాళన్. 'నువ్వు చిన్నవాడివి. నీ కెన్నో విషయాలు తెలీవు ఇక్కడ లేని పోని గొడవలు తెచ్చిపెట్టక!'

'గొడవలు నేనెందుకు తెచ్చి పెడ్తానండీ, ఇక్కడి జనానికి సేవచేద్దామని వచ్చాను కాని,' అని సమాధానం చెప్పాడు లింగమ్.

'ఓహో అలాగా! నువ్వు తెగించిన వాడిలా కనిపిస్తున్నావు. ఎందుకయినా మంచిది. వొళ్ళు దగ్గిర పెట్టుకోటం మంచిది. తర్వాత నీ ఇష్టం...'

'మీ దయ!' అని వెళ్ళిపోయాడు లింగమ్.

ఆ తర్వాత గ్రామంలో ఒక చిల్లర కొట్టు తెరిచాడు. లాభం లేకుండా అన్ని రకాల వస్తువులూ గ్రామవాసులకి అమ్మే వాడు. త్వరలోనే లింగమ్ ధర్మపురమ్ పేదజనానికి అత్యంత ఆప్తుడయి పోయాడు. ఇది దయాళన్‌కి నచ్చలేదు...

ఒకనాటి సంజెవేళ. కొందరు వ్యక్తులు లింగమ్ అంగడికివచ్చి అతనిమీద కలియబడ్డారు. ఈ ముఠా నాయకుడు దయాళన్ అని వేరే చెప్పక్కరలేదు. దయాళన్ స్వయంగా తనే కత్తిపెట్టి లింగాన్ని పొడిచాడు. అతను వెంటనే మరణించాడు.

పోలీసు కేసయింది. ఈ అఘాయిత్యాన్ని చూసినవారు ఎందరో ఉన్నారు. లింగమ్ అభిమానులు కొందరు సాక్ష్యం ఇచ్చారు. సెషన్స్ జడ్జిగారు 302, ఐ. పి. సి. కింద, దయాళన్‌ని నేరస్థుడి కింద ప్రకటించి, మరణశిక్ష విధించారు. మిగిలినవారికి కొందరికి కారాగృహ నివాసం శిక్షలు విధించారు...

దయాళన్ హయికోర్టుకి అప్పీలు చేసుకున్నాడు. ముద్దాయిపక్షం లాయరు, 'ఈ సంఘటన జరిగినవేళ సరయిన వెలుగు లేదు. ఆ కొట్టులో పెట్రోమాక్స్ లాంతరు వెలుగుతోంది. వచ్చినవారిలో ఎందరికో లాంతరు కొనేశక్తి కూడాలేదు. లింగానికి కూడా లాంతరు లేదు. సరిగ్గా ఈ వేళప్పుడే లాంతరు ఎందుకు వెలుగుతూ ఉండివుండాలి? అసలు దాడిచేసిన ముఠా లాంతరు వెలుగుతూవుంటే చూసి ఊరుకుంటారా? దానిని పగలకొట్టేవారుకదా! ఆ మసకచీకట్లో ఎవరు ఎవరిని పొడిచారు ఎలాగు కనబడుతుంది? కాబట్టి పెట్రోమాక్స్ లాంతరుని నేరం జరిగిన తర్వాత పెట్టి దొంగసాక్ష్యం ఇవ్వటం జరిగిందని ఊహించవలసివస్తున్నది. దయాళన్‌కి ధర్మపురంలో శత్రువులు ఉన్నారు. వారి ద్వేషాన్ని లింగమ్ తన ప్రచారంవల్ల మరింత పెంచాడు. ఈ సందర్భంలో దయాళన్ నేరం రుజువుకాలేదని తెలుస్తున్నది' అని వాదించాడు.

దయాళన్ నిర్దోషి అని హైకోర్టు నిర్ణయించింది. అతనికి మరణశిక్ష తప్పింది.

దయాళన్ స్వగ్రామానికి తిరిగి వెళ్ళిపోయాడు! ఒక అతన్ని పట్ట పగ్గాలు లేకపోయాయి! తనకి ఎదురుగా సాక్ష్యం ఇచ్చినవారిని ఎన్నో విధాల బాధించటం ప్రారంభించాడు. ఇంకెక్కడి 'ధర్మం', ఇంకెక్కడి 'దేవుడు' అని వాపోయారు కొందరు గ్రామస్థులు...


ఒకనాడు దయాళన్ పొలం వెళ్లాడు. అక్కడ ఏదో పని పురమాయిస్తూవుండగా అతన్ని ఒక తాచుపాము కాటేసింది!

విచిత్రం ఏమిటంటే ఆరోజే అతనికి సెషన్స్ జడ్జిగారు ఉరిశిక్ష వెయ్యాలని నిశ్చయించినరోజు.

'దైవోపహతుడు!' అన్నారు గ్రామస్థులు.

—'యు'

[ఇది నిజంగా జరిగిన కథ. పేర్లు మాత్రం మార్చటం జరిగింది. 'దయాళన్'ని రచయిత 'యు' కలిశారు కూడా. —సం.]



పుస్తకాలు

పిచ్చేశ్వరరావు కథలు

కథల సంపుటి. రచయిత: కే. శే. అట్లూరి పిచ్చేశ్వరరావు, ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఏలూరురోడ్డు, విజయవాడ—2 పేజీలు 204 కథలు 21. వెల రూ. 3—00.

తెలుగు దేశంలో వచ్చే కథల్లో సాధారణంగా ఉండే లక్ష్యం ఈ కథలన్నింటిలో అంతస్సూత్రం లాగా వుంది. ఏ కథకు ఆ కథ ఒక ఉత్తమ రచన కాక పోవచ్చును గానీ, ఒక ఉత్తమలక్ష్యం — రచయిత దృష్టిలో— ప్రేరేపించిన భావాలు రూపుదిద్దుకొన్నవి కథలు.

ప్రతిభ, పాఠకులలో ఆలోచనను రేకెత్తిస్తుంది. అంతవరకు రచయిత లక్ష్యం సిద్ధి పొందినట్టే! ఈ కథలు చదవటానికి కొంత గుండె ధైర్యం కావాలి. లేనివాళ్ళు ఈ పుస్తకం తాకనక్కర లేదు.

సంఘ అభ్యుదయం, కొంచెం చైతన్యం గూర్చి ఏ రచన అయినా వుంటే, అభ్యుదయ కమ్యూనిస్టు సాహిత్యం అని బెదిరే తరహా పాఠకులు ఎవరైనా వుంటే, ఈ పుస్తకం మరింత అన్యాయంగా, చైతన్యం పొదివి పుచ్చుకున్నది కాబట్టి చెప్పడమయింది, జాగ్రత్తపడమని.

ఈ కథలలో వస్తువులు విభిన్నమయినవి. 'పోలీ' సంగతులు, గ్రామ విషయాలు, స్త్రీ అంతర్యాలు, సంఘ వైరుధ్యం మొదలైన అనేక వస్తువులు కలిగిన కథలున్నాయి.

'డిక్టో' తన దేశం, అమెరికను గూర్చి తిట్టటం 'జీవచ్ఛవాలు'లో కథ. భారత స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగంచేసి, చివరికి చితికిన కుటుంబగాథ 'నెత్తురుకథ' న్యాయం అభ్యుదయం కోసం ప్రయత్నించిన వాడు 'చిరంజీవి' 'పిచ్చి' ఏ దేశపు స్త్రీ అయినా కావచ్చు, అన్ని దేశాలలో ఈ అథమాధమత్వం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన భారతదేశంలో స్వాతంత్ర్యం పోరించిన వ్యక్తుల గాథ 'ఆగష్టు 15న' పాడినే పాడినే కార్యక్రమం చూచినప్పుడల్లా గుర్తుకొచ్చే ప్రకాశరావుకథ 'వెర్రికాడు వేదాంతం' 'డొంకల వంకల మనుషులు' తప్పు సీతారామయ్యను ప్రజాసేవకుడని ఎవరంటారు! 'శాస్త్రి' దారిద్ర్యంలో పడి వుండీ అవాస్తవ కవితారచన చేయుటం వింతే 'కథకుడు'— శైలిలో వింత అనుభూతి. మబ్బుస్సు సుబ్బారెడ్డిని యములోడు అనటంలో 'విముక్తి' వుంది. 'ఎదురీత', 'గడచిన దినాలు' 'తీరనికోరిక' కథలలో సర్వజనానికి ఒక ప్రశ్న అయిన స్త్రీకి కలిగిన ప్రశ్నలూ, పరిష్కారాలు చెప్పీచెప్పకుండా చెప్పే తీరు వుంది. 'బ్రతుకడం తెలియనివాడు' అంటే అన్యాయాన్ని ఆదినుంచీ ఎదిరించి, చివరికి అసువులు బాసిన వాడు. యుద్ధం ఎందుకొచ్చిందో తెలుసుకోవడం కోసం యుద్ధం చేయబోయే దొరకే 'ఒక అనుభవం.' ప్రాణాలకు తెగించి, ఒకరుల ప్రాణాలు రక్షించి,_ తన కాలు కోలుపోయిన 'వేపి' ఉద్యోగికి

ఆటలు

జాతి విచక్షణ?



బాలారిష్టాలనించి మెక్సికో ఒలింపిక్ పోటీలని భయపెడుతూ వచ్చిన జాతి విచక్షణ, రాజకీయాలు ప్రపంచంలో పెద్దఆటలపోటీపై ప్రభావాన్ని చూపకుండా వొదిలిపెట్టలేదు. ఈ అంశాలు క్రీడారంగాన్ని కలుషితం చేయకుండా చూడాలని ఎన్నో సార్లు ఈ శీర్షికలో నేను గట్టిగా రాశాను. అసలు ఒలింపిక్ కమిటీ దక్షిణ ఆఫ్రికాని పోటీలకి ఆహ్వానించిన నప్పుడే బెదిరింపులు ప్రారంభం అయినాయి. పాల్గొనే దేశాలలో ఎక్కువ భాగం అసలు పోటీలనే బహిష్కరిస్తామని బెదిరించడంలో కమిటీ తన ఆహ్వానాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అంతా సవ్యంగానే కనిపించింది. కానీ పోటీలు మొదలయ్యే సమయానికి రాజకీయ సంబంధమైన, విద్యార్థుల అలజడులతో మెక్సికో నగరం కల్లోలితం అయింది. దాంతో పోటీల ప్రారంభం సందిగ్ధావస్థలో పడింది. అదృష్టవశాత్తు రాజకీయ, విద్యార్థి ఉద్యమ నిర్వాహకులు సహృదయంతో పోటీలకి అంతరాయం లేకుండా చేశారు. అయితే అమెరికా కాంప్‌లో తిరిగి జాతి విచక్షణ భావం తల ఎత్తింది. అమెరికా, క్రీడా రంగంలో తనదే పైచేయిగా దాదాపు అన్ని అంశాలలో ఘన విజయాన్ని సాధించింది. అమెరికా తన జట్టుని ఎన్నిక చేయడంలో జాతి విచక్షణ ప్రదర్శించ లేదన్న వాస్తవాన్ని అందుకు సంబంధించిన, 'నల్ల' ఆటగాళ్ళు తెలుసుకుని, క్రీడా రంగం జాతివిచక్షణ ఉద్యమాలతో కలుషితం కారాదని గ్రహించాలి. దక్షిణ ఆఫ్రికా విషయంలో కొంతవరకు సమాధానం కనిపిస్తుంది. అక్కడి నిర్వాహకులు 'రంగు' ఆటగాళ్ళని దూరంగా ఉంచారు. వారి దేశంలో ఇంగ్లీష్ క్రికెట్ పర్యటనని, దక్షిణ ఆఫ్రికన్ 'రంగు' ఆటకాడు బాసిల్ డి. ఒలివియా ఆ బృందంలో ఉన్నందున, అంగీకరించలేదు. కానీ ఒలింపిక్ పోటీలో గానీ, డేవిస్‌కప్‌కి గానీ బృందాలని ఎన్నిక చేయడంలో అమెరికాకి అలాంటి ద్వేషం ఏమీలేదు. అమెరికా జట్టులో జాతీయ బిరుదు గెలుచుకున్న, డేవిస్‌కప్ పోటీలలో విజయాన్ని సాధించిన మెరికలాంటి నీగ్రో ఆటగాడు ఆర్థర్ యాష్‌కి ప్రాముఖ్యత ఇవ్వబడింది. ప్రపంచ క్రీడా రంగంలో రాణించడానికి అవకాశాలు కల్పించబడిన ఈ క్రీడాకారులు ప్రపంచంలోని పెద్ద పోటీలలో విజయ వేదికని వారి 'నల్ల' రాజకీయ ఉద్యమాల ప్రచారానికి సాధనంగా ఉపయోగించుకోకుండా ఉండి ఉండాల్సింది. నిర్వాహకులు పైకొస్తున్న క్రీడా కారులపై చర్య తీసుకునేలా పురికొల్పబడ్డారు. సమైక్యతని సాధించే ఉత్తమ మార్గం అయిన క్రీడా రంగాన్ని క్రీడాకారులే కలుషితం చేయరాదు.

* * *

మొట్టమొదటి టెస్ట్ న్యూజిలాండ్‌తో ఓడి పోగొట్టుకున్నా మన హాకీ జట్టు విజృంభించి మరింత దృఢ నిశ్చయంతో మంచి ఆటని ప్రదర్శించింది. మన ప్రత్యర్థులైన పాకిస్తాన్‌తోపాటు మన బృందం కూడా సెమీ ఫైనల్స్‌కి వచ్చింది.

గతవారం నేను చెప్పిన చెడ్డ అంపయిరింగ్‌ని ధృవపరుస్తూ మరో సంఘటన జరిగింది. ఇండియాతో ఆడుతున్న జపాన్ ఆటమధ్యలో వాకవుట్ చేసింది. ఇండియాకి పూర్తి పాయింట్లు, ఆరుగోల్స్ లభించాయి. అంపయిరింగ్ దోషయుక్తంగా ఉందన్న విషయంపై పరిశీలకులు సంతృప్తిని ప్రదర్శించారు, కానీ జపాన్ బయటికి వెళ్ళి పోవడంతో అవకాశాలని చేజార్చుకున్నది.

—కె. ఎస్. నరసింహన్

ఈ వ్యాసం ముద్రణకి వెళ్ళే సమయానికి ఒలింపిక్ హాకీ సెమీఫైనల్స్‌లో మనబృందం ఆస్ట్రేలియాతో ఓడిపోయింది. ఫైనల్స్‌లో పాకిస్తాన్ ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించింది. —సం॥

ప్రైజ్ ఇచ్చే ఇవ్వనివారు చూపిన విముఖంలో కనిపిం చింది. 'ఇదిప్పుడు మనదేశమే' పై కథలు చదువుతూ పాఠకులు ఒక వింతలోకం దర్శిస్తారు.

'చిరంజీవి'కి పెళ్ళికావాలని ముసలమ్మ 'కోరిన వరం', అబద్ధాలు ఆడేవాళ్ళ క్లబ్బుకథ 'సబర్బం' ఒకప్పుడు ఊహలకు మరొకప్పటి వాస్తవానికి మధ్య మార్పు పొందిన రమణయ్య 'పరిచయం' విందు దగ్గర ఉబుసుపోకకు పిచ్చాపాటీలు మాట్లాడు కొనే సమాజం తీరు గూర్చిన కథ, 'పేక ఆట' రచయిత విమర్శకుల మధ్య అంతర్యం పరిశీలించే కథ 'గర్భస్రావం', ఈ సంపుటిలో చేరగిగినంత ఉన్నత స్థాయి రచనలుకావు.

ఈ రచయితకు జీవితం చెప్పాలనే తపన వుంది. చెప్పే విషయం ఉక్షణంగా సూటిగా గుండెల్లోకి చొచ్చుకుపోయేట్లు చెప్పటం తెలుసు. ప్రతి కథా పాఠకుణ్ణి, అంతో ఇంతో, ఆలోచింప జేస్తుంది. వ్యక్తీకరణలో కవితా దోరణివుంది. సత్యం నగ్నం ప్రదర్శించటం ఈ తరహా రచయితలకు సామాన్యం.

అల్ప పదాలతో అసలు విషయం అందించటం చిన్నరేఖతో పెద్ద ఆకొమ్మను వాతావరణాన్ని కల్పించే చిత్రకారుడి సామర్థ్యం సంటిదీ రచయితకు వుంది. అది శ్రీ కొడవటిగంటి కుటుంబరావు కథలు ప్రభావం కావచ్చు. కథకుడిగా పిచ్చేశ్వరరావు అని శ్రీ కొడవటిగంటి కుటుంబరావు వ్రాసిన పరిచయం పరిశీలింపదగింది.

'జీవస్రవాం'లో 'డిక్' అమెరికాను తిడతాడు. 'మనకు అమెరికా గూర్చి చాలా తెలిసింది'—శ్రీ కొడవటిగంటి. డిక్ తాగినమత్తులో మాట్లాడిన మాటలవి. అవి ఏ దేశానికయినా వర్తిస్తాయి. అలా మాట్లాడేవాళ్ళు ఏ దేశంలో నయినా వుంటారు. అందువల్ల అమెరికా స్వ్యాసత గోచరం కాదు. మన దేశం గొప్పతనం ప్రతిపాదించుకోవాలంటే మరో దేశాన్ని కించపరిచే పని సభ్య సమాజంలో రచయితలు చేయరు. పొరబడుకోవటం అత్మవిందు.

''గడచిన దినాలు''— ఒకప్పుడు భర్తలు భార్యల పట్ల ఎంత పశువుల్లాగా ప్రవర్తించేవారో తెలుపు తుంది' అని కొ. కు అంటే అది నిజమని పాఠకులు అందరూ అనుకోలేరు, స్త్రీకీ, పురుషుడికీ మధ్య వుండే శృంగార సంబంధం యొక్క శక్తి అను కొంటారు కొందరు.

'విముక్తి, బ్రతుకడం తెలియని వాడు' శ్రీ. శే. పిచ్చేశ్వరరావు వ్రాసిన వాటిలాగ ఉత్తమ కథ నయితే 'సెత్తురుకథ' 'ఎదురీత', 'ఇదిప్పుడు మనదేశమే' ఏమయిపోతాయి.

కథల ద్వారా కథా రచయిత రూపం, స్వభావం గుణగుణాలు వూహించుకోటం ఒకపద్ధతి (ఈ రచయిత ప్రతికథలోనూ పాఠకులకు ఎదురౌటం సత్యం) రచయితను గూర్చి తెలిసివుండి, కథలకు వ్యాఖ్యానం వ్రాయటం మరో పద్ధతి. ఈ చివరి పద్ధతి అంత శ్రేయస్కరం కాదు. వ్యక్తి గొప్పవాడు అయిన రచనలు గొప్పగా ఉండకపోవచ్చు. వ్యక్తి సామాన్యుడయినా రచనలు గొప్పగా వుండవచ్చు.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు పరిచయం చెప్పిన శ్రీ. శే. పిచ్చేశ్వరరావుకంటే, పాఠకులు తమంతట తాము కథలు చదువుకొని, మనస్సులో చిత్రించుకొన్న రచయిత, కలకాలం ప్రజాహృదయాలలో బ్రతికి వుండవచ్చు.

— మనోరాణి

మురిపించే మువ్వలు

ప్రకాశకులు: మలేషియా ఆంధ్ర సంఘము, సెలాంగూర్ శాఖ.

మలేషియాలో వున్న ఆంధ్రులు ఆంధ్ర సంఘాల నేర్పాటు స్థాపించి నడుపుతున్నారని వినగా ఒళ్ళు పులకరిస్తుంది. వీరు యీ సంఘం తరఫున రెండు సంచికలు తెచ్చారు. అందులో రెండోది యీ మురిపించే మువ్వలు—కథా సంపుటి. ఈ సంపుటిలో మలేషియాలో వున్న వుత్సాహవంతులైనవారు గేయ, కథా రచనలు చేశారు. అంతేగాక నూజివీడు శ్రీ ధర్మ అప్పారావు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యల్లోజూమాధవాచార్యులు గారిని ఆహ్వానించిన వైనం, ఆయన ఛాయా చిత్రాన్ని కూడా వేశారు.

మురిపించే మువ్వలు ఎంత కథా సంపుటి అయినా, శ్రీ మాధవాచార్యులు గారిని మలేషియా ఆహ్వానించిన విశేషం గాని వివరంగానీ ఆ సందర్భంలో వారు అక్కడి తెలుగువారికిచ్చిన సందేశంగానీ, లేక సందేశ విరం గాని కొంచెమయినా వుండివుంటే యీ మువ్వలు మరింత మురిపించి వుండునేమో.

దూరాభారాలకు వెళ్ళినకొద్దీ ఆత్మీయత లెక్కువవుతాయంటారు. ఇక్కడున్న తెలుగువారు, నూజివీడులోకన్నా న్యూయార్కులో ఎక్కువ ఆప్తులుగా వుంటారు. పైగా సంఘీభావమే బలం అనే నానుడి ప్రకారం 'ఆ రకం' సంఘాలు కూడా స్థాపిస్తారు. అలాకాక, 'బి ఏ రోమన్ వైల్ ఇన్ రోమ్' అనే పద్ధతిలో మలేషియన్ సంఘాల్లోనే వుంటూ, ఆ సంఘ వార్షికోత్సవాల్లో అనేక రకముల సాంస్కృతిక కోత్సవాల వంటివి ఏర్పాటు చేసుకుని, అందులో తెలుగు విభాగ వుత్సవాల్లాటివి కూడా వుమ్మడిగా జరుపుకుంటే మరింత (సమైక్యం) బలంగా వుండదూ!

లోకోభిన్నరుచిః

— భూపతి

అవీ–ఇవీ...

నాటిక ప్రదర్శన


తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము రిక్రియేషన్ క్లబ్బు వారు 'ఇల్లు అమ్మబడును' అను నాటికను ప్రదర్శించారు.

* * *

ఇటీవల న్యూఢిల్లీలోని దక్షిణ భారత నటీనట సమాఖ్యవారు సప్రభావసంతో ''వేరయ్యారాజంట'' నాటకాన్ని జయప్రదంగా పదర్శించారు. శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారి కలంనుండి వెలువడిన ఈ నాటకానికి శ్రీ ఎం. ఎస్. ప్రకాశరావు దర్శకులు.

అభిమాన సంఘము

ధర్మవరంలో నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు బాలల అభిమాన సంఘం ఏర్పాటుచేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు.



లండన్‌లో జరిగిన 1968 ఇంటర్‌నేషనల్ కమ్మర్షియల్ మోటార్ షోలో ప్రదర్శించిన శక్తివంతమైన గ్యాస్ టర్బయిన్ ఇంజన్. దీనిని బ్రిటిష్ లేలాండ్ మోటార్స్ లిమిటెడ్ వారు రూపొందించారు. (బి. ఐ. ఎస్.)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


జి-11 తో
తయారయిన
సింథాల్
మిమ్ములను, మిగతవానికంటె,
కాపాడును
సింథాల్ టాయిలెట్ పౌడరుయందు గల జి-11 (హెక్సాక్లోరోఫిన్) హానికరమైన, క్రిములను నిర్మూలించు, అసమాన పదార్థము. చెమటతో కూడిన దుర్గంధమును నిరోధించును. మిమ్ములను రోజల్లా సువాసనతో హాయిగా ఉంచును.
NEW
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G.11
BY
INTERPUB/GOP/15